ninadam.in
# నినాదం
తెలుగు దినపత్రిక
గురువారం 21-8-2025 | సంపుటి : 21 | సంచిక : 337 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# సాక్షిపై పరువునష్టం దావా
## బిఆర్ నాయుడు వెల్లడి.. తిప్పికొట్టిన సాక్షి



తిరుపతి,(నినాదం): సాక్షి టీవీ, సాక్షి పత్రికపై టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు పరువునష్టం దావా వేశారు. ఈనెల 10, 14 తేదీల్లో సాక్షిలో నిరాధార వార్తలు ప్రచురించారని ఆయన ఆరోపించారు. ఈ వార్తలతో తన వ్యక్తిగత ప్రతిష్ఠతోపాటు భక్తుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. రూ.10 కోట్లు తితిదేకు చెల్లించాలని డిమాండ్ చేశారు.

2వ పేజిలో..

'వ్యూహం' నిర్మాత
## దాసరి కిరణ్ అరెస్ట్



హైదరాబాద్,(నినాదం): 'వ్యూహం' సినిమా నిర్మాత దాసరి కిరణ్ ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్థిక లావాదేవీల విషయంలో నమోదైన ఫిర్యాదుతో విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకు న్నారు.

## పెద్దారెడ్డికి హైకోర్టు షాక్
తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి నిరాకరణ



అమరావతి,(నినాదం): వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు డివిజన్ బెంచ్ షాక్ ఇచ్చింది. తాడిపత్రి వెళ్లేందుకు ఆయనకు భద్రత కల్పించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ రద్దు చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దారెడ్డికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు.. తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

02

పటిష్ఠంగా నూతన క్రిమినల్
## చట్టాల అమలు
ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు
సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్



అమరావతి,(నినాదం): నూతన క్రమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శికి గోవింద్ మోహన్ సూచించారు.



జస్టిస్ ఘోష్ కమిషన్‌పై
## హైకోర్టు విచారణ
నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం


కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.

02

రాధాకృష్ణన్
## నామినేషన్
ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ హాజరు



02



ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం
## తగదు
అవసరమైతే నియంత్రణ విధించండి
అమిత్ షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి

06

ఢిల్లీ సిఎంపై
## దాడి కేసు
రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తింపు





# టాటా ఆలోచనలకు సజీవరూపం ఇన్నోవేషన్ హబ్
## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా
జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు
రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంల సిఎం చంద్రబాబు






అమరావతి, ఆగస్ట్20 (నినాదం):
రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించేవారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతిఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం.

రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు-చేసినట్లు- ఆ సంస్థ వెల్లడించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడిదారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

02

గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ- రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్త లకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగాఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యావ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తునా న్నమని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకా



శాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తు న్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియా డారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు.యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్‌టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

## గిన్నిస్‌రికార్డుల్లో ఆవిష్కరణ ఆంధ్ర



అమరావతి,ఆగస్ట్20(నినాదం): ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర' కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యధిక మంది పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసే దిశగా కృషి చేస్తామని చంద్రబాబు, లోకేశ్, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం



సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

న్యూఢిల్లీ, (నినాదం): జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు.

02

## స్త్రీశక్తి సూపర్ సక్సెస్
పక్క రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం
ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం
ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్



అమరావతి,(నినాదం): కూటమి ప్రభుత్వం మహిళల కోసం అందించిన స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు.

ఏపీలో సంచలనం..
ఒకేసారి 17 మంది
## న్యాయవాదులపై వేటు

02

ఉప రాష్ట్రపతి రాజీనామా వెనక
## పెద్ద కథే ఉంది
రాహుల్ గాంధీ




## ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక


విజయవాడ,(నినాదం):కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరిగింది. ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రస్తుత ఇన్ ఎలో, ఔట్ ఎలో 4.92 లక్షల క్యూసెక్కులుగా ఉంది. గోదావరిలో నీరు ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2అడుగులు ఉండగా, ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఎలో, ఔట్ ఎలో 7.38లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికార యంత్రాంగం హెచ్చరించింది. సహాయక కార్యకలాపాలకు రూ.16 కోట్లు-మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రక్షణ చర్యలకు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కృష్ణా, గోదావరి నదిపరీవాహక లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

02

కనీస బ్యాలెన్స్
## రూ.50 వేలు

న్యూఢిల్లీ, (నినాదం): ఐసీఐసీఐ బ్యాంక్ ప్రతి నెలా కనీస బ్యాలెన్స్‌ను పెంచేసింది. కొత్త కస్టమర్లకు ఈ రూల్ వర్తించనున్నది. ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఇది అమలులోకి వస్తోంది.

ఫలించిన తెలంగాణ
## ఎంపిల పోరాటం
50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
అభినందించిన మంత్రి తుమ్మల




హైదరాబాద్,(నినాదం): రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

02

కాంగ్రెస్ పాలనలో
## రైతులు రోడ్డెక్కారు
ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు
కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

02



హైదరాబాద్,(నినాదం): పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి
## హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

02

హైదరాబాద్,ఆగస్ట్20(నినాదం): రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి హైటెక్ సిటీకి శంకు స్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు.




02

## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

**50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,(నినాదం):** రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## ఐసీఐసీఐ బ్యాంకు కనీస బ్యాలెన్స్ రూ. 50 వేలు

**న్యూఢిల్లీ, (నినాదం):** ఐసీఐసీఐ బ్యాంక్ ప్రతి నెలా కనీస బ్యాలెన్స్‌ను పెంచేసింది. కొత్త కస్టమర్లకు ఈ రూల్ వర్తించనున్నది. ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఇది అమలులోకి వస్తోంది. మెట్రో, అర్బన్ లొకేషన్లలో ఉన్న కస్టమర్లు.. తమ సేవింగ్స్ ఖాతాల్లో కనీస బ్యాలెన్స్‌ను 50 వేలు మెయింటేన్ చేయాల్సి ఉంటుంది. పెనాల్టీలు తప్పించుకోవాలంటే కనీస బ్యాలెన్స్ తప్పనిసరి అవుతుంది. బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో ఈ తాజా సమాచారాన్ని పోస్టు చేసింది. అయితే పాత కస్టమర్లకు మాత్రం కనీస బ్యాలెన్స్ 10వేలు మాత్రమే ఉంచింది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉన్న కొత్త కస్టమర్లకు.. కనీస బ్యాలెన్స్ 25వేలుగా ఫిక్స్ చేశారు. గ్రామీణ ప్రాంత కస్టమర్లకు దీన్ని 10వేలుగా నిర్ధారించారు. అయితే రూరల్ , సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉన్న పాత కస్టమర్లకు కనీస బ్యాలెన్స్ 5వేలుగా ఉంది. కనీస బ్యాలెన్స్ మెయింటేన్ చేయని వారు ఆరు శాతం ఫైన్ కట్టాల్సి ఉంటుంది. సేవింగ్స్ ఖాతాలో మూడు సార్లు ఉచితంగా క్యాష్ డిపాజిట్ కోసం అవకాశం కల్పించారు. ఆ తర్వాత ప్రతి ట్రాన్‌జాక్షన్‌కు 150 చెల్లించాల్సి ఉంటుంది. కాంప్లిమెంటరీ క్యాష్ విత్‌డ్రాలను నెలకు మూడుసార్లు మాత్రమే చేశారు. సేవింగ్స్ అకౌంట్‌లో థార్డ్ పార్టీ క్యాష్ డిపాజిట్ ప్రతి ట్రాన్‌జాక్షన్‌కు 25వేలుగా ఫిక్స్ చేశారు.

## పశుసంవర్ధక శాఖలో విశిష్ట సేవలకు పురస్కారాలు

**ఉద్యోగులకు పురస్కారాలు అందచేసిన సంచాలకులు**



**విజయవాడ, ఆగస్టు20 (నినాదం):** స్వాతంత్ర్య దినోత్సవం - 2025 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పశుసంవర్ధక శాఖలో వివిధ విభాగాలలో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులకు మరియు సిబ్బందికి బుధవారం పశుసంవర్ధక శాఖ సంచాలకులు, డా.టి. దామోదర నాయుడు అవార్డ్ లు అందచేశారు. ఈ కార్యక్రమములో సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు, అదనపు సంచాలకులు, ఆర్గ్ విభాగం, అదనపు సంచాలకులు, ప్రణాళిక విభాగం, సంచాలకులవారి కార్యాలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది, పురస్కార గ్రహీతలు, పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సంఘ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలోని పశుపోషకులందరికు నాణ్యతతో కూడిన సేవలు అందించి, వారు ఆర్థిక అభివృద్ధి సాధించి, మన శాఖ ద్వారా మన రాష్ట్రము మరింత ఆర్థిక అభివృద్ధి సాధించడానికి ఆకాంక్షించారు. ముఖ్యంగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశుపోషకుల ఉన్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మారుమూల ప్రాంతాలలో ఉన్న పశు పోషకులకుసైతం అందే విధంగా చూడాలని కోరారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆశయాలు, ఆకాంక్షలు మరియు స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణలు కావాలని సిబ్బందికి దిశా నిర్దేశం గావించారు. ముఖ్యంగా పశూత్పత్తులైన పాలు, గుడ్లు మరియు మాంస ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో ఉండేలా చూడాలని ఆకాంక్షించారు. విశిష్ట సేవలను అందించిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రోత్సాహకంగా ఈ పురస్కారాలను అందించడం జరిగినదని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ వారు మొత్తం 67 పశుసంవర్ధక శాఖ సిబ్బందిని ప్రశంస పత్రము మరియు దుశ్శాలువాతో సత్కరించారు. ఇందులో సంయుక్త సంచాలకులు - 1, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు-3, ఉపసంచాలకులు-5, సహాయ సంచాలకులు - 7, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు - 8, గణాంక సిబ్బంది -1 ల్యాబరేటరీ సిబ్బంది-8, పారా సిబ్బంది - 12 పశుసంవర్ధక సహాయకులు - 4, వ్యాధి నిర్ధారణ ల్యాబ్ సిబ్బంది - 4, గోపాలమిత్రాలు - 3 మరియు ఇతరములు - 11 మంది పురస్కారాలు అందుకున్నారు.

## సాక్షిపై పరువునష్టం దావా

సాక్షి టీవీ ప్రసారాలు నిలిపివేయాలంటూ సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం కథనాల వ్యవహారంలో లీగల్ నోటీసుల అంశంపై సాక్షి మీడియా సంస్థ స్పందించింది. టీటీడీ లీగల్ నోటీసులకు భయపడేది లేదని, పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అరాచకాలపై పోరాటం ఆగదని స్పష్టం చేసింది. మా నిర్లక్ష్యంతో తొక్కిసలాటలో భక్తులు చనిపోయారు.. అది నిజం కాదా?. క్షమాపణ చెప్తే చనిపోయిన వారు బతికొస్తారా? అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నది నిజం కాదా?. టీటీడీ చేతకానితనంలో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. నిజం కాదా?. ... సాక్షి మీడియా సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఆడపడచులకు సారెతో పాటు చీర

**పిఠాపురం మహిళలకు పవన్ కానుక**

**అమరావతి,(నినాదం):** శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతికా అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరిట అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, త్రిపుర అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తారు. వ్రతంలో పాల్గొనే ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభ మవుతుంది. కూపన్లపై సమయం ముద్రించి ఉంటుంది. ఆ సమయానుసారం వ్రతానికి ఏర్పాట్లు చేయనున్నారు. చీరలను దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు పంపిణీ చేయనున్నారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పీ.సీ.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ ప్రయోజనాల్లో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషనర్ పేర్కొన్నారు.

## ఒకేసారి 17 మంది న్యాయవాదులపై వేటు

రాష్ట్రంలో పెను సంచలన నమోదు అయింది. ఒకేసారి 17 మంది న్యాయవాదులు వేటుకు గురయ్యారు. క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా పీపీలు, ఏపీపీలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పలు కోర్టుల్లో పని చేసే ఇద్దరు పీపీలు, 15 మంది ఏపీపీలను తొలగించింది. పబ్లిక్ ప్రాసిక్యూషన్ సిఫార్సు మేరకు వారిపై వేటు పడింది. కర్నూలు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు పీపీ ఎమ్. వెంకట్ రెడ్డితో పాటు ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు పీపీ వసుంధరను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరితో పాటు పలు కోర్టుల్లో పని చేసే ఏపీపీలను కూడా తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# పటిష్టంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు

నూతన క్రిమినల్ చట్టాల పటిష్ఠ అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్ (ఒ.ఈ),క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (ఈసఈ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి. ఈనూతన క్రిమినల్ చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్ఠవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు, జైళ్ళకు, ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞా నం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరోన్సిక్ ఇకో సిస్టమ్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేట రీలను మరింత పటిష్టం వంతం చేయాలని ఆది శగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపి లకు సూచించారు. వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ఠ అమలుకు సంబంధించి కోర్టు రూములు, జైళ్ళు, ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,ప్రభుత్వ కార్యాలయాల, బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని గోవింద్ మోహన్ సిఎస్,డిజిపిలకు సూచించారు.అలాగే -ట్రైనింగ్ అండ్ కెపాసిటీ-బిల్డింగ్,జీరో ఎఫ్ఐఆర్, ఇ-ఎఫ్ఐఆర్, మానిటరింగ్ ఆఫ్ ఆర్గనైజ్ -క్రై-మ్,వివిధ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీ కరణ,తగిన సిబ్బంది ఏర్పాటు-,సిటిజన్ సెంట్రిక్ ప్రొవిజన్స్ అయిన ఎస్ఎంఎస్,ఇ-మెయిల్ సేవలను సిసిటిఎన్‌స్తో ఇంటిగ్రేషన్,ఫిర్యాదుదారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఎపి పోలీసులు చేపట్టిన ఎపి పోలీస్ సేవా,సిటిజన్ పోర్టల్,శక్తి యాప్ వంటి వినూతన్న చర్యలను గోవింద్ మోహన్ ప్రశంసించారు. అం తకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ మాట్లాడుతూ కలక్టరేట్లు- సహా డివిజన్,మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ఇప్పటికే అందుబాటులో ఉందని చెప్పారు.డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రాంతాల్లో నూరు శాతం ఆడియో,వీడియో చిత్రీకరణకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- చెప్పారు.అదే విధంగా అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈవీడియో సమావేశంలో జైళ్ళశాఖ డిజి అంజనీ కుమార్,శాంతి భద్రతల అదనపు డిజి ఎన్.మధుసూదన్ రెడ్డి, జైళ్ళశాఖ డిఐజి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# స్త్రీశక్తి సూపర్ సక్సెస్

**పక్క రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం**
**ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం**
**ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్**



**అమరావతి,(నినాదం):** కూటమి ప్రభుత్వం మహిళల కోసం అందించిన స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు-చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లోపథకం అమలు తీరును అధ్యయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీశక్తి పథకం టాప్‌లో ఉంటుందన్నారు. ఈఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలలో రద్దీకి అనుగుణంగాఅన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వ లేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీ-మ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్దితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలుచేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రిక్రల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. ఘాట్ రోడ్ ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

**సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు**
**విపక్షాలకు**
**స్పీకర్ ఓం బిర్లా సూచన**



**న్యూఢిల్లీ, (నినాదం):** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**హైదరాబాద్,(నినాదం):** పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరా బాద్ నందినగర్‌లోని నివాసంవద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.గత రెండునెల లుగా తెలంగాణలో ఊరు,ఏపల్లె చూసినా తండోప తండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితిదేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు.కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలోకనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి..పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే..ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయచెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం,ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతు లు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్క రోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సి యర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరి గింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితిలేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచేదుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభు త్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

## మోసం కేసులో 'వ్యూహం' నిర్మాత దాసరి కిరణ్ అరెస్ట్

**హైదరాబాద్,(నినాదం):** 'వ్యూహం' సినిమా నిర్మాత దాసరి కిరణ్ ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్థిక లావాదేవీల విషయంలో నమోదైన ఫిర్యాదుతో విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దాసరి కిరణ్‌ను విజయవాడకు తరలించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉంటు-న్న దాసరి కిరణ్ బంధువు గాజుల మహేశ్ ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఆయన వద్ద నుంచి కిరణ్ రూ.4.5 కోట్లు అప్పుగా తీసుకున్నారు. తిరిగి ఇవ్వాలని మహేశ్ అనేకసార్లు అడిగినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఈనెల 18న విజయవాడలోని కిరణ్ కార్యాలయానికి మహేశ్, ఆయన భార్య వెళ్లారు. అక్కడ కిరణ్ అనుచరులు దాదాపు 15 మంది వారిపై దాడి చేశారు. దీంతో మహేశ్ విజయవాడ పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పెద్దారెడ్డికి హైకోర్టు షాక్

కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై అనంతపురం ఎస్పీ జగదీష్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ పిటి-షన్ దాఖలు చేశారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేసింది.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

**న్యూఢిల్లీ,(నినాదం):** ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు.నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలిసెట్‌కు చీఫ్ ప్రపో జర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాలదాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మం త్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉప రాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతె స్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాల పై కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పల నాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలుచేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధా కృష్ణన్‌కే తాము మద్దతిస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేతజగన్‌కు ఫోన్‌చేసి మద్దతు కోరారని. జగన్ ఆమేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమవైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## ఉప రాష్ట్రపతి రాజీనామా వెనక పెద్ద కథే ఉంది: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,(నినాదం):** ఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్ లో కూటమి సభ్యులు కూటమి ఉపరాష్ట్రపతి నామినీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "ఉప రాష్ట్రపతి రాజీనామా చేసిన రోజు వేణుగోపాల్ నాకు ఫోన్ చేసి ఉప రాష్ట్రపతి రాజీనామా వెళ్లిపోయారని అన్నారు. ఆయన ఎందుకు రాజీనామా చేశారనే దాని గురించి ఒక పెద్ద కథ ఉంది. మీలో కొందరికి తెలిసి ఉండవచ్చు, కొందరికి తెలియకపోవచ్చు, కానీ దాని వెనుక ఒక కథ ఉంది. రాజీనామా చేసిన ఆయన ఎందుకు దాక్కున్నారనే దాని గురించి ఒక కథ ఉంది. భారత ఉప రాష్ట్రపతి ఒక్క మాట కూడా మాట్లాడలేని పరిస్థితిలో ఎందుకు ఉన్నారు? అకస్మాత్తుగా, రాజ్యస భలో విరుచుకుపడే వ్యక్తి పూర్తిగా మౌనంగా మారిపోయాడు. దీనికి అసలు కారణం వేరే ఉంది." అంటూ రాహుల్ గాంధీ బీజేపీపై కీలక అనుమానాలు వ్యక్తం చేశారు.



## విద్యాశాఖకు అదనంగా నిధులు మంజూరు

అమరావతి,ఆగస్టు20(ఆర్ఎన్ఎ): విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా కేంద్రం నుంచి రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని వివిధ విభాగాలకు అదనంగా నిధులు మంజూరయ్యాయి. ఈ విద్యా సంవత్సరం సమగ్ర శిక్షణకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను రాష్ట్రానికి కేంద్రం మంజూరుచేసింది. మంత్రి లోకేశ్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఐసీటీ- ల్యాబ్స్, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు-కు కేంద్రం ఈసారి రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతోపాటు-డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడానికి గతంలో 50 శాతం మాత్రమే నిధులు రాగా.. ఈ ఏడాది రూ.45 కోట్లకు గానూ 96 శాతం మేర రూ.43.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆదివాసీ విద్యార్థులకు వసతిగృహాల కోసం రూ.11 కోట్లు- మంజూరుచేసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లుఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్‌ను నిలుపుకుందామా అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్‌కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్ట్రాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాల న్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరా బాద్‌కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసి స్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్ప కూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యు మెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# ఆస్పత్రుల్లో పరిశుభ్రత తప్పనిసరి



ఆకస్మిక తనిఖీ సందర్భంగా పరిసరాలను పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు20 (నినాదం):** జిల్లాలోని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రహరీ గోడ నిర్మించి, గేటు ఏర్పాటు చేసుకోవాలని అత్యంత అవసరమైన మౌళిక వసతులకు వెంటనే నివేదికలు పంపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులకు సిబ్బందికి ఆదేశాలు చేశారు. బుధవారం శామీర్ పేట్ మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. ఆసుపత్రిలో సమస్యల పై మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడి ఆరా తీసారు. పై కప్పు నుండి వాటర్ లీకేజ్, బెడ్స్ కొరత, వాష్ రూమ్స్ నిర్వహణలో లేవని, డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని కలెక్టరు కు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ఆసుపత్రి భవనం పైన నీరు లీకేజ్ కాకుండా రేకులతో షెడ్ ఏర్పాటు చేయాలని, డ్రైనేజ్, బెడ్స్, వాష్ రూమ్స్ నిర్వహణకు అవసరమైన నిధులు ఇస్తానన్నారు. ఫీవర్ సర్వే జరుగుతుందా అని, డెంగూ కేసులు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ అడుగగా, ఈ నెలలోనే డెంగూ కేసులు నమోదు అయ్యాయని, వారికి చికిత్స అందిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ల్యాబ్, లేబర్ రూం, స్టోర్ అన్ని విభాగాలను కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరి రెడ్డి, డిపిహెచ్ ఎస్ సునీత, మెడికల్ ఆఫీసర్ శివకిరణ్, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Protium
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
[illegible]
సవరణ
[illegible]
మూడు మరియు ఎనిమిది నాలుగు పైసలు మాత్రమే).
ఇతర విషయాలలో ఎట్టి మార్పులేదు.
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (అధీకృత అధికారి) తరపున

**PUBLIC NOTICE**

**ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD.**

Member of National Stock Exchange (NSE) TM Code: 90112, Bombay Stock Exchange Ltd (BSE) TM Code: 6670, Multi Commodity Exchange of India Limited (MCX) TM Code: 56710, with SEBI Reg No: INZ000156038.

This is to inform you that we have initiated the process of Disciplinary Action of our below-mentioned Authorised Person (AP).

| Name of the Authorised Person | Trade Name of the AP | Pan No. | Address of AP | AP Registration No. |
|---|---|---|---|---|
| M Nareshkumar | M Nareshkumar | AVOPM2377D | 18 4 143 A 57 Kalvagadda, Gayatri Nagar Hanuman Temple,Hyderabad, Andhra Pradesh-500053 Mobile No: 9160805678 Email: nareshkumar.php5@gmail.com | NSE FO Reg No: AP2988004271 |

Please note that the aforementioned Authorised Person (AP) has been found to be involved in activities such as providing stock recommendations and investment tips without obtaining the requisite registration from the Securities and Exchange Board of India (SEBI) to associated clients and the general public. This constitutes a violation of regulatory norms and our company policies. Consequently, we have terminated our association with the said AP. Any person dealing with the aforementioned AP henceforth shall do so at their own risk.

**ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD** shall not be liable for any dealings with him.

In case of queries, investors are requested to inform **ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD** at the email ID: grievances@alicebluеindia.com **WITHIN 07 DAYS** from the date of this notice.

**For Aliceblue financial Services Private Limited**
R. Saravanan
-Compliance Officer

Place: Bangalore
Date: 21.08.2025

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

హెడ్ ఆఫీస్: లెవెల్-3, వోక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్, సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబై-400051, టెలి: 022 4241 0400 , 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction, బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: గాంధీ చౌక్, ఖమ్మం-2, పిన్-507001. అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, ఇం.నెం. 11-4-12/15, 2వ అంతస్తు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, వైరా రోడ్డు, ఖమ్మం-507001.

**అనుబంధము-4ఎ (రూల్ 8(5) & 8(6) & 9(1) నిబంధనలను చూడుము)**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు లకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద తనఖాపెట్టబడినవి/చార్జ్ చేయబడినవి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తులను భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది. రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుంచి బకాయిలను రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను **"ఎక్కడైతే ఉన్నదో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" "ఎలాగైతే ఉన్నదో అలాగే"** ప్రాతిపదికన దిగువ పేర్కొన్న పట్టికలో చూపిన వివరాలకు అనుగుణంగా **22.09.2025 తేదీన ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల** వరకు ఇ-వేలం నిర్వహించి విక్రయించబడును. రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) యొక్క వివరాలు, బకాయి ఉన్న మొత్తం, స్థిరాస్తి యొక్క వివరణ మరియు తెలిసిన తాకట్టులు, స్వాధీనతారకం, రిజర్వు ధర మరియు ధరావత్తు మరియు పెంపుదల తదితర వివరాలు దిగువ చూపబడినవి.

| రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారుల పేరు | 13(2) డిమాండ్ నోటీసు ప్రకారం తేది & మొత్తం | స్వాధీనతా తేది & రకం | ఆస్తి వివరణ | ధరావత్తు (ఇఎండి) యొక్క వివరాలు | వేలం తేది & సమయం | సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| **1) శ్రీ హనుమాన్ సర్వీసెస్ స్టేషన్ దాని ప్రొప్రైటర్ వడిత్య వెంకటేశ్వర రావ్ తండ్రి వాచ్యా,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ స్టేషన్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 5-145, మెయిన్ రోడ్, పెనుబల్లి, వివిఎం బంజర్, ఖమ్మం, పిన్ కోడ్: 507302, సెల్: 9848842457, **2) వడిత్య వెంకటేశ్వర రావ్ తండ్రి వాచ్యా,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ స్టేషన్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 5-145, మెయిన్ రోడ్, పెనుబల్లి, వివిఎం బంజర్, ఖమ్మం, పిన్ కోడ్: 507302, సెల్: 9848842457, **3) జర్పాల నాగేశ్వర రావ్ తండ్రి దేవల,** వయస్సు: 55సంవత్సరాలు, వృత్తి: ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ హెచ్ డబ్ల్యు, నివాసం: ఇం.నెం. 1-8/ఎ, మెయిన్ రోడ్, పాత కరాయిగూడెం, కొత్త కరాయిగూడెం, ఖమ్మం, పిన్ కోడ్: 507302, సెల్: 9959590189. | రుణ ఖాతా నెం. **KHMMATF1610250001** లో **18.08.2023** నాటికి రావలసిన బకాయి మొత్తం **రూ. 77,11,786/- (రూపాయలు డెబ్బై ఏడు లక్షల పదకొండు వేల ఏడు వందల ఎనభై ఆరు మాత్రమే)** రుణ ఖాతా నెం. KHMMATF1610250001 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన తదుపరి వడ్డీ + చార్జీలు. డిమాండ్ నోటీసు తేది: **18.08.2025** | **18.02.2025 & భౌతిక స్వాధీనం** తెలిసినంతవరకు తాకట్టు రుణభారాలు: తెలియదు | రిజిస్ట్రేషన్ జిల్లా ఖమ్మం, సబ్ రిజిస్ట్రార్ సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మం॥, బయ్యన్నగూడెం రెవెన్యూ రగా॥ వద్ద సర్వే నెం. 61/1/ఎఎలో 605.00 చ॥గ॥లు లేదా 505.85 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వెంకటేశ్వర్ రావ్ యొక్క భూమి, పడమర: 12 అడుగుల రోడ్డు, ఉత్తరం: ఎం. అనిత యొక్క భూమి, దక్షిణం: సర్వే నెం. 242లోని వెంకటేశ్వర రావ్ అమ్మిన భూమి. | క్రింద పేర్కొన్న ఖాతా వివరాలకు RTGS/NEFT ద్వారా ఇఎండిని జమ చేయబడుతుంది. **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్యాంక్: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: 6వ అంతస్తు, బిల్డింగ్ నెం. క్యూ2, ఆరంక్యూ పార్క్ జన్ 4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోల్, నవి, ముంబయి-400710, ఖాతా నెం. 230010200005265, IFSC కోడ్: UTIB0000230.** | తేది: **22.09.2025** సమయం: ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు | ఎండి. ఇమామ్ పాష, సంప్రదించవలసిన నెం. **9849023122** బి వెంకటేశ్వర్లు **9059447311** కస్టమర్ కేర్ **022 -40081572** ఆస్తి తనిఖీ తేది: **21.09.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు** |

రిజర్వు ధర మొత్తం రూ. 26,14,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల పద్నాలుగు వేలు మాత్రమే)
ఇఎండి మొత్తం: రూ. 2,61,400/- (రూపాయలు రెండు లక్షల అరవై ఒక్క వేల నాలుగు వందలు మాత్రమే)
బిడ్డు పెంపుదల రూ. 5,000/- మరియు సదరు గుణిజాలలో
ఇఎండి సమర్పించడానికి చివరి తేది: 21.09.2025, సమయం: ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 30/15 రోజుల నోటీసు**

రుణగ్రహీత/తనఖాదారులు/హామీదారులు పైన పేర్కొన్న మొత్తాన్ని తేదీ వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు ఇ-వేలం తేదీకి ముందు అనగా **తేది. 22.09.2025** నాటి ఇ-వేలం ప్రక్రియలు ప్రారంభమయ్యే ముందు చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నాయి. లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చులతో సహా రికవరీ చేయబడతాయి.

ఆసక్తి గల బిడ్డరుదారులు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ పొందడంలో సహాయం అవసరమైతే మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించు వ్యక్తి: శ్రీ గౌరవ్ నంబుదిరి, సంప్రదించు నెం.: ప్యాక్స్: +91.11.42414444** మరియు ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్నల కోసం కార్యాలయ వేళలు మరియు పని దినాలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, ఎండి ఇమామ్ పాషా, సంప్రదించు నెం. 984902312** వారిని సంప్రదించవచ్చును.

ఎటువంటి తదుపరి కారణాలు ఇవ్వకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: **(https://eauctions.Samil.in/home)** ద్వారా నిర్వహించబడుతుంది మరియు టెండర్ సమర్పణ ప్రదేశం/బిడ్ ఫారమ్/టెండర్ ఓపెన్ & వేలం పొందడానికి, దయచేసి **https://eauctions.Samil.in/home** వెబ్‌సైట్‌ను సందర్శించండి మరియు అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో అందించిన **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడండి.

**గమనిక:** "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశం: కొత్తగూడెం
తేది: 08.08.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నావి ముంబయి-400710.
జోనల్ కార్యాలయ చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తర్వాత అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు ఉద్దేశ్యపూర్వక అమ్మకపు నోటీసు**

దిగువవారికి, రుణగ్రహీత/హామీదారుల యొక్క వివరములు: **1) రఘు రామ్ మట్ట తండ్రి కాశీ విశ్వనాధ రావ్ (రుణగ్రహీత),** వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: కాంట్రాక్టర్, నివాసం: ఇం.నెం. 2-15, మెయిన్ రోడ్, బేతుపల్లి, రామాలయం దగ్గర, గంగారాం, ఖమ్మం, పిన్ కోడ్: 507303, సెల్: 9490369287. **2) మట్ట లీలా రాణి భర్త రఘురామ్ (సహ-రుణగ్రహీత/హీదారు),** వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 2-15, మెయిన్ రోడ్, రామాలయం దగ్గర, బేతుపల్లి, గంగారాం, సత్తుపల్లి, ఖమ్మం, పిన్ కోడ్: 507303, సెల్: 9505473707. **3) మట్ట రాజేశ్వరి భర్త కాశీ విశ్వనాధ రావ్ (సహ-రుణగ్రహీత/హీదారు),** వయస్సు: 66 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 2-15, మెయిన్ రోడ్, రామాలయం దగ్గర, బేతుపల్లి, గంగారాం, ఖమ్మం, పిన్ కోడ్: 507303. **4) గాదిపర్తి వెంకటేశ్వర రావ్ తండ్రి నారాయణ (సహ-రుణగ్రహీత/హామీదారు),** వయస్సు: 52 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 9-119, ద్వారకాపురి కాలనీ, రోడ్ నెం. 8, అయ్యగారిపేట, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, పిన్ కోడ్: 507303, సెల్: 9949156649.

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం **ఖాతా నెం. STPLITF1903280004** కలిగిన **మట్ట లీలా రాణికి చెందిన ఆస్తి అమ్మకం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్** వారికి రావలసిన బకాయి మొత్తం **తేది: 14.04.2023 నాటికి రూ. 61,33,123/- (రూపాయలు అరవై ఒక్క లక్ష ముప్పై మూడు వేల నూట ఇరవై మూడు మాత్రమే)** లను నిర్ణీత సమయంలోగా తదుపరి వడ్డీ/ఖర్చులతో సహా చెల్లించవలసిందిగా కోరుతూ **14.04.2023న** డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు. మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయములోపల చెల్లించడములో విఫలమైనందున అధీకృత అధికారి & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 14.06.2024న లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు.** సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం** నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు** చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తి యజమాని పేరు: డాక్యుమెంట్ నెం. 1190/2019త మట్ట లీలారాణి.** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మం॥, బేతుపల్లి రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెం. 197/ఎఎతో కవర్‌చేయబడి 2420 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** గ్రామ పంచాయతీ రోడ్డు, **పడమర వైపు:** మట్ట రాజ రాజేశ్వరి స్థలం, **ఉత్తరం:** మణికాల వెంకటేశ్వర రావ్ స్థలం, **దక్షిణం వైపు:** మట్ట రాజ రాజేశ్వరి స్థలం.

**గమనిక:** "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 08.08.2025
ప్రదేశం: ఖమ్మం

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రాజీవ్‌గాంధీ సేవలు దేశానికి దిక్సూచి

## చేవెళ్లలో ఘనంగా జయంతి వేడుకలు

### నివాళులర్పించిన శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల, ఆగస్టు 20(నినాదం):** మాజీ ప్రధాని స్వర్గీయ దివంగత నేత రాజీవ్‌గాంధీ సేవలు దేశానికి దిక్సూచి అని శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు.బుధవారం మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య స్థానిక నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం పరితపించిన అవిశ్రాంత వీరుడు, నిరుపేదలకు ఆపద్బాంధవుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి గోనె ప్రతాపరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు గోపాల్ రెడ్డి పాండు యాదవ్ పడాల ప్రభాకర్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పడాల రాములు ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నావి ముంబయి-400710.
జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తర్వాత అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు ఉద్దేశించిన అమ్మకపు నోటీసు**

**దిగువవారికి: 1) శ్రీ ఉషోదయ పౌల్ట్రీ ఫామ్ దాని మేనేజింగ్ పార్ట్‌నర్, యరసాని శ్రీకాంత్ తండ్రి వాసుదేవ రెడ్డి,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ శ్రీ ఉషోదయ పౌల్ట్రీ ఫామ్, నివాసం: ఇం.నెం. 5-133, నాయికానిగూడెం, ఖమ్మం, సెల్ నెం. 9912102615. **2) యరసాని శ్రీకాంత్ తండ్రి వాసుదేవ రెడ్డి,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ శ్రీ ఉషోదయ పౌల్ట్రీ ఫామ్, నివాసం: ఇం.నెం. 5-133, నాయికానిగూడెం, ఖమ్మం, సెల్ నెం. 9912102615, 6300248261. **3) శ్రీ ఉషోదయ పౌల్ట్రీ ఫామ్ దాని మేనేజింగ్ పార్ట్‌నర్, చిత్తలూరి రోజ భర్త శ్రీకాంత్,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ శ్రీ ఉషోదయ పౌల్ట్రీ సెంటర్, నివాసం: ఇం.నెం. 1-95, నాయకన్‌గూడెం, కుసుమంచి (మం॥), ఖమ్మం, సెల్ నెం. 9603558131. **4) చిత్తలూరి రోజ భర్త శ్రీకాంత్,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ ఉషోదయ పౌల్ట్రీ సెంటర్, నివాసం: ఇం.నెం. 1-95, నాయకన్‌గూడెం, కుసుమంచి (మం॥), ఖమ్మం, సెల్ నెం. 9603558131. **5) యరసాని వసుదేవ రెడ్డి తండ్రి జనార్ధన్ రెడ్డి,** వయస్సు: 64 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం. 5-33, నాయికానిగూడెం, ఖమ్మం, సెల్ నెం. 9848557156. **6) మందాడి కృష్ణా రెడ్డి తండ్రి మందాడి అప్పి రెడ్డి,** వయస్సు: 60 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ నవ్య మిల్క్ సెంటర్, నివాసం: మందాడి, సర్వయ్యగూడెం, ఈశ్వరమాదారం, ఖమ్మం, సెల్ నెం. 9603240183.

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధనలతో చదవబడు ప్రకారం బకాయి ఉన్న మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు వీలుగా **యరసాని శ్రీకాంత్ & చిత్తలూరి రోజ (రుణగ్రహీత/హామీదారు)**కు చెందిన **ఆస్తుల అమ్మకానికి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు.**

రిఫరెన్స్: రుణ ఒప్పంద నెం. **KHMAMTF2002290004.**

1) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మేము అనగా **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) వారు "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో వీలనమై, తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారు సి.పి. నెం. 69-76 ఆఫ్ 2022, తేది: 09.11.2022న జారీ చేసిన ఆదేశాల ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది. దీని యొక్క వ్యవస్థాపన తేది: 30.11.2022 ప్రకారం "కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం. **రిజిస్టర్డ్ కార్యాలయం:** శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, **అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:** 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్. 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 మరియు **జోనల్/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001** వారు దిగువ నోటీసు జారీ చేయుచున్నారు.

2) సెక్యూర్డ్ క్రెడిటార్ - **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **23.07.2022** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది మరియు 29.07.2022న పోస్ట్ చేయబడింది, **23.07.2022** నాటికి బకాయి మొత్తం **రూ. 32,30,840/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై వేల ఎనిమిది వందల నలభై మాత్రమే)** బకాయిలను, తదుపరి వడ్డీ/ఖర్చులను అందులో నిర్దేశించిన గడువులోపు తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతున్నాము. నిర్దేశించిన గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించకపోయిన కారణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 (4) క్రింద **27.10.2022న** లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు మరియు తదనంతరం సదరు అధీకృత అధికారి **గౌరవనీయ సిజెఎం ఖమ్మం వారి ఎదుట సెక్షన్ 14(1) క్రింద క్రిమినల్ ఎంపి నెం. 13/2023తో** సదరు చట్టములోని సెక్షన్ 14 ప్రకారం కోర్టు వారి కార్యనిర్వాహక సహాయంతో **తేది: 26.10.2024న** భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనది.

3) సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత, మీరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు, దీని ఫలితంగా దిగువ పేర్కొన్న ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా 30 రోజుల తర్వాత ఈ నోటీసు అందుకున్న తర్వాత/ఈ ప్రకటన ప్రచురణ తర్వాత, ఇ-వేలం అమ్మకం ప్రకటన ద్వారా విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు దీనితో పాటుగా ఆస్తి యొక్క రిజర్వు ధర, సర్వీస్ ప్రొవైడర్ వివరాలు, ఇ-వేలం నిర్వహణకు సంబంధించిన వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

4) ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించవలసిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన ఖర్చులతో సహా, అమ్మకంపు నోటీసు ప్రచురించే తేదీకి ముందే చెల్లించమని మేము మిమ్మల్ని కోరుతున్నాము, అట్టి చెల్లించిన యెడల ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చును. **నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజుల ముందు మీరు చెల్లించవలసిన మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేసినట్లయితే,** పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించవలసిన **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించడం తప్ప క్రింది సంతకందారుకు వేరే మార్గం ఉండదని దయచేసి గమనించగలరు.

**అమ్మకమునకు ఉద్దేశించిన ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 8(6)కి అనుగుణంగా జారీ చేయడమైనది.**

మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు ఎటువంటి భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

ఖమ్మం జిల్లా, కుసుమంచి మం॥, నాయకన్‌గూడెం గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద ఖాళీ స్థలంతో పాటు 2400 చ॥గ॥లు లేదా 2006 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగి 1800 చ॥అ॥ల ఎసిసి షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా నిర్మాణం కలిగిన ఎసిసి షీట్ రూఫ్ గృహము జిపి నెం. 2-147/7 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** నాయకన్‌గూడెం నుండి కోదాడ్‌కు వెళ్లే ఆర్ & బి రోడ్డు, **పడమర వైపు:** నిమ్మల నాగేశ్వర రావ్ ఖాళీ స్థలం, **ఉత్తరం వైపు:** దాత యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం:** దాత యొక్క ఖాళీ స్థలం.

తేది: 04.08.2025
ప్రదేశం: ఖమ్మం

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# గోదావరి ఉగ్రరూపం

కాళేశ్వరం వద్ద మొదటి హెచ్చరిక జారీ
ములుగు రామన్నగూడెం వద్ద
రెండో ప్రమాద హెచ్చరిక
అధికారులు అప్రమత్తం
గోదావరి తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు
రాహుల్ శర్మ, టిఎస్ దివాకర





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్/ ములుగు ప్రతినిధి ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం, ములుగు జిల్లా రామన్నగూడెం వద్ద గోదావరి నది ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి కాళేశ్వరం వద్ద నది ప్రవాహాన్ని పరిశీలించారు. సిడబ్ల్యుసి నివేదిక ప్రకారం 12.220 మీటర్ల ఎత్తులో నది ప్రవాహం ప్రవహిస్తుంది. దీంతో కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు, ఇందుకోసం అధికార యంత్రాంగం అందుబాటులో ఉండాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్యశాఖ ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నది పరవాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతోపాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలో అందించడానికి ఎన్డిఆర్ఎస్, ఎస్డిఆర్ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని, జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పరివేక్షించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన 9030632608 నెంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

**అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధం**

కాళేశ్వరం వద్ద నది ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గోదావరి నదిని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ అత్యవసర సేవల కోసం జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఏదేని అత్యవసర పరిస్థితులలో పోలీస్ కంట్రోల్ రూమ్ 100 కు డయల్ చేయాలని ఆయన తెలిపారు. ఎగువన ప్రాజెక్టుల నుండి వరద వస్తునందున గోదావరి తీర ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీసులు కట్టడి చేయాలని, ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్త చేయాలని ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి కాజువే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గేవరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**రామన్నగూడెం వద్ద రెండవ ప్రమాదక హెచ్చరిక జారీ - ములుగు కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉండడంతో జిల్లాలోని రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర ఒక ప్రకటనలో బుధవారం ఉదయం 11 గంటలకు గోదావరి వరద ఏటూరునాగారం మండలం రామన్నగూడెం లో 15.83 మీటర్స్ చేరడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. వెంకటాపురం మండలంలో ఐదు కుటుంబాల వారిని, వాజేడు మండలంలో 15 కుటుంబాల వారిని, కన్నాయిగూడెం మండలంలో 33 కుటుంబాల వారిని, గోవిందరావుపేట మండలం లోని రెండు కుటుంబాల వారిని , ఏటూరునాగారం మండలంలో 50 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించా రు. జిల్లాలో 8 పునరావాస కేంద్రాలలో 75 కుటుంబా లకు చెందిన 216 మందిని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యా లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఇప్పటికే ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని వారితోపాటు జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. గోదావరి పరిసర ప్రాంతాలలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7109 కు కాల్ చేయవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రత్యేక అధికారులు ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీచేయాలి

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**డోర్నకల్/కురవి/మరిపెడ, దంతాలపల్లి ఆగష్టు 20(నినాదం):** డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ వెంకటేశ్వరఎరువులు దుకాణం, సాలార్ తండ ప్రాంతాలలోని ఫర్టిలైజర్ షాపులను,మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి,కురవి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను,గోడౌన్ ల లోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు.ఎరువుల రైతులతో మాట్లాడారు.ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు.యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే,అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన,శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. మరిపెడ మండలం తానంచర్ల, దంతాలపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప టెండరస్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ షాపులోని స్టాక్ నిల్వలను,తీసుకున్న వారి రశీదు లను తనిఖీ చేశారు.ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, విజయనిర్మల,శ్రీనివాస్, సంబందిత మండలాల తహసిల్దార్ లు,రాజేశ్వరరావు,కృష్ణవేణి,అగ్రికల్చర్ ఏవో బోడ వీర సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఒరియంటేషన్ కార్యక్రమం




**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వావిద్యాలయంలో సిఐ ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ సంజయ్ సుబోద్, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంజు అధ్య క్షతన ఐ.ఎం.ఏ, ఐ.ఎస్.సి,ఐ. మొదటి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి సంబంధిత కోర్సుల పీఠాధిపతులు, విభాగాధిపతులు, హాజర య్యారు. ఈ సందర్భంగా సిఐఎస్ డైరెక్టర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లోని కోర్సులకు సంబంధించిన వివరాలను, విశ్వవి ద్యాలయంలో ఉన్నటువంటి వనరులను ఏవిధంగా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ నుండి ఆచార్య విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. విద్యారు ధులకు మా ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని నూ తనంగా వచ్చిన విద్యార్థులకు స్వాగతం పలు కుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. చదువుల తల్లి అయినటువంటి ఈ విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్క విద్యార్థి ఉండాలని, మీ ప్రతి అడుగు మీ లక్ష్యం వైపే వేయాలని అన్నారు. మీరు ఎటు వంటి గమ్యాన్ని అయితే నిర్దేశించుకొని ఇక్కడికి వచ్చారో ప్రతి ఒక్కరూ ఆ గమ్యానికి ముద్దాడా లని అన్నారు. సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫె సర్ నాగరాజు మాట్లాడుతూ.. ఉన్నత విద్యను విశ్వవిద్యాలయంలో అభ్యసించడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేస్తూ నూతన విద్యార్థు లకు శుభాకాంక్షలు తెలిపారు.



ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆచార్య విజయ్ కుమార్

# సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ప్రత్యేకం



**కల్వకుర్తి, ఆగష్టు 20 (నినాదం) :** సమాజంలో సామాజిక సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అగ్రగామిగా కొనసాగుతున్నదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు కితాబు ఇచ్చారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. ఎంతో మందికి కంటి చికిత్సలు నిర్వహించి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. సేవలకు ప్రత్యేకం లయన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలతోనే సార్ధకత లభిస్తుందన్నారు. జూలూరి రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, పోలా రాజేందర్,అప్పయ్యపల్లి శ్రీనివాస్, జూలూరి సత్యం, జూలూరి ప్రకాష్, పాలకూర రవి గౌడ్, గణేష్ దార మౌని, శివ్వా జగదీశ్వర్ ,గోవిందు చంద్రయ్య, బాదం రాఘవేందర్,గుగ్గిలాషంకర్, జూలూరి సాయిబాబు, నారాయణ రాజు తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**

**ఇందిరా మహిళా డైయిరీపై**

**సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు19 (నినాదం):** పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్‌పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని, పాడి పశువుల కొనుగోలు కోసం ఒక కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని వారి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. పాడి పశువుల పంపిణీతో పాటు అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించుకుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకుల వారీగా లబ్దిదారుల కేటాయింపు, జాయింట్ ఖాతా ప్రారంభం నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు. పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని, ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు. రాబోయే శుక్రవారం నుంచి పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాడి పశువులు ఫైనల్ చేయడానికి లబ్ధిదారులను కూడా తీసుకొని వెళ్ళాలని, వారి ఆమోదంతోనే తుది పశువుల ఎంపిక ఉంటుందని అన్నారు. ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున, అక్కడ వసతి సౌకర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ పంటలకు మద్దతు ధర పెంపు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు పంటను విక్రయించాలి**



**ఖమ్మం,ప్రతినిధి ఆగస్టు 19: (నినాదం):** భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ. 2369, గ్రేడ్ ఏ రూ. 2389, జొన్నలు హైబ్రిడ్ రూ. 3699, మాల్దండి రూ. 3749, సజ్జలు రూ. 2775, రాగులు రూ. 4886, మొక్కజొన్న రూ. 2400, కందులు రూ. 8000, పెసర్లు రూ. 8768, మినుములు రూ. 7800, పల్లికాయ రూ. 7263, పొద్దు తిరుగుడు గింజలు రూ. 7721, సోయాబీన్ ఎల్లో రూ. 5328, నువ్వులు రూ. 9846, నైజర్ సీడ్ రూ. 9537, పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ. 8110, మధ్య రకం (24.5- 25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# యూరియాపై యుద్ధభేరి

**పార్లమెంట్ వద్ద నిరసన గళమెత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్ర**



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 19 (నినాదం):** కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో తెలంగాణకు యూరియా కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ ఆవరణలో నిరసన గళమెత్తారు. తెలంగాణకు చెందిన ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి మా రాష్ట్రానికి యూరియా నిల్వలు కేటాయించండని మా రైతుల ఇబ్బందులు తీర్చండి అంటూ నినాదాలతో హోరెత్తించారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరై వీరి నిరసనకు మద్దతు తెలిపారు. కేంద్రం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇంకా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు సంబంధించిన ఎంపీలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న విషజ్వరాలు

**పారిశుధ్యంపై దృష్టి పెట్టండి**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి**

**వినతిపత్రం అందజేత**



**ఖమ్మం, ఆగస్ట్ 19(నినాదం):** ఖమ్మం జిల్లాలో విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వందల సంఖ్యలో జ్వర బాధితులు ఆస్పత్రులకు తరలించబడుతుండగా, గత పది రోజులలోనే 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం జిల్లావాసుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి విజయభాయ్ కి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఆయన జిల్లాలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను ప్రస్తావిస్తూ, భారీ వర్షాల ప్రభావంతో గ్రామాలు, పట్టణాల్లో మురుగు నీరు పేరుకుపోయి పారిశుద్ధ సమస్యలు అధికమయ్యాయని, దోమల ఉద్ధృతి పెరగడంతో ప్రజలు విషజ్వరాలు, వైరల్ జ్వరాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో కేసులు నమోదు కావడం, పలువురి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఈ సందర్భంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ పనులను అత్యవసరంగా చేపట్టడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , మండల ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామాల వారీగా ప్రజలకు సేవలు అందించాలనీ, మందులు మరియు రక్తపరీక్షా సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గత పది రోజుల వర్షాల కారణంగా జిల్లా అంతటా జలమునిగిన వాతావరణం ఏర్పడిందని, దాని ప్రభావం ఆరోగ్యరంగంపై తీవ్రంగా పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పరిస్థితిని గమనించి కఠిన చర్యలు తీసుకుంటే మరిన్ని ప్రాణ నష్టం జరగకుండా నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఆందోళనలో ఉన్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయభాయ్ ఆధ్వర్యంలో తగిన చర్యలు త్వరితగతిన ప్రారంభమవుతాయని, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అధికారులు కృషి చేస్తారనే నమ్మకం ఉందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బిజెపి నాయకులు గంటేల విద్యాసాగర్, అల్లిక అంజయ్య, నల్లగట్టు ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మార్వాడి గో బ్యాక్..

**ఆగస్టు 20న హైదరాబాద్‌లో ఆవిర్భావం**

**డా. పిడమర్తి రవి ఆధ్వర్యంలో సభ**

**మాదిగ జేఏసీ నాగర్ కర్నూల్**

**జిల్లా అధ్యక్షుడు వంగూరి జయశంకర్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 19 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో పెత్తనం ఎవరిది కాదు బతుకుదెరువు కోసం వచ్చి స్థానికులపై ఆధిపత్యం చెలాయించే వారికి చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని కొత్త ఉద్యమానికి నాంది పలకను ందని. ఉత్తరాది మార్వాడీల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ వారి చేత తెలుగు వ్యాపారులు ఎదుర్కొంటున్న దాడులపై గళమెత్తుతూ రాష్ట్రంలో మరో కొత్త ఉద్యమ శంఖారావ మోగనుందని వంగూరు జయశంకర్ అన్నారు. పానీ పూరి గో బ్యాక్ పేరుతో రూపొందిన ఈ సమస్త ఆవిర్భావ సభ ఈనెల 20న మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నేత. తెలంగాణ సాధించిన ఉద్యమ వీరుడు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా పిడమర్తి రవి నాయకత్వంలో ఉద్యమం రూపుదిద్దుకోబోతుందని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవానికి నాంది పలకబోతుందని ఆయన స్పష్టం చేశారు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాపార సంస్థలు ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ వర్తక వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వంగూరి జయశంకర్ పిలుపునిచ్చారు.

# 42 డివిజన్‌లో మేయర్ స్పెషల్ డ్రైవ్



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో మేయర్ పునకొల్లు నీరజ స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి ఆధ్వర్యంలో వైరా రోడ్‌లోని 42 వా డివిజన్ డ్రైనేజీ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ , శానిటరీ సూపర్వైజర్,శానిటరీ ఇన్స్పెక్టర్,మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసనలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపేయాలని అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై.. మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. సంఘీభావం ప్రకటించారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**• జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్**



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలోని ప్రగతి మీటింగ్ హాల్‌లో జిల్లాలో రిజిస్టరైన అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్లు, యజమానులకు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు, క్లినిక్స్, డయాగ్నోస్టిక్ సెంటర్లు, ఇన్ఫర్టిలిటి సెంటర్లు, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్, క్లినికలు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు, ఆయుష్ క్లినిక్‌లతో పాటు ప్రైవేట్ డాక్టర్లు, డెంటిస్టులు, మరియు ప్రభుత్వ, ప్రైవేట్ , రేడియోలజిస్టులు, గైనకాలజిస్టులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2.00 లకు ఐ.డి.ఓ.సి. కాంప్లెక్స్ లోని ప్రగతి మీటింగ్ హాల్‌లో వైద్య సేవల చట్టాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒరియేంటేషన్, అవగాహన సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి , ప్రోగ్రాం అధికారి డా.చందు నాయక్ తెలిపారు.

1.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమాలు, నిబంధనలు, చర్యలు & శిక్షలు,
2.పిసి & పిఎన్‌డిటి యాక్ట్ 1994 రూల్స్ 1996,
3.MTP చట్టం 1971, 2021 & సరోగసీ చట్టం,
4.సీజనల్ వ్యాధులు మలేరియా (ఐడిఎస్పి) పోర్టల్,
5.ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో ABDM పోర్టల్ హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రేషన్ (హెచ్ఎఫ్ఆర్) మరియు హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ (హెచ్‌పిఆర్) లో సమాచార విలీనం,
6.వైద్య నిర్లక్ష్యం, అనైతిక పద్ధతులు,
7.అగ్నిమాపక భద్రత, బయో మెడికల్ & కాలుష్య నియంత్రణ బోర్డు సమస్యలు, సంబంధిత విభాగాలు మొదలైన అంశాలపై కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మరియు జిల్లా రిజిస్టర్ అథారిటీ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.

# ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

**డాగురెకు నివాళులర్పించిన ఫోటోగ్రాఫర్లు**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 19 (నినాదం):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఫోటో గ్రాఫీ ఒక వ్యాపారం కాదు ఇది ఒక కల అని అన్నారు గతం లో ఫోటో గ్రాఫర్ లకు మంచి విలువ ఉండేవని నేడు ఫోటోగ్రాఫర్ లందరూ విలువలతో కూడిన జీవితం అలవారుచుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీ ఒక కళ దాంతోపాటు సమాజాన్ని ప్రతిబింబించే శక్తిగా మారిందని అన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో చేస్తున్న సేవలు సాంకేతిక మార్పులపై సభ్యులకు సమాజంలో ఎదురవుతున్న సవాళ్లు అవకాశాలపై విశ్లేషించారు. అనంతరం ఫోటో సృష్టికర్త డాగురె కు నివాళులు అర్పించి సీనియర్ ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తాలూకా అధ్యక్షులు శ్రీకాంత్ కార్యదర్శి శివ కోశాధికారి సలామ్ మాజీ జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ గంధం ప్రసాద్ సభ్యులు సుధాకర్ రెడ్డి రఘు అజయ్ వీరేందర్ శ్రీనివాసులు సహదేవుడు రంజిత్ నాగరాజు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** భారతీయ స్టేట్ బ్యాంక్ జిల్లా పరిషత్ శాఖ ఖమ్మం, ఆధ్వర్యంలో సైబర్ నేరల పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా పరిషత్ ఆవరణలో లో కళాకారుల బృందంచే నాటకం మరియు ఆట పాటల రూపంలో ఖాతాదారులకు అవగాహనా కల్పించడం జరిగింది అనంతరం భారతీయ స్టేట్ బ్యాంక్, జిల్లా పరిషత్ శాఖ మేనేజర్ షైక్ ఇబ్రహీం గారు మాట్లాడుతు ప్రజలు సైబర్ నేరగాండ్ల తో జాగ్రత్తగ ఉండాలి అని అనుమానం వస్తే వెంటనే 1930 కాల్ చేసి తెలియజేయండి మరియు ఎస్‌బీఐ బ్యాంక్ లావాదేవీలు కొరకు 18001234 ద్వారా కావాసిన సమాచారం పొందవచ్చు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్‌బీఐ బ్యాంక్ అధికారులు, సిబ్బంది, జిల్లా పరిషత్ అధికారులు సిబ్బంది, మరియు ఖాతాదారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీఆర్‌ఏలను యధాస్థానంలో కొనసాగించాలి

**మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19 (నినాదం) :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏలను యదాస్థానంలో కొనసాగించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సబ్బని లత మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏలను గత రెండు సంవత్సరాలుగా ఇంజినీరింగ్ సెక్షన్‌లోని గార్డెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న15 మంది వీఆర్‌ఏలను ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శానిటేషన్ సెక్షన్ మారుస్తూ ఆర్డర్ ఇవ్వడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాల్టీ లలో వీఆర్‌ఏ లను శానిటేషన్ సెక్షన్‌కు కేటాయించలేదని అలాంటి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌లో ఎందుకు కేటాయించారన్నారు. రెండు సంవత్సరాలుగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ సెక్షన్ల లో 60 మంది వీఆర్‌ఏ లు విధులు నిర్వహిస్తున్న వారిలో 15 మంది మహిళా విఆర్‌ఎలు గత రెండు సంవత్సరాలుగా ఇంజినీరింగ్ సెక్షన్ గార్డెన్స్ లో విధులు నిర్వహిస్తున్న వారిని అక్కడ గార్డెన్స్ లో విధులను ఖాలిగా ఉంచి 15 మందిని శానిటేషన్ సెక్షన్ లోకి ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. 15 మంది వీఆర్‌ఏ లను యధాస్థానంలో నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (బిఎల్‌టీయూ) జిల్లా కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ టీయూ నగర అధ్యక్షులు అనిల్ కుమార్, మున్సిపల్ వీఆర్‌ఏ లు, ఎస్. మంజుల, దేవమ్మ నర్సు బాయి, సురేఖ, సాయిలు మిగతా మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# 24, 25న బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**తలసేమియా బాధితులకు ఆసరాగా రక్తదాన శిబిరం**

**దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల సేకరణకు శిబిరాల ఏర్పాటు**

**విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ**




**ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు 19 (నినాదం):** తలసేమియా బాధితులకు అండగా నిలిచేందుకు తమవంతు కర్తవ్యంగా ఈనెల 24, 25న ఖమ్మంలో బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రాజయోగిని బ్రహ్మకుమారి అధిపతి ఖమ్మం ఇన్చార్జి బి. కె. అరుణ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆపదలో ఉన్న బాధితులకు వినియోగించేలా మానవ సేవయే మాధవ సేవగా భావించి, తమ వంతు కర్తవ్యం గా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మంలోని కస్పా బజార్ రామాలయం టెంపుల్, కె ఎల్ ఎమ్ షోరూం సమీపంలో ఉన్న బ్రహ్మకుమారి సంస్థ కార్యాలయంలో ఈనెల 24, 25న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సేకరించిన రక్తాన్ని తల సేమియా బాధితులకు, అదేవిధంగా ఆపదలో ఉన్న పేషెంట్లకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేసే దాతలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందించటం జరుగుతుందన్నారు. మానవత దృక్పథంతో చేసే ఈ సామాజిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసే విధంగా రక్తాన్ని దానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి గీత, బ్రహ్మకుమారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**కార్తీక్ మృతికి సంతాపం తెలిపిన**

# బిఆర్ఎస్ నాయకులు




**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని గోపాలపురం 8వ డివిజన్ కాల్వకట్ట నందు ఇటీవల జరిగిన గొడవలో కార్తీక్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు.రాకేష్ అనే వ్యక్తి చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకుని బిఆర్ఎస్ నాయకులు వారి ఇంటికి చేరుకొని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గొడవకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని కోరారు. కార్తీక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్, ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్,బీసీవిభాగంనాయకులువీరేందర్,మనోజ్,రాము తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

**కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి ఆసుపత్రి భవనాలను ప్రారంభించండి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికార యంత్రాంగం దీనిపై దృష్టి సారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ప్రతి యేటా సీజనల్ వ్యాధుల బారినపడి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికే కొణిజర్ల మండలంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. వ్యాధులు ప్రబలుతున్న గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల్లో తగినన్ని మందులు సరఫరా చేయడంతో పాటు సిబ్బందిని నియమించాలని అవసరమైతే అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం కావాలని సురేష్ కోరారు. పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి సహా జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ఆసుపత్రి భవనాలు నిర్మాణం పూర్తి చేసుకుని కాంట్రాక్టర్ అప్పగించినా ప్రారంభించడం లేదని శిథిల భవనాల్లో వైద్య సేవలను అందిస్తున్నారని ఆయన తెలిపారు. తక్షణం భవనాలను ప్రారంభించాలని ఆయన కోరారు. ఎడ తెగని వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా మెట్ట పంటలు దెబ్బతిన్నాయని నదులు, వాగులు, ఏర్ల పరివాహక ప్రాంతంలో పంట పొలాలు నీట మునిగాయని నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించాలని సురేష్ డిమాండ్ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలను రక్షించుకునేందుకు ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు అందజేయాలని ఆయన కోరారు.

# సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

**జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు**

**రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్**

**రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంలో సింఎం చంద్రబాబు**



**అమరావతి,ఆగస్టు20(ఆర్ఎన్ఎ):** రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలిసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాటా డుతూ..'దేశానికి ఏద్కెనా చేయాలని రతన్ టాటా నిరంతరం తపించే వారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపా దించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటర్‌ప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ- రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధా నాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శ కంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుక నుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడిరచారు. ముందున్న సవాళ్లకు తగ్గ ట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడా రు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నో వేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేప థ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ వెల్లడిరచింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడి దారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రత న్‌టాటా సంస్థ వెల్లడిరచింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

**PUBLIC NOTICE**

**ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD.**

Member of National Stock Exchange (NSE) TM Code: 90112, Bombay Stock Exchange Ltd (BSE) TM Code: 6670, Multi Commodity Exchange of India Limited (MCX) TM Code: 56710, with SEBI Reg No: INZ000156038.

This is to inform you that we have initiated the process of Disciplinary Action of our below-mentioned Authorised Person (AP).

| Name of the Authorised Person | Trade Name of the AP | Pan No. | Address of AP | AP Registration No. |
|---|---|---|---|---|
| Malleswar Mutam | Malleswar Mutam | GOQPM2463P | 1-26 Gouda Bazar Chatrai Mandalam Somavaram Krishna Andhra Pradesh - 521213 Mobile No: 9345663687 Email: optionmate.alice@gmail.com | NSE FO Reg No: AP2988013651 |

Please note that the aforementioned Authorised Person (AP) has been found to be involved in activities such as providing advisory calls, investment tips without obtaining the requisite registration from the Securities and Exchange Board of India (SEBI) to associated clients and the general public. This constitutes a violation of regulatory norms and our company policies. Consequently, we have terminated our association with the said AP. Any person dealing with the aforementioned AP henceforth shall do so at their own risk.

**ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD** shall not be liable for any dealings with him.

In case of queries, investors are requested to inform **ALICEBLUE FINANCIAL SERVICES PRIVATE LTD** at the email ID: grievances@aliceblueindia.com **WITHIN 07 DAYS** from the date of this notice.

**For Aliceblue financial Services Private Limited**

Place: Bangalore
Date: 21.08.2025

R. Saravanan
-Compliance Officer

## పటిష్టంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు

**ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు**

**సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్**

**అమరావతి,ఆగస్టు20(ఆర్ఎన్ఎ):** నూతన క్రిమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్, డిజిపిలను కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతంలో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. [illegible]

## పశుసంవర్ధక శాఖలో విశిష్ట సేవలకు పురస్కారాలు

**ఉద్యోగులకు పురస్కారాలు అందచేసిన సంచాలకులు**

విజయవాడ,ఆగస్టు20(ఆర్ఎన్ఎ): స్వాతంత్ర్య దినోత్సవం - 2025 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పశుసంవర్ధక శాఖలో వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు మరియు సిబ్బందికి బుధవారం పశు సంవర్ధక శాఖ సంచాలకులు, డా.టి. దామోదర నాయుడు అవార్డ్ అందజేశారు. [illegible] వివిధ హోదాలలో ఉన్న 67 పశుసంవర్ధక శాఖ సిబ్బందిని జ్ఞాపిక మరియు దుశ్శాలువాతో సత్కరించారు. ఇందులో సంయుక్త సంచాలకులు 1, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు 3, ఉప సంచాలకులు - 5, సహాయ సంచాలకులు - 7, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు - 8, గణాంక సిబ్బంది -1 కార్యాలయ సిబ్బంది-8, పారా సిబ్బంది - 12 పశుసంవర్ధక సహాయకులు - 4, వ్యాధి నిర్ధారణా ల్యాబ్ సిబ్బంది - 4, గోపాలమిత్రాలు - 3 ఇతరములు - 11 మంది పురస్కారాలు అందుకున్నారు.

**HINDUJA HOUSING FINANCE**

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

రిజిస్టర్డ్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.

## డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని/లను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి. సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ బంగి పుల్లప్ప తండ్రి బి. నాగన్న ....రుణగ్రహీత, 2. శ్రీమతి బంగి పద్మావతి భర్త బంగి పుల్లప్ప ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 28-168, బోయ వీధి, ఓల్డ్ టౌన్, అనంతపూర్ టౌన్ & జిల్లా - 515001. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000038 & రూ. 9,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 7,00,864/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్‌డి మరియు ఎస్ఆర్‌డి అనంతపురం మున్సిపాలిటీ మరియు అనంతపురం పట్టణం & జిల్లా, పాత వార్డ్ నెం. 9, కొత్త వార్డ్ నెం. 21, ప్రస్తుత వార్డ్ నెం. 28, టిఎస్.వై.నెం. 1077 పైకి, 37.77 చ॥గ॥ల విస్తీర్ణములోని డి.నెం. 157, అసెస్‌మెంట్ నెం. 28121, ఆస్తి పన్ను మరియు స్వాధీన ధృవీకరణ పత్రంగా డి.నెం. 28-168 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6 అడుగులు రాస్తా, దక్షిణం: సుంకమ్మ ఇల్లు, తూర్పు: సుబ్బన్న ఇల్లు, పడమర: బి-షెడ్యూల్ ఆస్తి లోని ఓబులేసు ఇల్లు, తూర్పు - పడమర 8 అడుగులు లేదా 2.42 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 42.5 అడుగులు లేదా 12.89 మీటర్లు 37.77 చ॥గ॥లు ఆర్‌సిసి దాబా ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ గోపు సాయి ప్రతాప్ రెడ్డి తండ్రి జి. నారాయణ రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి గోపు శ్రీదేవి కేరాఫ్ జి. సాయి ప్రతాప్ రెడ్డి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-237 ఎ, ముత్తాల, గౌరిదిండ్ల, ఆత్మకూరు (మం॥), అనంతపూర్ జిల్లా - 515751. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000070 & రూ. 7,50,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 7,17,794/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్‌డి మరియు ఎస్ఆర్‌డి అనంతపురం మున్సిపాలిటీ మరియు అనంతపురం రూరల్ & గౌరిదిండ్ల గ్రామ పోలం గ్రామం మరియు పంచాయతీ అనంతపురం జిల్లా బాబు వివరాలు పొలాల్లో సర్వే నెం. ఎ.సిహెచ్.ఎస్ సర్కారు ఖుష్కి 150/1బి, 0.02.2 7 పైకి 0.009 యావదాస్తి. ఉత్తరం: రాస్తా, దక్షిణం: వి. నాగరాజు ఇల్లు, తూర్పు: గోపు పోతి రెడ్డి ఇల్లు, పడమర: వి. లక్ష్మీ దేవి స్థలం, తూర్పు - పడమర 12 అడుగులు లేదా 3.65 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 82 అడుగులు లేదా 25 మీటర్లు, విస్తీర్ణం 109.33 చ॥గ॥లు. | | |
| 3 | 1. శ్రీ కురుమంచి హుస్సేన్ బాష తండ్రి కె. దస్తగిరి ....రుణగ్రహీత, 2. శ్రీమతి కురుమంచి భాను బి కేరాఫ్ కె. హుస్సేన్ బాష ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: గొంతువారిపల్లి, కాశినాయన మం॥, కడప జిల్లా - 516217. రుణ దరఖాస్తు నెం. AP/CDP/CUDP/A000000067 & రూ. 10,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 10,10,961/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: వైఎస్ఆర్ కడప జిల్లా, బద్వేల్ సబ్ జిల్లా, శ్రీ అవధూత కాశినాయన మం॥, గొంటువారిపల్లి గ్రా॥ మరియు పంచాయతీ, వార్డు నెం. 1 వద్ద సర్వే నెం. 29/2లో ఉన్న ఎ. 0.02 సెంట్లు మరియు 09 చ॥ లింకుల విస్తీర్ణములోని సెక్యూరిటీగా అందించబడిన ఆస్తి ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలంలోని డి.నెం. 1/63, అసెస్‌మెంట్ నెం. 63 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: ఆర్. బాలనరసింహులు స్థలం, తూర్పు: ఉమ్మడి గోడ మరియు కె. పీరయ్య ఇల్లు, పడమర: వి. హుస్సేనయ్య స్థలం. మొత్తం విస్తీర్ణం 101.33 చ॥గ॥లు. | | |
| 4 | 1. శ్రీ పనబాక శ్రీ హరి కృష్ణ తండ్రి పి. మురళి ....రుణగ్రహీత, 2. శ్రీమతి తియ్యబండి వెంకట చరణ్య కుమారి తండ్రి నాగరాజాచారి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: హాస్‌తోట, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా - 524305. రుణ దరఖాస్తు నెం. AP/NPT/NAID/A000000038 & రూ. 5,01,000/-. | 03-07-2025 | 11/07/2025 రూ. 5,06,740/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కోట మం॥, నెల్లూరు కొత్తపాలెం గ్రామ పంచాయతీ, కొత్తపాలెం రెవెన్యూ గ్రా॥, సర్వే నెం. 248/2లో ఉన్న అంకణాలు లేదా 96చ॥గ॥ల విస్తీర్ణం యొక్క ఖాళీ స్థలంలోని అసెస్‌మెంట్ నెం. 372లోని ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: షేక్ యెస్దాని ఇల్లు, దక్షిణం: షేక్ షకీరా ఖాళీ స్థలం, తూర్పు: గూడూరు రవీంద్ర రెడ్డి ఇల్లు, పడమర: రోడ్డు. ఈ సరిహద్దుల్లో 12 అంకణాలు లేదా 96 చ॥గ॥ల స్థలం, 432 చ॥అ॥ల ఆర్‌సిసి స్లాబ్ హౌస్ మరియు 36 అడుగుల ఎ.సి.సి. షీట్లు, ఈ ఇంటికి బాత్ రూమ్, స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, మీటర్, వైరింగ్. మరుగుదొడ్డి, బాత్రూమ్, మొదలైనవి, అన్ని సౌలభ్య హక్కులతో సహా మరియు దానికి అనుబంధంగా. | | |
| 5 | 1. శ్రీ రామదాసు గారి బాల నరసింహులు తండ్రి ఆర్. పుల్లయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి రామదాసు గారి లక్ష్మి భర్త ఆర్. బాల నరసింహులు ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 7-100, రామస్వామి గుడి వీధి, నార్పాల, అనంతపూర్ జిల్లా - 515425. రుణ దరఖాస్తు నెం. AP/ANP/ANPR/A000000029 & రూ. 8,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 7,57,338/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, సింగనమల ఉప జిల్లా, నార్పల గ్రామం మరియు మండల భూములు, పంచాయతీ ఏరియా, 7వ వార్డు, సర్వే నెం. 144/1ఎలో ఉన్న తూర్పు - పడమర 29 అడుగులు లేదా 8.8 మీటర్లు, ఉత్తరం - దక్షిణం 13 అడుగులు లేదా 3.96 మీటర్ల స్థలంలోని డి.నెం. 7/101, అసెస్‌మెంట్ నెం: 3950 స్థలం ఆర్‌సిసి దాబాతో 41.88 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: తలారి శ్రీరాములు ఇల్లు, దక్షిణం: చాకల పుల్లమ్మ ఇల్లు, తూర్పు: శాతగిరి ఇల్లు, పడమర: రాస్తా, ఈ సరిహద్దులలో తూర్పు - పడమర 29 అడుగులు లేదా 8.8. మీటర్లు, ఉత్తరం - దక్షిణం 13 అడుగులు, లేదా 3.96 మీటర్ల స్థలం డి.నెం. 7/101, అసెస్‌మెంట్ నెం: 3950 స్థలంలోని ఆర్‌సిసి దాబా ఇల్లు 41.88 చ॥గ॥ల విస్తీర్ణము అన్ని సౌలభ్య హక్కులు మరియు అనుబంధ హక్కులు ఉంటాయి. | | |
| 6 | 1. శ్రీ బోయ బాల మద్దిలేటి తండ్రి బి. చిన్నమద్ది ....రుణగ్రహీత, 2. శ్రీమతి బి. కళావతి కేరాఫ్ బి. మద్దిలేటి ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ బోయ చిన్న మద్దిలేటి తండ్రి బి. పెద్ద మద్దిలేటి ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డి.నెం. 3-82బి, గోరంట్ల, కొడుమూర్ మం॥, కర్నూలు జిల్లా - 518468. రుణ దరఖాస్తు నెం. AP/KUR/DHNE/A000000027 & రూ. 10,65,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 10,40,703/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్ఆర్ఓ మరియు ఆర్ఓ కర్నూలు, కొడుమూర్ మం॥, గొరంట్ల గ్రా॥లో ఉన్న సర్వే నెం. 283/బి1/ఎలోని ఎ. 0.09 సెంట్ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-82 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నరసింహయ్య వామిడిదొడ్డి, దక్షిణం: బొగ్గు శివమ్మ వామిడిదొడ్డి, తూర్పు: రోడ్డు, పడమర: హనుమంతు మరియు పెద్ద తిరుపాలు గార్ల వామిడిదొడ్డి. | | |
| 7 | 1. శ్రీ కొసురు మాధవ తండ్రి భక్షరయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి కొసురు హేమలత భర్త కె. మాధవ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 10-59, శివాలంయ వీధి, కాల్యకగొల్లు, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా - 524305. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000161 & రూ. 7,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 6,62,456/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, కలయకగొల్లు గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం. 130 లో ఉన్న అసెస్‌మెంట్ నెం: 381, 20 అంకణాలు లేదా 160 చ॥గ॥ల ఖాళీ స్థలంలోని 720 చ॥అ॥లు ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శెట్టిపల్లి రవీంద్ర ఇంటి స్థలం, దక్షిణం: పుట్టు మురళి ఇంటి స్థలం, తూర్పు: ముగ్గ సుబ్బయ్య స్థలం, పడమర: రాజా వీధి. | | |
| 8 | 1. శ్రీమతి కంచి ప్రసన్న భర్త కె. సుందర్ రాజ ....రుణగ్రహీత, 2. శ్రీమతి కంచి ప్రవీపవల్లిక తండ్రి కె. సుందర్ రాజ ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ కంచి సుందర్ రాజ తండ్రి కె. శ్రీనివాసులు ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డి.నెం. 301, 3వ అంతస్తు, రవీంద్రనగర్, కొండాయపాలెం గేట్, లలితా ఫ్యాన్సీ దగ్గర, నెల్లూరు - 524004. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000332 & రూ. 9,00,000/-. | 03-07-2025 | 10/07/2025 రూ. 8,60,003/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూర్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూర్ మం॥, దాగదర్తి గ్రామ పంచాయతీ మరియు గ్రా॥, సర్వే నెం. 311-1, అసెస్‌మెంట్ నెం. 348లోని స్థలం మరియు ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బల్ల మల్లికార్జున ఇల్లు, దక్షిణం: షేక్ బబులు స్థలం, తూర్పు: జడపల్లి సీనయ్య ఇల్లు, పడమర: వీధి, వీటిలో 30 అంకణాలు లేదా 240 చ॥గ॥ల స్థలం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 10 అంకణాలు లేదా 720 చ॥అ॥లు లేదా ఆర్‌సి.సి. రూఫ్డ్ ఇల్లు, 1 అంకణం లేదా 72 చ॥అ॥ల ఆర్‌సి.సి. లాట్రిన్ మరియు బాత్రూమ్, స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, పైకప్పు మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ మొదలైనవి మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 9 | 1. శ్రీ ఎం. మునస్వామి తండ్రి ఎం. బాలయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎం. అనసూయ భర్త ఎం. మునస్వామి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 5-32, పిల్లారి కుప్పం (గ్రా॥), శ్రీరంగరాజ్‌పురం, చిత్తూరు జిల్లా - 517167. రుణ దరఖాస్తు నెం. AP/CTR/CHTR/A000000045 & రూ. 8,00,000/- . | 03-07-2025 | 07/07/2025 రూ. 6,57,020/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటి నాగారం సబ్ జిల్లా, ఎస్.ఆర్. పురం మం॥, పిల్లరికుప్పం గ్రామపంచాయతీ ఏరియా, పిల్లరికుప్పం గ్రా॥లో ఉన్న సర్వే నెం. 74/2లో 166.67 చ॥గ॥లు స్థలంలోని ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బాలయ్య ఆస్తి, దక్షిణం: ఎం. మునస్వామి ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: బాలయ్య ఆస్తి. | | |
| 10 | 1. శ్రీ ఎం. షబ్బీర్ హుసేన్ తండ్రి ఎస్. జహంగీర్ ....రుణగ్రహీత, 2. ఎస్.పి. సహానబి భర్త ఎం. షబ్బీర్ హుసేన్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 6-57, మీరసాహెబ్ పాలెం, కె.వి.ఆర్. పురం, చిత్తూరు జిల్లా - 5175903. 3. శ్రీమతి ఎ.స్.పి. జైనబి తండ్రి ఫక్రుద్దీన్ ...సహ-రుణగ్రహీత, 4. శ్రీ ఎస్.పి. ఫ్రక్రుద్దీన్ తండ్రి ఎస్.పి. జైనులాబ్ ద్దీన్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. డి.నెం. 6-44, మీరాసాహెబ్ పాలెం, కె.వి.ఆర్. పురం, చిత్తూరు జిల్లా - 517590. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000173. & రూ. 5,50,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 5,51,462/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి ఉప జిల్లా మరియు మం॥, నెం: 90, వెరకవేరిరాజపురం, మీరాసాయిబుపాలెం గ్రా॥, సర్వే నివేదిక ప్రకారం తేదీ: 20-12-2023, గ్రామ సర్వేయర్ జిఆర్-2 జారీ చేసారు, వి.ఆర్.కె. పురం సెక్రటేరియట్ నగరి మం॥ ఈ స్థలం వెరకవేరిరాజపురం గ్రామ ఖాతాలలోని సర్వే నెం: 17/7, నివాస ప్రాంతం తూర్పు-పడమర వీధిలోని ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.పి. గౌస్ ఇల్లు మరియు స్థలం, దక్షిణం: తూర్పు-పడమర వీధి, తూర్పు: ఎస్.పి. గౌస్ సాయిబు ఇల్లు మరియు స్థలం, పడమర: టి. జుమ్లా, టి. హుస్సేన్, టి. సుల్తాన్ ల యొక్క స్థలం, తూర్పు-పడమర మధ్య కొలతలు: 20 1/4 అడుగులు, లేదా 6.17 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 70 1/2 అడుగులు లేదా 21.50 మీటర్లు, 159 చ॥గ॥లు లేదా 133.56 మీటర్ల ఖాళీ స్థలం మాత్రమే. | | |
| 11 | 1. శ్రీమతి పుత్త ప్రభావతి భర్త పి. మునిశంకర్ ....రుణగ్రహీత, 2. శ్రీ పి. మునిశంకర్ తండ్రి పి. మునికృష్ణయ్య ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 4-12, మంబేదు, వెదురుకుప్పం, చిత్తూరు జిల్లా - 517589. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000046 & రూ. 8,54,600/-. | 03-07-2025 | 10/07/2025 రూ. 8,27,743/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటి నాగారం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వెదురుకుప్పం మం॥, మంబేదు పంచాయతీ ఏరియా, దిగువ గిరిదోన ఎ.ఎ. దబ్బు గ్రా॥, సర్వే నెం. 242/11బిలోని డోర్ నెం. 4-12, అసెస్‌మెంట్ నెం. 203, తూర్పు-పడమర 45.5 అడుగులు లేదా 13.868 మీటర్ల విస్తీర్ణము, ఉత్తరం-దక్షిణం 41.5 అడుగులు లేదా 12.649 మీటర్ల విస్తీర్ణము, 209.80 చ॥గ॥ల స్థలంలోని సగం పూర్తైన గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: బి. వెంకట ముని కి చెందిన ఆస్తి, తూర్పు: పి. చిన్న గురువయ్య కు చెందిన ఇల్లు, పడమర: గుట్ట. వీటిలో 209.80 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి. దాబా గృహము, గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో 930.41 చ॥అ॥ల విస్తీర్ణము మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 12 | 1. శ్రీమతి సయ్యద్ ఫాతిమ బి భర్త సయ్యద్ మగ్బుల్ ....రుణగ్రహీత, 2. శ్రీ సయ్యద్ మగ్బుల్ తండ్రి మగ్బుల్ బాష ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 10-59, బీరంఖాన్ గారి వీధి, వెల్దోడు, కర్నూలు జిల్లా - 518533. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000000649 & రూ. 6,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 5,59,933/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:ఎస్.ఆర్.ఓ. మరియు ఆర్.ఓ. కర్నూలు, కర్నూలు జిల్లా, వెల్దోడు మం॥, వెల్దోడు గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, బ్లాక్ నెం. 10, సర్వే నెం. 406/1 వద్ద ఉన్న 51.45 చ॥గ॥లలోని 393.1125 చ॥అ॥ల ఆర్‌సిసి ఇం.నెం. 10-57 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కె. భాసు భవనము, దక్షిణం: రాస్తా, తూర్పు: బి. సలాం ఖాన్ ఇల్లు, పడమర: రాస్తా. | | |
| 13 | 1. శ్రీ సంగ హరి ప్రసాద్ తండ్రి ఎస్. గంగ్ ....రుణగ్రహీత, 2. శ్రీ సంగ గంగయ్య తండ్రి ఎస్. వెంకటయ్య ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ సంగ రవణమ్మ భర్త ఎస్. గంగయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 2-31, కొండాపురం, కాకటూర్ నేకునంపురం, ప్రకాశం జిల్లా - 523113. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000329 & రూ. 8,00,000/-. | 03-07-2025 | 11/07/2025 రూ. 7,51,227/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ప్రస్తుతం నెల్లూరు జిల్లా, నెల్లూరు ఆర్‌డి మరియు కందుకూర్ ఎస్‌డి, వాలేటివారిపాలెం మం॥, కాకుటూరు గ్రా॥ పంచాయతీ, కాకుటూరు గ్రామకంఠం, కొండాపురం గ్రా॥, సర్వే నెం. 21 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నక్కా మాలకొండయ్య ఇల్లు - ఈ వైపు 66 అడుగులు, దక్షిణం: సంగ రామయ్య ఇల్లు - ఈ వైపు 66 అడుగులు, తూర్పు: శ్రీరాముల దేవాలయ స్థలం - ఈ వైపు 33 అడుగులు, పడమర: గ్రామపంచాయత్ సిమెంట్ రోడ్డు - ఈ వైపు 33 అడుగులు. ఈ సరిహద్దుల్లో 2178 చ॥అ॥లు లేదా 242 చ॥గ॥ల స్థలంతో పాటు అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |
| 14 | 1. శ్రీ షేక్ నయాబ్ రసూల్ తండ్రి ఎస్. అహ్మద్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ ఆశ భర్త ఎస్. అహ్మద్ ....సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి షేక్ రుక్సానా కేరాఫ్ షేక్ నయాబ్ రసూల్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 3-185ఎ, పెద్దపావని, ముత్యాలపాడు, లింగసముద్రం మం॥, ప్రకాశం జిల్లా - 523115. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000558 & రూ. 10,00,000/-. | 03-07-2025 | 10/07/2025 రూ. 8,83,895/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, లింగసముద్రం రెవెన్యూ మం॥, ముత్యాలపాడు గ్రా॥ మజర, పెద్దపావని గ్రామ పంచాయతీ, ముత్యాలపాడు గ్రా॥, సర్వే నెం. 409-1లో ఉన్న భూమి ఎ. 15.48 సెంట్లలలో 256 చ॥గ॥ల భూమి విస్తీర్ణములోని ఆర్.సి.సి. స్లాబ్ ఇంటి డోర్ నెం. 3-55 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పటాన్ సిరాజ్ ఇల్లు - ఈ దిశలో పరిమాణం - 36'-06", దక్షిణం: షేక్ నయాబ్ ఇల్లు - ఈ దిశలో పరిమాణం - 36'-06", తూర్పు: బజార్ ఈ దిశలో పరిమాణం - 63'-00", పడమర: షేక్ సుబానీ ఇల్లు - ఈ దిశలో పరిమాణం 63'-00". వీటిలో 32 అంకణాలు లేదా 256 చ॥గ॥లు, లేదా 215.04 చ॥మీ॥ల స్థలంలో 374 చ॥అ॥ల ఆర్‌సిసి స్లాబ్ ఇంటి అసెస్‌మెంట్ నెం. 475, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, హెచ్.ఎస్.సి. నెం. 4513217001927 మొదలైనవి, మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |
| 15 | 1. శ్రీ షేక్ మస్తాన్ తండ్రి ఎస్. అక్తర్ బాష ....రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ అయేషా భర్త షేక్ మస్తాన్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 22-344/1, పీర్ జాతిపేట, వెంకటగిరి, నెల్లూరు జిల్లా - 524132. రుణ దరఖాస్తు నెం. AP/NLR/NLOR/A000000288 & రూ. 18,00,000/-. | 03-07-2025 | 10/07/2025 రూ. 16,06,083/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్ రిజిస్ట్రార్ జిల్లా, వెంకటగిరి టౌన్ & మున్సిపాలిటీ, సర్వే నెం. 279, పీర్జాదిపేట, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 1127009727, డోర్ నెం. 22/321లోని రూఫ్డ్ ఇల్లు, ఎ.సి.సి. షీట్ ఇంటి స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కడప ఆనందం ఖాళీ స్థలం, దక్షిణం: ఇంటి గోడ మరియు అమ్ముబేగం ఖాళీ స్థలం, తూర్పు: కేతనగిరి రామయ్య స్థలం మరియు ఇతరులు, మంగళపురి వెంకటేశ్వర్లు ఇల్లు, పడమర: వీధి. | | |
| 16 | 1. శ్రీ తన్నీరు ప్రసాద్ తండ్రి టి. లక్ష్మయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి తన్నీరు శ్రావణి భర్త తన్నీరు ప్రసాద్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 1-173, సుందర్ నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా - 523101. రుణ దరఖాస్తు నెం. AP/ONG/ONGL/A000000400 & రూ. 10,98,000/-. | 03-07-2025 | 11/07/2025 రూ. 11,09,613/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ ఎస్‌డి, సింగరాయకొండ రెవెన్యూ మం॥, సింగరాయకొండ గ్రామ పంచాయతీ, వార్డు నెం. 1, సుందర్ నగర్ ఏరియా, సోమరాజుపల్లి గ్రా॥, సర్వే నెం. 600/1లో ఉన్న ఎ. 3.13 సెంట్లు, డోర్ నెం: 1-173, అసెస్‌మెంట్ నెం: 274, స్థలం మరియు ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ద్రోణాదుల సుబాషిని ఇల్లు - ఈ వైపు 36.6 అడుగులు, దక్షిణం: తన్నీరు రామలక్ష్మి ఇల్లు - ఈ వైపు 36.6 అడుగులు, తూర్పు: పంచాయతీ రోడ్డు - ఈ వైపు 52 అడుగులు, పడమర: బత్తుల సుప్రజా రెడ్డి యొక్క స్థలం - ఈ వైపు 52 అడుగులు. ఈ సరిహద్దులలో 210 చ॥గ॥లు లేదా 176.40 చ॥మీ॥ల స్థలంలో 899 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము అన్ని ఫిక్చర్‌లు మరియు సౌలభ్య హక్కులు. | | |
| 17 | 1. శ్రీమతి టి.ఆర్. విజయ భర్త టి.ఆర్. శివలింగం ....రుణగ్రహీత, 2. శ్రీ టి.ఆర్. శివలింగం తండ్రి టి.జి. రాగేంద్రన్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: శ్రీరాములు గుడి వీధి, కరకంటపురం, నగరి, చిత్తూరు జిల్లా - 517592. రుణ దరఖాస్తు నెం. AP/NLR/TPTI/A000000389 & రూ. 7,00,000/-. | 03-07-2025 | 11/07/2025 రూ. 7,13,178/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయము మరియు నగరి మం॥, నెం. 84 సత్రవాడ గ్రా॥, కరకంతపురం గ్రా॥ మున్సిపల్ డి.నెం. 7-1-213లోని దళితవాడ, గ్రామ కంఠం సర్వే నెం. 242లోని అసెస్‌మెంట్ నెం. 118004554, ఆర్‌సిసితో నిర్మించబడిన మోల్డింగ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: తూర్పు వైపు వీధి, దక్షిణం: సోమసుందరం మొదలియార్ భూమి, తూర్పు: టి.సి. దేశయ్య స్లాబ్ ఇల్లు, పడమర: అమావసయ్య స్లాబ్ ఇల్లు. ఈ సరిహద్దుల్లో 1834 చ॥అ॥లు లేదా 203.77 చ॥గ॥ల విస్తీర్ణంలో 170.23 చ॥గ॥ల స్థలంలోని 434 చ॥అ॥ల విస్తీర్ణంలో ఆర్.సి.సి మోల్డింగ్ ఇల్లు, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో అన్ని ఈజీమెంట్ హక్కులతో సహా. | | |
| 18 | 1. శ్రీ వరద రవి కుమార్ తండ్రి వి. సుబ్బ రామయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి వరద శ్రావణి కేరాఫ్ వరద రవి కుమార్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 11-49-3, వాసవి నగర్, శాంతి నగర్, వడ్డేపల్లి (మం॥), మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 509132. రుణ దరఖాస్తు నెం. AP/KUR/KURL/A000000261 & రూ. 20,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 12,68,793/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జోగులాంబ గద్వాల్ జిల్లా, వడ్డేపల్లి మం॥, వడ్డేపల్లి గ్రామపంచాయతీ శివారు, సర్వే నెం. 149 పైకి లోని ఇం.నెం. 11-49/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు-పడమర ఉత్తరం-దక్షిణం విస్తీర్ణము: 234.77 చ॥గ॥లు. సరిహద్దులు: ఉత్తరం: అమ్మకందారుల యొక్క స్థలం, దక్షిణం: 10 అడుగుల రోడ్డు, తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: కె. కురువ కృష్ణ ప్లాటు. | | |
| 19 | 1. శ్రీ ఏనుగంటి నవీన్ తండ్రి వై. నాగార్జున ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఏనుగంటి శ్రీదేవి భర్త వై. నాగరాజు ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ ఏనుగంటి సరేంద్ర తండ్రి వై. నాగార్జున ...రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 1-1594, గాంధీనగర్, ఎమ్మిగనూర్ (గ్రా॥ & మం॥), కర్నూలు జిల్లా - 518360. రుణ దరఖాస్తు నెం. AP/KUR/YMGR/A000000007 & రూ. 25,00,000/-. | 03-07-2025 | 07/07/2025 రూ. 23,50,327/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్.ఓ. కర్నూలు మరియు ఎస్.ఆర్.ఓ. ఎమ్మిగనూర్, ఎమ్మిగనూర్ మున్సిపల్ పరిధిలో, ఎమ్మిగనూర్ టౌన్, వార్డు నెం. 1 వద్ద ఉన్న సర్వే నెం. 360 ఎ/2లో 80 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 19 పడమటి భాగములోని ఇం.నెం. 1-1594 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బి.కె. వీరభద్ర గౌడ్ స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: నాగేశ్వరరావుకు చెందిన అదే ప్లాట్‌లోని మిగిలిన స్థలం, పడమర: ప్లాట్ నెం. 20. పార్టీషన్ డీడ్ నెం. 8193/2021, సేల్ డీడ్ నెం. 2730/1993. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 21.08.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్

**పక్క రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం**

**ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం**

**ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్**

**అమరావతి,ఆగష్టు20(ఆర్ఎన్ఎ):** కూటమి ప్రభుత్వం మహిళల కోసం అందించిన స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కోక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయ మన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లోపథకం అమలు తీరును అధ్యయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వ లేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీ-మ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రికల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. ఘాట్ రోడ్ ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిన్నిస్‌రికార్డుల్లో ఆవిష్కరణ ఆంధ్ర

**అమరావతి,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ):** ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర' కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యధిక మంది పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామి కవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ కుటు-ంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసే దిశగా కృషి చేస్తామని చంద్రబాబు, లోకేశ్, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

## విద్యాశాఖకు అదనంగా నిధులు మంజూరు

**అమరావతి,ఆగష్టు20(ఆర్ఎన్ఎ):** విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా కేంద్రం నుంచి రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని వివిధ విభాగాలకు అదనంగా నిధులు మంజూరయ్యాయి. ఈ విద్యా సంవత్సరం సమగ్ర శిక్షణకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను రాష్ట్రానికి కేంద్రం మంజూరుచేసింది. మంత్రి లోకేశ్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఐసీటీ- ల్యాబ్స్, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు-కు కేంద్రం ఈసారి రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతోపాటు- డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడానికి గతంలో 50 శాతం మాత్రమే నిధులు రాగా.. ఈ ఏడాది రూ.45 కోట్లకు గానూ 96 శాతం మేర రూ.43.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆదివాసీ విద్యార్థులకు వసతిగృహాల కోసం రూ.11 కోట్లు- మంజూరుచేసింది.

## కర్నూలు జిల్లా చిగిలిలో విషాదం

**నీటికుంటలో పడి ఆరుగురు విద్యార్థుల దుర్మరణం**

కర్నూలు,ఆగష్టు20(ఆర్ఎన్ఎ): ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో విషాదం చోటు-చేసుకుంది. నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారంతా ఐదవ తరగతి చెందిన విద్యార్థులే. ఈత కోసం వెళ్లిన విద్యార్థులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. చిగలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు స్కూల్ ముగిసిన అనంతరం.. గ్రామ శివారులోని నీటి కుంటలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లారు. అయితే, ఇటీ-వల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో కుంటలో ఈతకు దిగిన విద్యార్థుల్లో ఆరుగురు చెరువులో మృత్యువాత పడ్డారు. మరో విద్యార్థి గ్రామస్థులకు ప్రమాదం గురించి సమాచారం ఇచ్చాడు. ఆరుగురు చిన్నారులు మృతి చెందడంతో చిగలిలో విషాదం నెలకొంది.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర

## మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్

**న్యూఢిల్లీ,(నినాదం):** మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేసూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పిం చిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాధ్ సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్ఎస్ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్ఎస్ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్ఎస్ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమం లో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్ఎస్ఎస్ బలంగా తనముద్ర వేసిందని అను కోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన, నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అల వాటు



చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయ త్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివా ర్యంగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాలంటే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్ఎస్ఎస్ మెల్లగా రంగంలోకి దిగిందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్ఎస్ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అనేనట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ అద్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల అద్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకురాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావడంతో కోయంబ త్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందున్న దన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోడీ తన ప్రసంగంలో ఆర్ఎస్ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్ఎస్ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్ఎస్ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# పేదలపక్షపాతి...

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనా యుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం. ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది. ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయ వాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయ వాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సి ల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.


ఎడిటోరియల్

# ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

## అవసరమైతే నియంత్రణ విధించండి

### అమిత్ షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి

**న్యూఢిల్లీ,ఆగస్ట్20(నినాదం):** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈసందర్భం గా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు- వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీ-వల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు




తెచ్చుకుంటు-న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.



# ఢిల్లీలో అనూహ్య ఘటన

### సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి

### సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు


### దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

**న్యూఢిల్లీ,ఆగస్ట్20(నినాదం):** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్య మంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దుర దృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రా యాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# అసమాన సంగీత దర్శకులు ఆది నారాయణ రావు

భారతీయ సంప్రదాయ సంగీతాన్ని సినిమా శైలికి మార్చిన గొప్ప సంగీత విద్వాంసులు ఆదినారాయణ రావు. తన సంగీతంతో అనేక పాటలకు ప్రాణం పోశారు. సరైన టెక్నాలజీ లేని రోజుల్లో ఆయన స్వరపరచిన పాటలు నేటి పాటలకు ఏవిధంగానూ తీసి పోకుండా వున్నాయి. అటు సంగీత ప్రియులను, ఇటు సామాన్యులను, తన సంగీతంతో మంత్రముగ్ధుల్ని చేసిన సంగీత మాంత్రికులు ఆయన. దశాబ్దాల కాల గమనంలో తెలుగు వారి నోళ్లలో ఆయన స్వర పరిచిన పాటలు వేల నోళ్ళలో నానుతోనే ఉన్నాయి.

పెనుపాత్రుని ఆదినారాయణ రావు (ఆగష్టు 21, 1914 - జనవరి 25, 1991) తెలుగు సినిమా సంగీత దర్శకులు, నిర్మాత. సినీ సంగీత సామ్రాజ్ఞిగా ఒకనాడు తెలుగు చిత్రసీమకు ఏలిన... ఆయన సతీమణి, నటి అంజలీదేవి పేరుతో స్థాపించిన అంజలీ పిక్చర్స్ అధినేత ఆది నారాయణ రావు. ఆయన ఆగష్టు 21, 1914 సంవత్సరంలో విజయవాడలో కృష్ణాష్టమి రోజున జన్మించారు. బాల్యం లోనే శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి వారి 'సావిత్రి' నాటకంలో నారదుని పాత్ర పోషించారు. విజయ నగరం జిల్లా సాలూరుకు చెందిన 'పెద గురువు' అనే పట్రాయని నరసింహశాస్త్రి వద్ద గాత్రం, హార్మోనియం వాయిద్యాలలో శిక్షణ పొందారు. తరువాత కాకినాడ మెక్లారిన్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్ చదివారు. అప్పుడు అమెచ్యూర్ అసోసియేషన్, బర్మాషెల్ అసోసియేషన్ సంస్థలకు రచన, సంగీత బాధ్యతలు వహించే వారు. ఆ తరువాత సి.పుల్లయ్య దర్శకత్వం వహించిన గొల్లభామ చిత్రానికి గీత రచయితగా చలనచిత్ర రంగ ప్రవేశం చేశారు. 1950లో బి.ఎ.సుబ్బారావు



నిర్మించిన పల్లెటూరి పిల్ల చిత్రానికి మొదటిసారిగా సంగీత దర్శకత్వం వహించారు. అర్థాంగి అంజలీదేవి పేరుతో 1953లో అంజలీ పిక్చర్స్ స్థాపించారు. అంజలీదేవి తన భర్త ఆదినారాయణ రావుతో కలసి సొంత నిర్మాణ సంస్థ 'అంజలీ పిక్చర్స్'ను స్థాపించి తెలుగు, తమిళం, హిందీ భాషలలో దాదాపు 28 సినిమాలను నిర్మించారు. అనార్కలి, చండీప్రియ, సువర్ణ సుందరి, స్వర్ణ మంజరి, మహాకవి క్షేత్రయ్య, భక్త తుకారాం వంటి సంగీత ప్రధాన చిత్రాలను నిర్మించారు. 1955లో నిర్మించిన అనార్కలి చిత్రం వీరిని ఉత్తమ నిర్మాతల కోవలోకి చేర్చింది. ఇందులోని 'రాజశేఖరా నీపై మోజు తీరలేదురా' అనే మధుర గీతం ఆయన సంగీత స్వర విన్యాసానికి ఒక మచ్చుతునక. 1957లో రూపొందించిన సువర్ణ సుందరి తెలుగు, తమిళ, హిందీ భాషలలో స్వర్ణోత్సవాలు జరుపుకున్న సంగీత సంగీత నిధి. సతీ సక్కుబాయి ఆయన కీర్తి కిరీటాన మరో కలికితురాయి. చండీప్రియ (1980), కన్నవారిల్లు (1978), మహాకవి క్షేత్రయ్య (1976) - నిర్మాత కూడా, అల్లూరి సీతా రామరాజు (1974), భక్త తుకారాం (1973), పెద్ద కొడుకు (1972), మోసగాళ్ళకు మోసగాడు (1971), అగ్ని పరీక్ష (1970), అమ్మ కోసం (1970) - నిర్మాత కూడా, సతీ సక్కుబాయి (1965), స్వర్ణ మంజరి (1962) - నిర్మాత కూడా, ఋణాను బంధం (1960), సువర్ణ సుందరి (1957) - నిర్మాత, రచయిత కూడా, అనార్కలి (1955), అన్నదాత (1954), పరదేశి (1953) - నిర్మాత కూడా, మాయల మారి (1951), పల్లెటూరి పిల్ల (1950), గొల్లభామ (1947) తదితర తెలుగు, తమిళ సినిమాలకు సంగీతం కూర్చారు. ఆయన 1991 సంవత్సరంలో జనవరి 25 న పరమ పదించారు. తెలుగు సంగీత ప్రియుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు

## రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తింపు



**న్యూఢిల్లీ,ఆగస్ట్20(నినాదం):** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జీ భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు ఢిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి ఢిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, ఢిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేసినట్లు- ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను భాజపా సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

# నామమాత్రాలైన వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు

## నేషనల్ సీనియర్ సిటిజన్స్ డే

కన్నవారు, తాము పెంచి పెద్ద చేసిన తమ వారు, బంధు బాంధవులు, కడదాక తమకు వెన్నంటి ఉంటారని అనుకుని, అశక్తత ఆవహించిన ముదిమి వయసులో, అందరూ వదిలి వేస్తుండగా, ఒంటరితనం భరించడం భయంకరమైన వేళ... విధి వంచితులైన ఎందరో వయోవృద్ధులు, పడుతున్న బాధలు వర్ణనాతీతం. వయో వృద్ధుల సంక్షేమార్థం చేసిన చట్టాలు, వాటి అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, కాగితాలకే పరిమితమై, ఆచరణకు నోచుకోలేక మృగ్యాలే అవుతున్నాయి. భారత దేశంలో ప్రస్తుతము 15కోట్లమంది వృద్ధులున్నారు. 2050 నాటికి వీరి సంఖ్య 32.3కోట్లకు చేరుతుందని అంచనా. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వృద్ధుల సంఖ్య అప్పటికి రెండున్నర కోట్లు దాటే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వయోవృద్ధులు ఉండగా, వీరిలో 10 శాతంకు మించకుండా ఆర్థికంగా, ఆరోగ్యంగా, తమ తమ పిల్లల, బంధువుల వద్ద ఉంటుండగా, మరికొందరు తమ పిల్లలే చేర్పించిన అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలలో తమ దుస్థితిని తామే తిట్టు కుంటూ, కాలం వెళ్లదీస్తున్నారు. ఆకలితో అలమటిస్తూ, అనారోగ్యాలకు బలి అవుతూ, నిరాదరణ నీడలో మగ్గుతూ, ఎందరో తమ దుస్థితికి ఆవేదన చెందుతుండటం హృదయ విదారకమై, గుండెలను పిండి వేస్తున్న సచిత్రం సర్వత్రా సాక్షాత్కార మిస్తున్నది. దేశంలో నెలకొన్న పరిస్థితుల వల్ల సామాన్యులకు నానాటికీ బతుకు భారము అవుతున్న రోజులివి. అదేక్రమములో వృద్ధుల పట్ల నిరాదరణ కూడా అంతకంతకు ఎక్కువైపోతోంది. దేశాన్ని పాలిస్తోంది ప్రధానంగా వృద్ధనేతలే అయినప్పటికీ వయోవృద్ధుల సమస్యలకు పరిష్కారం కనబడక పోవడము అసలైన విషాదం. దేశంలోని ప్రతి అయిదుగురి వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేదింపులకు గురవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులే వృద్ధుల పాలిట శత్రువులుగా మారుతున్నారు. దూషణలకు పాల్పడటమే కాకుండా కొందరు శారీరక హింసకూ పాల్పడు తుండటం పతనమవుతున్న మానవతా విలువలకు



నిదర్శనం. వాస్తవానికి వృద్ధులు జాతి సంపద! వారి అనుభవాలు ముందు తరాలకు అమూల్యమైన పాఠాలు. అందుకే పాశ్చాత్య దేశాలు వృద్ధుల సంరక్షణకు దీటైన చట్టాలు రూపొందించాయి. బతికినంత కాలం వృద్ధులను కుటుంబ సభ్యులు ఆదరణతో చూసుకునే విధంగా పటిష్ఠ నిబంధనలు చట్టంలో పొందు పరచారు. అనేక దేశాలు చట్టాలు చేసిన 50 ఏళ్ళ తర్వాత, "తల్లిదండ్రుల, వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007" మన దేశంలో రూపొదించ బడ్డది. ఐతే దీని గురించి ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించక పోవడం, సదరు చట్టంపై చాలా మందికి అవగాహన లేకపోవడం, సర్వత్రా కనిపిస్తున్నది. ఫలితంగా ఆ చట్టం నిరుపయోగం అవుతున్నది. సంరక్షణ, భద్రత కల్పించాల్సిన వయోవృద్ధులను, సీనియర్ సిటిజన్లను కుమారులు, కూతురులు విడిచిపెట్టి, పరిత్యాగం చేసే విధంగా, బుద్ధిపూర్వకంగా వ్యవహరించినా, చట్ట ప్రకారం శిక్షార్హమే. శిక్షాకాలం ఒక టర్మ్‌కు, మూడు మాసాల జైలు శిక్ష లేదా అపరాధ రుసుము, గరిష్టంగా ఐదు వేల రూపాయలు, రెండింటిని విధించవచ్చు. జిల్లాస్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్ కు జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్. డీ. ఓ. నిర్వహణ అధికారులుగా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని, సీనియర్ సిటిజన్లకు వేరుగా క్యూ పద్ధతి ప్రవేశపెట్టాలని, దీర్ఘకాలిక, అంతిమ పునర్వికాసం లేని రోగాల చికిత్సల సదుపాయాలు, ప్రభుత్వమే కల్పించాలని, 2007 సంక్షేమ చట్టం నిర్దేశిస్తున్నా, అమలుకు నోచుకోక పోవడం శోచనీయం. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం జారీచేసిన వృద్ధుల సీనియర్ సిటిజన్ సంక్షేమ చట్టం పై, సదవగాహన కల్పించడానికి సదస్సులు ఏర్పాటు, ప్రతి జిల్లాలో ఒక వృద్ధాశ్రమం, సీనియర్ సిటిజన్ "డే కేర్" సెంటర్ల నిర్వహణ, ప్రతి మండలంలో వీరి రక్షణ, వైద్య సహాయం కోసం వైద్యశాల, బాధ్యతను ప్రభుత్వం పూర్తిగా మరిచింది. వయోవృద్ధుల సంక్షేమానికి ఒక డైరెక్టరేటును ఏర్పరచి తగిన నిధులను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. జిల్లాలలో సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ లను నెలకొల్పాలి. తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ మరియు సంక్షేమ నియమావళి చట్టం 2011 నిబంధనల మేరకు, జిల్లా కేంద్రాలలో అప్పిలేట్ ట్రిబ్యునళ్ళు, డివిజన్ కేంద్రాలలో ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేసి బాధితుల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలి. ఇతర రాష్ట్రాలలో రవాణా సంస్థల బస్సులలో, 30 శాతం రాయితీ ఉండగా, తెలంగాణలో ఇప్పటివరకు లేదు. ఇంటి పన్నులో 30% రాయితీ ఆదాయపు పన్ను పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి. కళ్ళజోళ్ళు, వినికిడి తదితర పరికరాలు, వీల్ చైర్స్, వాకింగ్ సాధనాలు అందించాలి. వీరి రక్షణ చర్యలు గైకొనాలి. దేవాలయాలలో ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించాలి.

### "సమస్యల పరిష్కారానికి స్వచ్ఛంద సంఘాలు"

జగిత్యాల జిల్లాలో 80 వేల మంది వయో వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి, సౌకర్యాల కల్పనకు, "ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్" ఏర్పాటయింది. విద్యాధికులు, అనుభవైక వైద్యులైన, ఉద్యోగ సంఘాల సీనియర్ నేత హరి అశోక్ కుమార్ అధ్యక్షతన అసోసియేషన్ సమర్థ వంతంగా నిర్వహించ బడుతున్నది.

-రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494



# పిల్లలకు వృద్ధులకు డెంగ్యూ ప్రమాదం

## ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..!

వర్షాకాలం చల్లటి వాతావరణం మనకు ఆనందాన్ని ఇస్తుంది. కానీ వర్షంతో పాటు కొన్ని ప్రమాదకరమైన రోగాలు కూడా వస్తాయి. ముఖ్యంగా నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు బాగా పెరుగుతాయి.వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. ముఖ్యంగా డెంగ్యూ జ్వరం ఇప్పుడు చాలా మందిని ఇబ్బంది పెడుతోంది. అందుకే దీని లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తప్పనిసరిగా తెలుసుకోవాలి.

డెంగ్యూ జ్వరం అంటే ఏంటి..?

డెంగ్యూ అనేది %ూవఽవం ఖవస్త్రఎజూ్‌అ% అనే దోమ కాటు వల్ల వచ్చే వైరల్ ఫీవర్. ఇది ఒక మనిషి నుంచి ఇంకో మనిషికి నేరుగా వ్యాపించదు. కేవలం దోమ కాటు ద్వారా మాత్రమే వస్తుంది. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే చోట దోమలు ఎక్కువ కాబట్టి డెంగ్యూ వ్యాప్తికి ఇది ప్రధాన కారణం.

డెంగ్యూ ప్రధాన లక్షణాలు

డెంగ్యూ లక్షణాలు సాధారణ జ్వరాల లాగే ఉంటాయి. కానీ కొన్ని ప్రత్యేకమైన లక్షణాలను బట్టి దాన్ని గుర్తించవచ్చు

హై ఫీవర్.. ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. ఇది 2 నుంచి 7 రోజులు ఉంటుంది.

తీవ్రమైన తలనొప్పి.. ముఖ్యంగా కళ్ల వెనుక భాగంలో విపరీతమైన నొప్పి ఉంటుంది.

**బాడీ పెయిన్స్..** కీళ్లు, కండరాల నొప్పి చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే డెంగ్యూని బ్రేక్ బోన్ ఫీవర్ అని కూడా అంటారు.

వాంతులు.. తల తిరగడం, వాంతులు అవుతాయి. వీటి వల్ల డీహైడ్రేషన్ రావచ్చు.

**శరీర బలహీనత..** బాడీ వీక్ నెస్, అలసట ఉంటుంది. కొన్ని సార్లు చర్మంపై ఎర్రని దద్దుర్లు కూడా వస్తాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే సొంతంగా మందులు వాడటం చాలా ప్రమాదకరం. వెంటనే డాక్టర్ ను కలిసి బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం తప్పనిసరి. అలాగే ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూను నివారించవచ్చు.

ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోండి. పాత టైర్లు, కుండీలు, బకెట్లు, కూలర్ లలో నీరు లేకుండా చూసుకోవాలి.

రాత్రి పడుకునేటప్పుడు మోస్కిటో నెట్ వాడటం, దోమల రిపెల్లెంట్లు ఉపయోగించడం మంచిది.


ఈ కాలంలో ఇమ్యూనిటీ పెంచుకునే ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ ఉండే ఆహారం తినాలి. మరిగించిన నీళ్లు, హెర్బల్ కషాయాలు, పండ్ల రసాలు తాగాలి. ఇవి డీహైడ్రేషన్‌ను నివారిస్తాయి.

పిల్లలు, వృద్ధులు, షుగర్, బీపీ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

**డెంగ్యూ గురించి అపోహలు**

చాలా మంది డెంగ్యూ ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని అనుకుంటారు. అది తప్పు. ఇది కేవలం దోమ కాటు ద్వారానే వస్తుంది. అలాగే యాంటీబయోటిక్స్‌తో డెంగ్యూ నయమవుతుందని భావించడం కూడా పొరపాటే. డెంగ్యూకు ప్రత్యేక యాంటీబయోటిక్ ట్రీట్‌మెంట్ ఉండదు. డాక్టర్ సలహా ప్రకారం విశ్రాంతి తీసుకుని సరైన చికిత్స చేయించుకుంటేనే ఉపశమనం లభిస్తుంది.వర్షాకాలం ఎంత అందంగా ఉన్నా.. మనం అప్రమత్తంగా ఉండాలి. లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ ని కలవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

## వావ్.. వెనక్కి నడిస్తే ఇన్ని లాభాలా..? తెలిస్తే అవాక్కే..




ఆరోగ్యంగా ఉండటానికి రోజూ నడవడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. కానీ నేటి కాలంలో ప్రజలు ఫిట్‌గా ఉండటానికి అనేక పద్ధతులను అవలంబిస్తున్నారు.కొందరు రోజుకు 10 వేల అడుగులు నడవాలని, వేగంగా నడవడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని అంటున్నారు. అదే సమయంలో వెనుకకు నడవడం అనే ఇప్పుడిప్పుడే ట్రెండ్‌గా మారుతోంది.సాధారణ నడక లాగానే రివర్స్ వాకింగ్ కూడా మనకు అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. వెనుకకు నడవడం కాళ్ళ కండరాలలో బలాన్ని పెంచుతుంది. వెనుకకు నడవడం వల్ల సమతుల్యత, శరీరంపై నియంత్రణ పెరుగుతుంది. ఇది పడిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కేలరీలను బర్న్ చేస్తుంది. బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది. దీంతో పాటు వెనుకకు నడవడం ఎముకలు, కండరాలను బలపరుస్తుంది. శక్తి స్థాయి, జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది.శారీరక ప్రయోజనాలతో పాటు రివర్స్ వాకింగ్ మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వెనుకకు నడిచేటప్పుడు మెదడు నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తుంది. ఇది ఆలోచనా నైపుణ్యాలను పెంచుతుంది. అంతేకాకుండా ఇది ఇంద్రియాలను మరింత చురుకుగా ఉంచుతుంది. దృష్టిని మెరుగుపరుస్తుంది. నిపుణుల ప్రకారం.. వెనుకకు నడవడం మానసిక స్థితిని మెరుగుపరచడంతో పాటు మంచి నిద్రకు కూడా సహాయపడుతుంది.

**ఎలా ప్రారంభించాలి?**

ముందుగా అడ్డంకులు లేని సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోండి. పార్క్, ట్రాక్ లేదా ఇంట్లో పెద్ద హాలు దీనికి అనువుగా ఉంటాయి. మీరు మొదటిసారి ప్రయత్నిస్తుంటే, మీతో పాటు ఎవరైనా ఉంటే మంచిది. ఇది పడిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెనుకకు నడిచేటప్పుడు పరధ్యానం వల్ల గాయాలయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి పూర్తిగా ఏకాగ్రతతో ఉండటం ముఖ్యం. సాధారణ నడకకు ఇది ఒక మంచి ప్రత్యామ్నాయం కానప్పటికీ, వ్యాయామ ప్రణాళికలో దీన్ని చేర్చుకోవడం వల్ల అనేక అదనపు ప్రయోజనాలను పొందవచ్చు. అయితే, ఏదైనా కొత్త వ్యాయామం ప్రారంభించే ముందు ఆరోగ్య నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది.

# కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారా..?



మన శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే అది గుండె సమస్యలు, స్ట్రోక్ లాంటి ప్రమాదకరమైన జబ్బులకు కారణమవుతుంది. దీన్ని తగ్గించుకో వడానికి మన జీవనశైలిలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసుకోవడం చాలా అవసరం.ఆ మార్పులు ఏంటో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం.

**ఆహారంలో మార్పులు**

ప్రాసెస్ చేసిన ఆహారాలు వద్దు.. ప్యాకేజ్ చేసిన ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఎక్కువ నూనెలో వేయించిన పదార్థాలు, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే ఫుడ్స్ మానుకోండి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను బాగా పెంచుతాయి.

రెడ్ మీట్ తగ్గించండి.. గొర్రె మాంసం, పంది మాంసం వంటి ఎర్ర మాంసంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని వీలైనంత వరకు తినడం తగ్గించండి.

స్వీట్లు, చక్కెర పానీయాలు దూరం పెట్టండి.. ఎక్కువ చక్కెరలు, నూనెలు ఉన్న స్వీట్లు, కేకులు, కూల్ డ్రింక్స్ లాంటివి రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. వీటిని తగ్గించడం మంచిది.

మంచి ఫైబర్, కొవ్వులు ఉన్న ఆహారం.. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, ఒలివ్ ఆయిల్ లాంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు చేర్చండి. ఇవి మంచి కొలెస్ట్రాల్ పెంచి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**జీవనశైలిలో మార్పులు**

రోజు వ్యాయామం చేయండి.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ లేదా యోగా లాంటి వ్యాయామాలు చేయడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. వ్యాయామం గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

బరువును అదుపులో ఉంచుకోండి.. అధిక బరువు కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి ఒక కారణం. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం సరైన ఆహారం, వ్యాయామం తప్పనిసరి.

**పొగతాగడం, మద్యం మానేయండి..**

సిగరెట్లు తాగడం, మద్యం సేవించడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగు తాయి. గుండె ఆరోగ్యం దెబ్బతిం టుంది. కాబట్టి వీటిని పూర్తిగా మానుకోవడం మంచిది.

ఒత్తిడిని తగ్గించుకోండి.. మానసిక ఒత్తిడి కూడా కొలెస్ట్రాల్‌ను పెంచు తుంది. మెడిటేషన్, యోగా, ప్రశాంతంగా ఉండటం లాంటి పద్ధతులు పాటించి ఒత్తిడిని తగ్గించుకోవాలి.

ఈ చిట్కాలు పాటించడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకొని గుండె సమస్యల నుంచి మనల్ని మ నం కాపాడుకోవచ్చు. ఏదైనా అను మానం ఉంటే వైద్యుడిని సంప్రదిం చడం మంచిది.

## యూరిక్ యాసిడ్ ఎక్కువైతే గుండెపోటు వస్తుందా..?

శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా దీని వల్ల రక్తపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇది మన కీళ్ళలో చేరి గౌట్, మూత్రపిండాల్లో రాళ్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఈ ప్రమాదాల గురించి.. అలాగే యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కనిపించే లక్షణాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**యూరిక్ యాసిడ్ పెరిగితే ఏం జరుగుతుంది..?**

యూరిక్ యాసిడ్ అనేది శరీరం ప్యూరిన్ లను విచ్ఛిన్నం చేసినప్పుడు ఏర్పడే ఒక వ్యర్థ పదార్థం. సాధారణంగా ఇది మూత్రం ద్వారా శరీరం నుండి బయటకు పోతుంది. కానీ దీని ఉత్పత్తి పెరిగినప్పుడు లేదా శరీరం దాన్ని సరిగ్గా బయటకు పంపలేనప్పుడు అది రక్తంలో పేరుకుపోతుంది.

**కీళ్లలో నొప్పి..** రక్తంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు అది సూదులలాంటి చిన్న స్ఫటికాలుగా మారి కీళ్లలో పేరుకుపోతుంది. దీని వల్ల తీవ్రమైన నొప్పి, వాపు వస్తుంది. ఈ పరిస్థితిని గౌట్ అంటారు. ముఖ్యంగా కాలి బొటన వేలులో నొప్పి, వాపు ఎక్కువగా కనిపిస్తాయి. కాలక్రమేణా ఈ స్ఫటికాలు కీళ్లను శాశ్వతంగా దెబ్బతీస్తాయి.




### ఎయిర్‌టెల్, జియోకు

## బీఎస్ఎన్ఎల్ ఝలక్..

### -అతితక్కువ ధరతో అదిరిపోయే ప్లాన్.. 336 రోజుల పాటు




బీఎస్ఎన్ఎల్.. కొత్త కొత్త ప్లాన్స్‌తో కస్టమర్లను ఆకట్టుకునే పనిలో పడింది. ఓ వైపు ఎయిర్‌టెల్, జియో ధరల పెంపుతో చాలా మంది బీఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారు.ఇప్పటికే బ్రాడ్ బ్యాండ్ వినియోగదారులకు ఒక నెల పాటు నెట్ ఫ్రీ స్కీమ్ తీసుకరావడంతో పాటు ఫ్రీడమ్ ఆఫర్ పేరుతో రూపాయికే మొబైల్ రీఛార్జ్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ క్రమంలో మరో సరికొత్త ఆఫర్‌ను తెచ్చింది బీఎస్ఎన్ఎల్. ప్రతి నెల రీఛార్జ్ కాకుండా ఏడాది పాటు ఒకేసారి తక్కువ ధరలో రీఛార్జ్ కావాలనుకునేవారికి ఇది బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. బీఎస్ఎన్ఎల్ 336 రోజుల చెల్లుబాటుతో చౌకైన రీఛార్జ్ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. నెట్ తక్కువగా వినియోగించే వారికి ఈ అద్భుతమైన ప్లాన్ కరెక్ట్‌గా సరిపోతుంది. ఈ ప్లాన్ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

బీఎస్ఎన్ఎల్ 1499 ప్లాన్ వివరాలు

రూ. 1499 రీఛార్జ్ ప్లాన్‌తో కంపెనీ 24జీబీ హై స్పీడ్ డేటా ప్రయోజనాన్ని అందిస్తోంది. డేటాతో పాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్ ప్రయోజనాన్ని అందిస్తుంది. డేటా పూర్తిగా అయిపోయాక నెట్ స్పీడ్ 40%కి తగ్గుతుంది. అయితే ఈ ప్లాన్‌లో ఎటువంటి ఓటీటీ సహా ఇతర ప్రయోజనాలు ఉండవు.

ప్లాన్ ఎందుకు ప్రత్యేకమైనది?

ఈ ప్లాన్ ముఖ్యంగా ఆఫీసులో ఇంట్లో వై-ఫై ఎక్కువగా ఉపయోగించే వారికి, మొబైల్ డేటా అవసరం తక్కువగా ఉన్న వారికి ఇది బెస్ట్ ఆప్షన్. నెలకు కేవలం రూ.130 కంటే తక్కువ ఖర్చుతో మీరు నిరంతర కాలింగ్, మెసేజింగ్ సేవలను పొందవచ్చు.

జియో, ఎయిర్‌టెల్ సంగతేంటి?

ప్రస్తుతం రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వద్ద స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల కోసం 336 రోజుల చెల్లుబాటుతో కూడిన ఇంత తక్కువ ధర ప్లాన్ అందుబాటులో లేదు. జియో కేవలం తన జియోఫోన్ వినియోగదారులకు మాత్రమే ఇలాంటి ప్లాన్‌ను అందిస్తోంది. కాబట్టి ధర, చెల్లుబాటు విషయంలో ఈప్లాన్‌కు ప్రస్తుతానికి మార్కెట్లో తిరుగులేదు.

## రైల్వే ట్రాక్‌పై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

భారతీయ రైల్వేలు దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రైళ్లను నడుపుతున్నాయి. వీటిలో ప్యాసింజర్ రైళ్లు, సరుకు రవాణా రైళ్లు కూడా ఉన్నాయి. ఛార్జీలు తక్కువగా ఉండటం కారణంగా సామాన్యులు సైతం రైలు ప్రయాణాన్ని ఇష్టపడుతుంటారు. సౌకర్యవంతమైన సీట్ల నుండి సౌకర్యాలు, టాయిలెట్ సౌకర్యాల వరకు ప్రయాణికుల ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుంది.అదే సమయంలో భారతీయ రైల్వేలు కూడా ప్రతిరోజూ తన ప్రయాణికుల కోసం కొత్త ట్రాక్‌లను వేస్తాయి. కొత్త, అద్భుతమైన వంతెనలను నిర్మించడం ద్వారా రికార్డులు సృష్టిస్తాయి. ఈ క్రమంలో ట్రాక్‌ల మధ్య సౌర ఫలకాలను ఏర్పాటు చేసిన మరో అద్భుతమైన పనిని భారతీయ రైల్వేలు ప్రారంభించాయి.

**సౌర ఫలకాలను ఎక్కడ ఏర్పాటు చేస్తారు?:**

భారతీయ రైల్వేలు రైల్వే ట్రాక్ మధ్యలో సౌర ఫలకాలను ఏర్పాటు చేశాయి. బనారస్ రైల్ ఇంజిన్ ఫ్యాక్టరీ దీనిని ప్రారంభించింది. ఈ 70 మీటర్ల పొడవైన రైలు ట్రాక్‌పై 28 సౌర ఫలకాలను ఏర్పాటు చేశారు. వాటిలో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇవి తొలగించగల సౌర ఫలకాలు. అంటే ఈ సౌర ఫలకాలను అనుకున్నప్పుడు తొలగించుకోవచ్చు. ఈ ప్యానెల్‌ల నుండి విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

**ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది?:**

వారణాసి రైల్ ఇంజిన్ ఫ్యాక్టరీలోని 70 మీటర్ల రైల్వే ట్రాక్ వెంబడి భారత రైల్వేలు ఏర్పాటు చేసిన 28 సోలార్ ప్యానెల్స్ గురించి రైల్వే బోర్డు సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. ఈ ప్యానెళ్లు 15 కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయని, దీనిని ఇంజిన్‌ను నడపడానికి, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చని తెలిపారు.

### 1200 కి.మీ రేంజ్..

## రూ. 1.54 లక్షల భారీ డిస్కౌంట్

### ఈ హైబ్రిడ్ కారు చూస్తే కొనకుండా ఉండలేరు




భారత ఆటోమొబైల్ రంగం అంచలంచలుగా అభివృద్ధి చెందుతోంది. అలాగే ఈ ఆటోమొబైల్ మార్కెట్‌లో హైబ్రిడ్ కార్లకు రోజురోజుకూ డిమాండ్ పెరిగిపోతోంది. దానికి కారణాలు లేకపోలేదు.రోజురోజుకూ పెరిగిపోతోన్న పెట్రోల్, డీజిల్ ధరలు.. అలాగే పొల్యూషన్.. ఈ రెండింటి వల్ల చాలామంది హైబ్రిడ్ మోడళ్ల వైపే మొగ్గుచూపుతున్నారు. ఇక మీరూ హైబ్రిడ్ మోడల్ కోసం చూస్తుంటే.. కొనుగోలు చేసి ఓ లాంగ్ డ్రైవ్ పోదాం అనుకుంటే.. లేట్ ఎందుకు మీకోసం ఓ ఎగ్జాంపుల్ తీసుకోచ్చేశాం. ప్రముఖ కార్ల కంపెనీ మారుతీ సుజుకి.. లగ్జరీ, ప్రీమియం మోడల్‌లో గ్రాండ్ విటారా కార్‌ని లాంచ్ చేసింది. మారుతి సుజుకి నుంచి వచ్చిన ఈ హైబ్రిడ్ మోడల్ ప్రస్తుతం మార్కెట్‌లో హాట్ టాపిక్. జూలై 2025లో ఈ కారు కొనుగోలు చేసేవారికి రూ. 1.85 లక్షల డిస్కౌంట్ ఇవ్వగా.. ఇప్పుడు ఆఉగుస్ట్‌లో ఈ కారుపై రూ. 1.54 లక్షల వరకు డిస్కౌంట్ ప్రకటించింది కంపెనీ. ఈ డిస్కౌంట్ అన్ని వేరియంట్లపై అందుబాటులో ఉంది.

ఆల్ వీల్ డ్రైవ్‌పై డిస్కౌంట్..

మారుతి గ్రాండ్ విటారా హైబ్రిడ్ సిగ్మా, డెల్టా, జీటా, ఆల్ఫా వేరియంట్‌లతో పాటు ఆల్ వీల్ డ్రైవ్ వేరియంట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది మారుతీ సంస్థ. ఈ ధర రూ. 11.42 లక్షల నుంచి రూ. 20.68 లక్షల వరకు ఉంటుంది. ఈ కారు ఫుల్ ట్యాంక్ మీద 1200 కిమీల రేంజ్ ఇస్తుంది.

మారుతి గ్రాండ్ విటారా హైబ్రిడ్ ఇంజిన్..

మారుతి, టయోటా సంయుక్తంగా హైరైడర్, గ్రాండ్ విటారాలను తయారు చేశాయి. హైరైడర్ లాగానే, గ్రాండ్ విటారాలో మైల్డ్ హైబ్రిడ్ ఇంజిన్ ఉంది. ఇది 1462 15తో వస్తోంది. ఇది 6,000 వద్ద 100 శక్తిని, 4400 వద్ద 135 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది మైల్డ్ హైబ్రిడ్ వ్యవస్థను కూడా కలిగి ఉంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ లేదా 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో జతచేయబడింది. కారు మైలేజ్ గురించి మాట్లాడుతూ, బలమైన హైబ్రిడ్ మైలేజీని అందిస్తుంది. మైల్డ్ హైబ్రిడ్ 5-స్పీడ్ మీ 21.11మైలేజీని ఇస్తుంది. అదే సమయంలో, మైల్డ్ హైబ్రిడ్ 6-స్పీడ్ మైలేజ్ 20.58.

### జియో వినియోగదారులకు షాక్

#### -రోజు 1జీబీ డేటా, కాలింగ్ ప్లాన్ నిలిపివేత!




గత సంవత్సరం జూలైలో, జియో, ఎయిర్‌టెల్‌తో సహా అన్ని ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లు తమ రీఛార్జ్ ప్లాన్ ధరలను పెంచినప్పుడు భారతీయ మొబైల్ వినియోగదారులు షాక్ అయ్యారు.ఈ సంవత్సరం ఇలాంటి ధరల పెరుగుదల కనిపించనప్పటికీ, ఆపరేటర్లు కొన్ని ప్లాన్ ప్రయోజనాలను సర్దుబాటు చేస్తున్నారు. అయితే ఇటీవల భారతదేశపు అతిపెద్ద టెలికాం ఆపరేటర్ జియో దాని ఆఫర్ల నుండి రోజుకు 1+ప్లాన్‌లను తొలగించింది.కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఇకపై రోజుకు 1%+డేటాను అందించే రీఛార్జ్ ప్లాన్ లేదు. ఇప్పుడు నిలిపివేసిన ఈ ప్లాన్ 28 రోజుల పాటు 1%+ డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 100 లను అందించింది. జియో ఇప్పుడు రోజుకు 1.5%+ప్లాన్‌లను అందిస్తుంది.ఇప్పుడు జియో రోజువారీ డేటా ప్లాన్‌లు 28 రోజుల సర్వీస్‌కు రూ.299 నుండి ప్రారంభమవుతాయి. అంటే గతంలో రూ.249 ప్లాన్‌కు సభ్యత్వం పొందిన వినియోగదారులు అదనంగా రూ.50 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ధరకు వారు రోజుకు 1.5%+ డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 100 లు పొందుతారు. జియో ఇప్పటికీ తన విలువ రీఛార్జ్ ప్లాన్‌ను రూ.189కే అందిస్తోంది. ఇది అపరిమిత కాలింగ్, మొత్తం 2%+ డేటా, 300 లను 28 రోజుల పాటు అందిస్తుంది.జియో రోజుకు 1%+ డేటాను అందించే ప్రీపెయిడ్ ప్లాన్‌లను తిరిగి ప్రవేశపెడుతుందా లేదా అనేది ఖచ్చితంగా తెలియదు. అయితే, టెలికామ్‌టాక్ నివేదిక ప్రకారం.. కంపెనీ ప్లాన్‌ల గురించి తెలిసిన ఒక మూలం జియోలో ఇప్పటికీ ఈ ఎంపిక అందుబాటులో ఉంటుందని, అయితే ఇది దుకాణాలు లేదా రిటైలర్ల ద్వారా మాత్రమే రీఛార్జ్ చేసుకుంటేనే సాధ్యమవుతుందని పేర్కొంది.ఈ మార్చు 2025 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో జియో సగటు వినియోగదారు ఆదాయం ను పెంచుతుందని భావిస్తున్నారు. కొత్త సెటప్‌తో కస్టమర్లు తమ ప్లాన్‌లను తరచుగా రీఛార్జ్ చేసుకునే అవకాశం ఉంది. లేదా ఖరీదైన ప్యాకేజీలను ఎంచుకునే అవకాశం ఉంది. ఇది కంపెనీ మొత్తం ఆదాయాలలో పెరుగుదలకు దారితీస్తుంది.

# ఎక్స్-షోరూమ్ - ఆన్-రోడ్ ధర మధ్య తేడా ఏమిటి?

### ఇంత వ్యత్యాసం ఎందుకు?

మీరు కారు కొనబోతున్నట్లయితే మీరు రెండు విషయాల గురించి విని ఉంటారు. ఒకటి కారు ఎక్స్-షోరూమ్ ధర, మరొకటి కారు ఆన్-రోడ్ ధర. కానీ రెండింటి మధ్య తేడా ఉంటుంది.ఎక్స్-షోరూమ్ ధర, ఆన్-రోడ్ ధర మధ్య గణనీయమైన వ్యత్యాసం ఉంది.

**ఎక్స్-షోరూమ్ ధర ఎంత?**

కారు ఉన్నవారికి దీని గురించి తెలుసు. కానీ కారు లేనివారికి తెలియదు. కొందరు కారు లేకున్న దీని గురించి తెలిసే ఉంటుంది. ఒక కంపెనీ తన కొత్త కారును ప్రారంభించినప్పుడు అది కారు ఎక్స్-షోరూమ్ ధరను నిర్ణయిస్తుంది. ఇది కారు అసలు ధర కాదు. ఎక్స్-షోరూమ్ ధర అంటే కారుకు సంబంధించిన ఇతర ఖర్చులను కలిగి ఉన్న ధర. ఇది కారు ధర మాత్రమే అని చెప్పవచ్చు. కానీ ఇతర అవసరమైన ఖర్చులను ఎక్స్-షోరూమ్ ధరకు జోడించినప్పుడు ఆన్-రోడ్ ధర ఏర్పడుతుంది.

**ఆన్-రోడ్ ధర ఎంత?**

రోడ్డు పన్ను, బీమా మొదలైన ఇతర అవసరమైన ఖర్చులను కారు ఎక్స్-షోరూమ్ ధరకు జోడించినప్పుడు దానిని ఆన్-రోడ్ ధర అంటారు. ఇందులో రోడ్డు పన్ను, బీమా, కారు ఉపకరణాల ధర ఉంటాయి. కస్టమర్ చేసిన పూర్తి, చివరి చెల్లింపును ఆన్-రోడ్ ధర అని చెప్పవచ్చు.



రెండింటి మధ్య ఎంత తేడా ఉంది?

మీరు అత్యధికంగా అమ్ముడవుతున్న కార్లలో ఒకటైన మారుతి సుజుకి స్విఫ్ట్ కొనడానికి వెళ్లి దాని బేస్ మోడల్‌ని డల్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 6,49,000. ఇందులో మీరు రోడ్డు పన్నుగా రూ. 60,510, బీమా కోసం రూ. 31,200 చెల్లించాలి. దీనితో పాటు కారు ఎక్స్‌ట్రా ఫిటింగ్ సహా ఇతర చిన్న ఖర్చులకు మీరు కొంచెం ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, మీరు కొనాలనుకుంటున్న వస్తువుల ధరను ఉపకరణాలు కవర్ చేస్తాయి. దీని తర్వాత మీరు కారుకు పూర్తి, తుది చెల్లింపును రూ. 7,41,510 చెల్లించాలి. ఇది కారు ఆన్-రోడ్ ధర. ఈ ధరను ఉదాహరణగా పేర్కొన్నాము. ప్రతి కారు ఆన్-రోడ్ ధర రాష్ట్రం, నగరాన్ని బట్టి మారవచ్చు. మీరు మీ రాష్ట్రం, నగరానికి ఆన్-రోడ్ ధరను తనిఖీ చేయాలి.

ఇది కూడా : ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటంటే 1.2 లీటర్ల కంటే తక్కువ ఇంజన్లు ఉన్న కార్ల ఎక్స్-షోరూమ్, ఆన్-రోడ్ ధరల మధ్య వ్యత్యాసం లక్ష రూపాయల కంటే తక్కువ. మరోవైపు, 1.2 లీటర్ల కంటే ఎక్కువ ఇంజన్లు ఉన్న కార్ల ఎక్స్-షోరూమ్, ఆన్-రోడ్ ధరల మధ్య వ్యత్యాసం లక్ష రూపాయల కంటే ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు



అల్వాల్, ఆగస్టు 19 (నినాదం): జాతి రత్న శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదినం వేడుకలుజాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ కాసాని వీరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ తోటల సురేందర్ ముదిరాజ్ పరివేక్షణలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ మహిళా అధ్యక్షురాలు,శ్రీమతి శారద(గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు),శ్రీమతి మాలతి పాల్గొన్నారు మల్కాజిగిరి నియోజక వర్గం నుండి,అధ్యక్షులు,ఈట లక్ష్మీ నారాయణ ముదిరాజ్ అధ్వర్యం లో ,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీశైలం ముదిరాజ్ పరివేక్షణలో మల్కాజిగిరి నియోజక వర్గం మహిళా కమిటీ సభ్యులు చేత కాసాని జ్ఞానేశ్వర్ కు గజమాలతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలోభాగ్యలక్ష్మి,సుజాత, సంగీత, సరస్వతి,తో పాటు భారి సంఖ్యలో మహిళా సోదరి మణులు పాల్గొన్నారు. కార్యక్రమంలోఅనిల్ ,చింతల సాయిబాబా, అనంత్ , సిహెచ్ శ్రీనివాస్,దుంపల చంద్రశేఖర్, బి రాజేష్,తో పాటు మల్కాజిగిరి నియోజక వర్గం లోని 9 డివిజన్ ల నుండి ముదిరాజ్ కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు అధ్యక్షుడు ఈటెల లక్ష్మీనారాయణ తెలిపారు.

## పిట్టల సత్తయ్యకు మాజీ ఎమ్మెల్యే నివాళులు



అల్వాల్. ఆగస్టు 19 (నినాదం): వినాయక్ నగర్ నగర్ డివిజన్కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల శ్రీనివాస్ తండ్రి పిట్టల సత్తయ్య భౌతిక కాయానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, గుండా నిరంజన్ ,పిట్టల నాగరాజు, మహ్మద్ యూసిఫ్ సయ్యద్ మబ్బు, ఎస్ ఆర్ ప్రసాద్, ప్రవీణ్, సంతోష్, రాందాస్,బాల్ రాజ్ యాదవ్, అగమయ్య,యాదగిరి, ఆశా, ప్రభా,అర్వరాజు, యాది, ఇస్త్రారి పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పారితోషికాలు చెల్లించాలి



అల్వాల్. ఆగస్టు 19 (నినాదం): అల్వాల్ పి. హెచ్. సి వద్ద జరిగిన ధర్నాలో ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికీ జూలై నెల పారితోషికాలు రాలేదు. నేటికీ పారితోషికాలు రాకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఉన్న అధికారులు ఆశా వర్కర్ల పారితోషికాలను ప్రతి నెల ముగింపు (30వ తేదీ) లోపు చెల్లించేవారు. కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు పారితోషికాలు గతంలో చెల్లించినట్టు సకాలంలో రావడం లేదు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. కావున జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని, భవిష్యత్తులో ఈ విధంగా ఆలస్యం జరగకుండా ప్రతి నెల ముగింపు (30వ తేదీ) లోపు చెల్లించాలని, ఆగస్టు నెల పారితోషికాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజకుమారి,సుగుణ, జ్యోతి ఎస్., పి జ్యోతి,భాగ్య,అనురాధ మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలి



నాచారం, ఆగస్టు 19 ( నినాదం) : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీలో ఏఐజి హాస్పిటల్ గ్రాన్యూల్స్ ఇండియా సంయుక్తంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ మహిళలకు సుమారు 8000 రూపాయల ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమం మరియు బిపి, షుగర్ టెస్టులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా చిగురిపాటి ప్రజ్ఞ, భవాని నగర్ కాలనీ అధ్యక్షుడు సుక్క గణేష్, నిర్మల, వెంకట్ రెడ్డి, తిరుపతి మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశుభ్రత అలవాటుగా మార్చుకోవాలి

**అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**

**తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ ఆకస్మిక తనిఖీ**

**వర్షాకాలం జాగ్రత్తలపై సూచనలు**







మేడ్చల్ మల్కాజిగిరి (ప్రతినిధి, ఆగస్టు19,(నినాదం)): విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం కీసర మండలం అంకిరెడ్డి పల్లిలో ఉప్పల్, కుత్బుల్లాపూర్ లకు నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. వంట గది, స్టోర్ ను పరిశీలించి, వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అంతేకాక పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. స్కూల్, కాలేజీ స్ట్రేంత్ ఎంత మంది విద్యార్థులున్నారని, బిల్డింగ్ అద్దె ఎంత చెల్లిస్తున్నారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలో తిరిగి విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు తెలిపారు.

మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. అనంతరం స్టోర్ లోని వంట సామాగ్రిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ప్రిన్సిపల్ రాజమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక చిత్రం వెయ్యి పదాల అర్థాన్ని తెలుపుతుంది

**చేవెళ్లలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం**

**శాస్త్రవేత్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి**

**నివాళులర్పించిన ఫోటోగ్రాఫర్లు**



చేవెళ్ల ఆగస్టు 19(నినాదం): ఒక చిత్రం వెయ్యి పదాల అర్థాన్ని తెలుపుతుందని ఫోటోగ్రఫీ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డమీద బాలరాజ్ అన్నారు. మంగళవారం చేవెళ్ళ మున్సిపల్ పరిధిలోని మంగళవారం ఆర్ఆర్ ఫిలిం స్టూడియో రాజు ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గుట్టమీది బాలు పాల్గొన్నారు. అనంతరం బాలు మాట్లాడుతూ ఆచరణాత్మక ఫోటోగ్రఫీ పద్ధతిని మొదట కనుగొన్న శాస్త్రవేత్త లూయిస్ డాగ్యురే ఫోటోగ్రఫీ చిత్రాలను తీయడాన్ని డాగ్యురే ఆగస్టు 19, 1839న, మొదటి ఫ్రెంచ్ ప్రభుత్వంలో ఆగస్టు 19ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా ప్రకటించింది.ఒక చిత్రం అనేక విషయాలను తెలుపుతుంది. ఇది అనేక భావోద్వేగాలు, భావనలను కలిగిస్తుంది.దీనిది విశ్వభాష మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే ప్రతి దృశ్యాన్ని ఫోటో రూపంలో బంధించి, విలువైన జ్ఞాపకంగా మనతో ఉంచుకోవచ్చు. వీటిని చూసినప్పుడల్లా పాత గుర్తులను నెమరువేసుకునే అవకాశం ఉంటుంది.మనకు కావాల్సిన వ్యక్తులు, ప్రకృతి అందాలు, పక్షులు - జంతువులు, కాలానికి అనుగుణంగా వచ్చే మార్పులు ఇలా ప్రతిదీ మనం చిత్తరువుగా భద్రపరచుకోవచ్చు.ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్ఫోన్ల వాడకం పెరిగాక ప్రతి సందర్భాన్ని తీపి గుర్తుగా మలుచుకునేందుకు ఫోటోలను తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలోని రాఘవేందర్, మహేష్, దేవేందర్, ప్రవీణ్, వెంకటేష్, శ్రీశైలం ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# డీప్ ఫేక్, సైబర్ భద్రతపై గీతంలో కార్యశాల





**లాంఛనంగా ప్రారంభించిన ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి**

జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 19 (నినాదం): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు: గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు' అనే అంశంపై రెండు వారాల (12 రోజుల) అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) నిర్వహిస్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్ డ్ పథకం కింద ఏర్పాటు చేసిన ఈ కార్యశాలను ఐఐటీ హైదరాబాదు ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాథమిక పరిజ్ఞానంలో భారతీయుల శక్తి, సామర్థ్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. డిజిటల్ యుగంలో ముందుకు సాగడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, పెద్ద భాషా నమూనాలు (ఎల్ఎల్ఎం) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను మనం స్వీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇప్పటికే మనం పారిశ్రామిక విప్లవం, ఆటోమేషన్ వంటి వాటిని అందిపుచ్చుకోలేకపోయామని, కానీ ఈసారి అది పునరావృతం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారంతా వినూత్న విధానాలను అవలంబించాలని ప్రోత్సహించారు. ప్రతిభను పెంపొందించుకోవాలని, బోధనతో పరిశోధనను అనుసంధానించాలని, సురక్షితమైన డిజిటల్ విధానాన్ని నిర్మించడంపై దృష్టి పెట్టాలని అధ్యాపకులకు డాక్టర్ నరహరి శాస్త్రి సూచించారు. ఇంత మంచి కార్యశాల నిర్వహణ బాధ్యతను తమపై ఉంచినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. మనం (భారతీయులు) ఎవరికీ తీసిపోమని, జ్ఞాన ఉత్పత్తి, సాంకేతిక ఆవిష్కరణలలో ముందుండి ప్రపంచాన్ని ఏలాలని ఆయన అభిలషించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని గీతంకు తీసుకొచ్చేందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అక్కలక్ష్మి తన స్వాగతోపన్యాసంలో అతిథులను ఆహ్వానించారు. ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం, గూగుల్, టెక్ మహీంద్రా, ఇతర ఐటీ సంస్థల నుంచి ప్రముఖ వక్తలు ఈ రెండు వారాల కార్యశాలలో పాల్గొంటారని తెలియజేశారు. ఆగస్టు 30 వరకు కొనసాగనున్న ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో డీప్ ఫేక్ బెదిరింపుల పెరుగుతున్న ముప్పుకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో పాల్గొనేవారికి విలువైన అంతర్దృష్టులను అందించనున్నారు.

## నవోదయలో చేరండి.. నాణ్యమైన విద్యను అభ్యసించండి

**ఈ నెల 17 వరకు ఆన్లైన్లో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోండి**

**తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్**



జవహర్నగర్, ఆగస్టు 19(నినాదం): నవోదయలో చేరండి... నాణ్యమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయలో చదువుతోపాటు విద్యార్థులు ఆటల్లో ప్రావీణ్యం సాధిస్తారని, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యాలయాలు సెంట్రల్ సిలబస్ తో విద్యనుబోధిస్తారన్నారు. నవోదయ విద్యాలయాల్లో చదువునభ్యసించిన విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో ప్రముఖ హోదాల్లో ఉన్నారని, ఇటీవల ఓ విద్యార్థిని మైక్రోసాఫ్ట్ సంస్థలో ఏడాదికి రూ. 51లక్షల ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికైందని, ఇందుకు నిదర్శనంగా నవోదయాలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు నవోదయలో 6వ తరగతి ప్రవేశానికై ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, చివరి తేది ఈ నెల 27 వరకు ప్రభుత్వం పొడగించిందని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు https://cbseitms.gov.in/nvs వెబ్సైట్ను దర్శించి ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# డివిజన్ అభివృద్ధే ధ్యేయం

**• కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**



అల్వాల్. ఆగస్టు 19 (నినాదం): మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు.రుక్మిణి ఎంక్లేవ్ శివంబావి దగ్గర మంచినీటి పైప్ లైన్ కు శంకుస్థాపన పనులు చేసిన స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ ఆయన మాట్లాడుతూతనడివిజన్ ను ఆదర్శమైన అన్ని మౌలిక వసతులను కల్పించుట తన ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ఎన్నో పనులు తన హయాంలో జరుగుతున్నాయని ప్రజల సహకారం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు డేవిడ్, రాంచందర్, నరసింహ, గంగాధర్, లావణ్య, జగన్మోహన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, లడ్డు, శ్రీశైలం యాదవ్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 (నినాదం) : పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది గొప్ప వరము లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత రెడ్డి తెలిపారు. పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా ఆర్థిక స్తోమత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి పరిస్థితి వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పరిస్థితిని విని కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ని మంజూరు చేయించి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. అందులో భాగంగా 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎన్.టి.ఆర్ నగర్ వాసులు కుర్వ రంగన్న కు రూ.36,500/-, 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు ఆకుల డానియల్ కు రూ.25వేలు, 125 డివిజన్ గాజులరామారం చెందిన పి.నాగేష్ కు రూ.37,500/-ల సి ఎం ఆర్ ఎఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హనుమంత రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువైనందుకు పల్లెపల్లెకు బిజెపి



చేవెళ్ల ఆగస్టు 19(నినాదం): ప్రజలకు చేరువైఎందుకు పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అతెల్లి ఆనంతరెడ్డి, యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు.భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు 21తేదీన సాయంత్రం 3 గంటలకి చేవెళ్ల కు రానున్నారని తెలిపారు. అనంతరం చన్వెల్లి గ్రామం లో రైతులతో సమావేశంలో పాల్గొంటారు. ఖానాపూర్ గెట్ ఇంద్రారెడ్డి నగర్ లో రాత్రి భాస చేసి 22 రోజున ఆలూర్ గ్రామం లో 11 గంటల కి మహిళలతో సమావేశం అనంతరం 3 గంటలకి ఇంద్రారెడ్డి నగర్ లో యువ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని మున్సిపల్ అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి మండలం అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్ రెడ్డి యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి జై శంకర్ శర్వలింగం రవీందర్ రెడ్డి ఇంద్రసేన రెడ్డి పత్తి సత్యనారాయణ అశోక్ ఉమాశంకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాస్ తిరుపతి రెడ్డి సందీప్ కృష్ణ గణేష్ గోవర్ధన్ శ్రీనివాస్ జై సింహా రెడ్డి యోగేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కేంద్రీయ విద్యాలయంలో 54వ జాతీయ క్రీడోత్సవాలు



అల్వాల్, ఆగస్టు 19( నినాదం): సికింద్రాబాద్ బోలారం పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సంఘఠన్ లోని ఈనెల19 నుండి 23 వ వరకు 14 నుండి 19 వయస్సులోపు బాలికల) 54వ జాతీయక్రీడోత్సవాలు,ఆర్చరీ, విలువిద్యలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా పి.ఎమ్.శ్రీ కేంద్రీయవిద్యాలయ, బోలారంలో ఆవాస వ్యవస్థ కల్పించబడినది. ఈ కార్యక్రమంలో 20 రీజియన్లు నుండి 150 విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా భూషణ్(కమాండెంట్), విద్యాలయ చైర్మన్ 1 ఇఎంఇ సెంటర్ బ్రిగేడియర్ ప్రశాంత్, నామినీ చైర్మన్ కల్నల్ ఉదయ్ వర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకుప్రిన్సిపాల్ వీణా అనిల్ కుమార్ రోటే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వలన సర్వాంగీన వికాసం జరుగునని, ఆర్చరీలో మరో దీపికా కుమారి రావాలని విద్యార్థినులను ఆశీర్వాదించారు.ఈ క్రీడల నిర్వహణ ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. ముగింపు సందర్భంగా హెచ్.ఎం అనితా హేమంత్ అతిథులకు ధన్యవాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారిగా డి.ఆంజనేయ స్వామి

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19 (నినాదం) : నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారిగా డి.ఆంజనేయ స్వామి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారిగా పని చేస్తున్న ఆంజనేయ స్వామికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయిన విషయం తెల్సిందే. ఈ మేరకు కామారెడ్డి జిల్లాలలోని మాజీ సైనికులకు, మాజీ సైనిక వితంతువులకు వారిపై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులకు డి.ఆంజనేయ స్వామి నియమితులైనారని తెలిపారు. ఇది వరకు పని చేసిన డి.రమేష్ పదవి విరమణ చేయడంతో ఆంజనేయ స్వామిని నియమించినట్లు తెలిపారు.

## రోడ్డుపై నిలిచిన వర్షం నీటిని తొలగింపజేస్తున్న కార్పొరేటర్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ ద్వారకా నగర్, ఉషోదయ కాలనీ ఫేస్ 2 లో వర్షాల సందర్భంగా రోడ్లపై నిలిచిపోయిన వర్షం నీటిని, డ్రైనేజ్ సమస్యను హైడ్రా, వాటర్ వర్క్స్ సిబ్బంది సమన్వయంతో సమస్యను పరిష్కరింపజేసిన బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి.

## ఆపదలో ఆదుకోవడంలోనే మానవత్వం



**బాల రక్ష భారత్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం**

**జవహర్నగర్ కార్పొరేషన్ మేనేజర్ నగేష్ బాబు**

జవహర్నగర్, ఆగస్టు 19(నినాదం): ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే మానవతా విలువలు పెరుగుతాయని. సమాజంలో ప్రతి ఒక్కరూ మానవత్వానికి నిదర్శంగా నిలవాలని జవహర్ నగర్ కార్పొరేషన్ మేనేజర్ నగేష్ బాబు పిలుపు నిచ్చారు. జవహర్నగర్ కార్పొరేషన్ ఎన్టీఆర్ నగర్లో ప్రపంచ మానవతా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల రక్షభారత్ ఆర్గనైజేషన్ సభ్యుడు రాజుయాదవ్ ఆధ్వర్యంలో సేల్స్ఫోర్స్ సహకారంతో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ బాబు మాట్లాడుతూ మానవుడు స్వార్థాన్ని, అహంకారాన్ని వీడినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందని, పేదరికంలో ఉన్న వారికి తోచిన సహాయం చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను విస్మరించవద్దని, దివ్యాంగులను ఆదరించాలని పేర్కొన్నారు. మానవత విలువలపై ప్రజల్లో చైతన్యం కల్పించడం బాలరక్ష భారత్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మి, బాలక్ష భారత్ తెలంగాణ మేనేజర్ రంగనాథన్, రజనీకాంత్, ఆశావర్కర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో పనులు ప్రారంభించి పూర్తిచేయండి

**నాణ్యత విషయంలో రాజీపడొద్దు**
**ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఐడిఎస్ఎంటిని పరిశీలించిన**
**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, అగస్టు 19 (నినాదం) :** ఐడిసిఎంటి పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఐడిసిఏంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చెత్త చెదారంతో మురికి కూపంగా మారిన ఐడిసిఏంటికి మౌలిక సదుపాయాలు కల్పించి ఆధునీకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందు బాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో నిధులు కేటాయించడం జరిగిందని టవర్ సర్కిల్ ప్రాంతంలో పార్కింగ్ స్థలం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఐడిసిఎంటి భవనం ఉపయోగంలేకుండా పోయిందని అందుకే దాన్ని 79 లక్షలతో ఆధునీకరించి పార్కింగ్ తో పాటు షట్టర్స్ ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింద న్నారు. నాణ్యత విషయంలోగాని నిర్ణీత సమయంలోగా పనులు పూర్తి చేయడంలోగానీ ఎక్కడా రాజీపడకుండా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇంజరింగ్ అధికారులలో ఈఈ రొడ్డ యాదగిరి, డిప్యూటీ ఈఈ రాజేంద్ర ప్రసాద్, ఎఈ సతీష్, అజ్మల్ తదితరులు ఉన్నారు.

# ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు బీసీ సంఘాల పూర్తి మద్దతు

**42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు**
**వెళ్లాలి లేకుంటే యుద్ధమే**
**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు**
**నర్సింగోజు శీనివాస్**



**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఈ నెల 25వ తేదీన ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ బీసీ సంఘం కార్యాలయంలో పత్రికా సమావేశంలో తెలియజేశారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ, ఎన్నికలకు వెళ్లాలని ఈనెల 25న బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సత్యగ్రహ దీక్ష చేస్తానని నిర్ణయించినందున కృష్ణన్న దీక్షకు మద్దతుగా చలో హైదరాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి కాకుండా సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలని అసలు దీనికి పద్ధతి ఏమిటి రాష్ట్ర ప్రభుత్వం మొదట తనకున్న పూర్తి అధికారం వినియోగించి కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి ఈనెల 25న ఆర్ కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష జరపాలని నిర్ణయించరన్నారు. దీనికి అన్ని కుల సంఘాల, మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి అధికారాలు వినియోగించడం లేదు కేంద్రంపై నెట్టి తప్పించుకునే మార్గాలు చూస్తుంది. కొందరు మేధావులు కొన్ని రాజకీయ పార్టీలు కేంద్రంతో పాటు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం తనకున్న పూర్తిగా అధికారాలు అస్త్రాలు ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రయత్న ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తుంది రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 డి 6టి 6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమన్నా న్యాయపరమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపిరికల్ డాటా ఉంది 50% సీలింగ్ను అధిగమించవచ్చునని సుప్రీంకోర్టు అభిప్రాయం కూడా ఉన్నది ఎంపికలు దాటా కూడా ప్రభుత్వం వద్ద ఉంది కనుక మనం సుప్రీం కోర్టుకు కేసు వెళ్లిన అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిపించే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయ ప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుందనీ అన్నారు. కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, కాటా వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు సరాల శ్రీకాంత్, పొన్నం అశ్విత్, జమల్ సూరజ్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకాలను పదిలం చేసేది ఫోటో

**ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ**
**దినోత్సవ వేడుకలు**
**మాజీ మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** అందమైన జ్ఞాపకాలు, తియ్యటి అను భూ తులు, మధుర ఘట్టాలు, వెలకట్టలేని దృశ్యాలను పదికాలాలపాటు పదిలంగా మన కళ్ళ ముందు ఉంచేదే ఫోటోగ్రఫీ అని బిజెపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ తిరుమల్ నగర్ లోని రవివర్మ స్టూడియోలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరై ఫోటో కెమెరా పితామహుడు లూయిస్ డాగెర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ వై.సునీల్ రావు మాట్లాడుతూ, ఆధునిక కాలంలో మానవ జీవితంతో ఫోటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉందని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వచ్చిన మార్పులను గుర్తు చేసుకున్నారు. మధురస్మృతులను ఎప్పటికీ జీవితకాలం గుర్తుండేలా చేసేవాళ్ళు, సమాజాన్ని జాగృతం పరిచే వాళ్ళు ఫోటోగ్రాఫర్లని కొనియాడారు. చరిత్రను చాటి చెప్పేది.. చరిత్ర ఆనవాళ్లు కాపాడేది ఫోటోలు మరియు ఫోటోగ్రాఫర్స్ అని అన్నారు. జిల్లాలోని ఫోటో, వీడియో గ్రాఫర్స్ అందరికీ వరల్డ్ ఫోటోగ్రఫీ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాలిపెల్లి రవివర్మ, విరాట్, గిరీష్, కనపర్తి శ్రీనివాస్, కౌశిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** ఫోటోగ్రఫీ చాలా గొప్ప వృత్తి అని, వృత్తి ద్వారా గొప్ప అనుభూతి, అనుభవం ఇస్తుందని చెప్ప డంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధి నేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వేడుకగా నిర్వహించినటువంటి ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో ఫోటోగ్రఫీకి చాలా ప్రత్యేకత ఉన్నదని ఫోటోగ్రఫీ ద్వారా ప్రజల్లో చైతన్య కల్పించవచ్చని వారు తెలిపారు. ఫోటోగ్రఫీ వృత్తి ద్వారా ఆనందంతో పాటు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తిం పు పొందిన వృత్తి అని గుర్తు చేస్తూ, దీని ద్వారా ఎన్నో రకాలుగా మనం ఆనందం పొందుతామని ముఖ్యంగా గడిచిన రోజుల విష యాలను సమగ్రంగా తెలుసుకోవడంలో కీలకంగా వ్యవహరి స్తుందని చెప్పారు. వ్యవహార శైలిని సైతం పెంపొందించే లక్షణం ఫోటోగ్రఫీకి ఉన్నదని ఇది ఏ వేడుక ఉండదని ఫోటోగ్రఫీ వల్లనే చేసుకునేటువంటి వేడుకలు సంపూర్ణంగా పరిగణిస్తారని చెప్పారు. ముఖ్యంగా ప్రజల్లో పలు విషయాల పట్ల ప్రముఖంగా ప్రభుత్వ యంత్రాంగం పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడంలో సఫలీకృతులు అవుతున్నారని తెలుపుతూ, ప్రభుత్వానికి సైతం చేయూ తగా ఉంటూ పలు సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని వారు అభిప్రాయపడ్డారు. సమాజానికి అన్ని వేళల్లో విశిష్టంగా సేవలు అందిస్తున్న పలు దినప త్రికల ఫోటోగ్రాఫర్లను వారు సన్మానించారు. ఎండి సుకుర్ , ఏ బాల కిషన్ రావు , గుంటపల్లి స్వామి.జనార్దన్ , మోసీం , శ్రీధర్ , జి కిరణ్ , రంజిత్, యు. దామోదర్ సన్మానం పొందిన వారిలో ఉన్నారు. పత్రికా రంగానికి చేయూతనిస్తూ, వారి అభివృద్ధికి సహకరిస్తున్న నరేందర్ రెడ్డిని పలువురు ఫోటోగ్రాఫర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆలయంలో అన్నదానం




**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** ప్రపంచ ఫోటోగ్రఏ .186 వ దినోత్సవాన్ని జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో గల శ్రీ సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడిలో) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నింటి నాగేంద్ర మాట్లా డుతూ .. మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది , నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో, అండ్ వీడియో అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల ప్రధా న కార్య దర్శి బిట్ల తిరుపతి, సభ్యులు శ్రీధర్, పవన్, విజయ గిరి రాంబాబు, రత్న కుమార్ ,శివ , కొక్కుల శ్రీరాములు , పంజాల గణేష్, అవినాష్, కోటగిరి కుమార్, కుమార్, రోహిత్, పొన్నగంటి విజయ్, విగ్నేష్ ,రాజు వరం గంటి శ్రీనివాస్, పొన్నగంటి రాజు, దొడ్డే అంజి, రాజన ర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ కార్యాలయంలో
# ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజున పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ లను ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించడం అంత సులభం కాదన్నారు. ఫోటోలు ఓ తీయని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మన గతాన్ని, అందుకు సంబంధించిన జ్ఞాపకాలను గుర్తు కు తీసుకువచ్చే ఏకైక ఆధారం ఫోటో చిత్ర లేనన్నారు. కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫోటోలు ఉంటే , ఆ ఫోటోలు చిరస్థాయిలో నిలిచిపోతాయని ,అవే మన పకాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బండి సంపత్ కుమార్ , శానగోండ వాసు, బండ రమణారెడ్డి , మాజీ కార్పొరేటర్ అనుప్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ కార్తీక్




**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం):** జమ్మి కుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగంపేట గ్రామ ములో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిం చడం జరిగినది, ఈ వైద్య శిబిరంలో 41 మంది గ్రామస్తులకు వైద్య పరీక్ష లు నిర్వహించి మందులు పంపి ణీ చేయ డం జరిగినది, 4 మంది జ్వర పీడి తుల ను గుర్తించి వారి రక్త పూతల సమూనా లను సేకరించి వ్యా ధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరి గింది. వైద్య శిబిరంలకు వచ్చిన గ్రామస్తులకు డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహనరెడ్డి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన జాగ్రత్త లను క్లుప్తంగా వివరించి చెప్పి నారు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించా లన్నారు, అసంక్ర మిత వ్యాధులు మధుమేహం, రక్తపోటు వ్యాధుల పై అవగహన కల్పిస్తూ వారు తీసుకోవలసిన ఆహార అలవాట్ల గురించి వివరించి చెప్పినారు, 13 సంవత్సరములు పై బడిన మహిళలం దరూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా ప్రతి మంగళవారం మరియు శుక్ర వారం ఆరోగ్య మహిళా క్యాంపులకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, రామక్రిష్ణ ల్యాబ్ టెక్నీషియన్ సరేందర్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు శ్రీముఖి, తిరుమల, నాగంపేట కార్యదర్శి అంకుస్, కారోబార్ రమేష్, గ్రామస్తులు మొదలగు వారు పాల్గొన్నారు.

# కావేరి సీడ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** కావేరి సీడ్స్ యజమాని భాస్కర్ రావు అతని కావేరి సీడ్స్ కంపని పైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కావేరి సీడ్స్ మేల్ ఫిమేల్ (హైబ్రిడ్) వరి ధాన్యాన్ని కావేరి సీడ్స్ కంపెనీ యొక్క ఆర్గనైజర్ల ద్వారా గ్రామాలలో రైతులకు వేలాది ఎకరాల వరి సీడ్ ఇవ్వడం జరిగిందని, సీడ్ ఇచ్చే సమయంలో ఆర్గనైజర్లు కంపెనీ ప్రతినిధులు గ్రామాలల్లోకి వచ్చి రైతులకు కంపెనీ చెప్పే దిగుబడి రానట్లయితే ఒక ఎకరాకు 75 నుండి 85 వేల రూపాయల వరకు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారని (కొన్ని ప్రాంతాల్లో ఆర్గనైజర్లు రైతులకు బాండ్ పేపర్లు కూడా రాసి ఇచ్చారు) కాని అనేక మంది రైతులకు వేలాది ఎకరాలల్లో కంపెనీ వాళ్ళు చెప్పిన దిగుబడి రాలేదని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన రైతులకు మూలిగే నక్క మీద తాడిపండు పడ్డ చందంగా కంపెనీ ప్రతినిధులు ఆర్గనైజర్లు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 1ఎకరానికి 75 నుండి 85 వేల రూపాయలు వరకు ఇవ్వవలసి ఉండగా ఐదు నెలలు గడిచినప్పటికీ డబ్బులు ఇవ్వకుండా రైతులను ఆర్గనైజర్ల ఇండ్ల చుట్టు తిప్పుకుంటున్నారని సంపత్ రావు మండిపడ్డారు. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి దిగుబడి రాక అప్పుల పాలైన రైతుల పట్ల కావేరి కంపెనీ యాజమాన్యం ఆర్గనైజర్లు వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపనియమని అన్నారు. ఆర్గనైజర్ల ఇండ్ల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయిన రైతులు గత్యంతరం లేక నిన్న శంకరపట్నం మండలంలోని మొలంగూర్ క్రాస్ రోడ్ దగ్గర ఉన్న కావేరి సీడ్స్ కంపెనీ ముందు వందలాది మంది రైతులు వర్షంలో గంటల పాటు ధర్నా చేశారని, అయినప్పటికీ కనికరం లేని కావేరి సీడ్స్ యజమాన్యం అక్కడకు వచ్చి రైతులతో మాట్లాడే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమని సంపత్ రావు ఆక్రోసించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న, ప్రభుత్వ అధికారులు కాని కాంగ్రెస్ నాయకులు కాని పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో రైతులను తీవ్రంగా దగా చేసి కోట్లాది రూపాయలు దండుకున్న కావేరి సీడ్స్ యజమాన్యం, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ పెద్దల అండదండలతో రైతులను మోసం చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు కావేరి సీడ్స్ యజమాన్యం చెప్పిన అగ్రిమెంట్ ప్రకారం వెంటనే డబ్బులు ఇవ్వాలని లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి కావేరి సీడ్స్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని సంపత్ రావు హెచ్చరించారు.

# నీటి విలువ తెలుసుకోండి పొదుపుగా వాడుకోండి

**మిషన్ భగీరథ నీటిని వృధా చేయకండి**
**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మిషన్ భగిరథ నీళ్లు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని వృధా చేయకుండా వాటికి క్యాప్ లు బిగించాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని, అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన, ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని, పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని, నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి రోగులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు గమనించి పైపులకు దమ్మీలు బిగించుకోగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, వారంలో రెండు రోజుకు డ్రై డే నిర్వహించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బావిలో పడి యువకుడు మృతి



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన హమాలీ శివశంకర్(25) అనే యువకుడు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ గత కొద్ది సంవత్సరాలుగా రైళ్లలో సమోసాలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్నతనంలోనే తండ్రి చనిపోగా తల్లి లతతో కలిసి కొత్తపల్లిలోని బీడీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. సమోసాలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న శివశంకర్ మద్యానికి బానిస కావడంతో కుటుంబ సభ్యులు అది మానుకోవాలని హెచ్చరించడంతో కుటుంబ సభ్యులను బెదిరించేందుకు ఆత్మహత్య చేసుకుంటానని వ్యవసాయ బావిలో దూకగా ఈత రాకపోవడంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# ఆర్ఎస్ఎస్ బీజేపీ దిష్టిబొమ్మలను దహనం



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** ఆర్ఎస్ఎస్, బిజెపిదిష్టిబొమ్మలను , ఎన్సీఈఆర్టీ వక్రీకృత మాడ్యూల్స్‌ను ఎన్ ఎస్ యు ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తాలో దహనం చేశారు. విద్యార్థులు తో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్సీఈఆర్టీ ఇటీవల విడుదల చేసిన కొత్త చరిత్ర మాడ్యూల్‌లో భారతదేశ చరిత్రను వక్రీకరించి, పాక్షికంగా చూపించడం సరికాదని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని ఆయన తెలిపారు. ఎన్సీఈఆర్టీ వెంటనే ఈ పాక్షిక, ద్వేషపూరిత మాడ్యూల్స్‌ను ఉపసంహరించాల ని, చరిత్రలో వాస్తవాలను మాత్రమే బోధించాలని తెలిపారు. ఏ రాజకీయ పార్టీ సిద్ధాంతాలను బలవంతంగా రుద్దకూడదని, అంతే కాకుండా విద్యార్థుల భవిష్యత్‌తో ఆర్ఎస్ఎస్, బిజెపి రాజకీయాలు ఆడకూడదని ఆయన హెచ్చరించారు. ఇది కేవలం పాఠ్యపుస్తకాల సమస్య కాద ని, ఇది భవిష్యత్ తరాల మనస్సులను విషపూరితం చేయడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్ర ఆయన అభివర్ణించారు. విద్యార్థులు దీన్ని సహించరని, దేశానికి నిజమైన చరిత్ర బోధించాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారంతో కొత్త తరం మోసపోవడానికి మేము వీలు ఇవ్వము అని తెలిపారు. ఆర్ఎస్ఎస్, బిజెపి నేడు పుస్తకాలతో ఆడుకుంటే, రేపు విద్యార్థుల ఆలోచనలను కూడా కట్టిపడేయాలనుకుంటుందని, దీన్ని ఎన్ ఎస్ యు ఐ అడ్డుకుంటుంద న్నారు . ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు అజ్మత్, సమీర్, జియఉల్ అలీ, చరణ్, బబ్లు , శ్రీనాథ్, కిరణ్, సురేష్, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా సురేఖ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, పజిల్ రెహమాన్, రమేష్, తిరుపతిరెడ్డి, వెంకటేష్, సతీష్, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భావాలను బాహ్య ప్రపంచానికి
# తెలిపేది ఫోటోగ్రఫీ



**మంచిర్యాల ప్రతినిది, ఆగస్టు 19( నినాదం) :** ఫోటో అంటే నోటితో చెప్పలేని ఎన్నో భావాలకు దృశ్యరూపం, మరుపురాని మదుర స్మృతులను కళ్లముందు ఉంచుతుందని మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ కు చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అందమైన దృశ్యాన్ని బంధించి కలకాలం పదిలంగా దాచుకొనేది ఒక్క ఫోటోతో మాత్రమే అన్నారు. ఎన్నో మధుల జ్ఞాపకాలు కదలాడుతాయని కాలం తిరుగుతన్నప్పటికీ ఫోటో చూడగానే వెనక్కి వెళ్లి ఏండ్ల కింది మధురక్షణాలు మనసులో మొదలవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు ఉపేందర్, రామకృష్ణ, అంబాల రాజ్ కుమార్, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు రఫిక్ ఖాన్, తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల కొరత రాకుండా పర్యవేక్షణ చేయాలి

## పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేపట్టాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహా ముత్తారం (నినాదం):** జిల్లాలో ఎరువుల కొరత రాకుండా పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహాముత్తారం మండల పర్యటనలో భాగంగా ఆయన ఎరువుల లభ్యత, స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ ఏఓ అనూషను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. యూరియా అవసరం బాగా పెరిగిపోయిందని రైతులు పంట సాగును దృష్టిలో ఉంచుకుని యూరియా ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా యూరియా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మండలాలోని సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం తనిఖీ చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు కొరత రాకుండా సర్దుబాటు చేయాలని సూచించారు. యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వాస్తవ పరిస్థితులను తెలియచేయాలని సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణం ద్వారా రైతులకు ఎరువులు సరఫరా జరుగుతున్నదని, ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నట్లు ఏఓ తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ, ఎస్టి హాస్టల్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మంగళవారం ప్రత్యేక అధికారులుగా ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో రవీంద్రనాథ్ లు వేరువేరుగా తనిఖీలు నిర్వహించారు . హాస్టల్ల లోని వంటగది, స్టోర్ రూమ్, వాష్ రూమ్, టాయిలెట్స్ తోపాటు పరిసరాలను పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వర్షాకాలం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులను చూడాలని. విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఎస్టి హాస్టల్లో ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ పరిసరాలతో పాటు భోజనం మెనూ ప్రకారం అందించాలని వార్డెన్ కు సూచించారు.

## వికలాంగులు మందకృష్ణ సభను విజయవంతం చేయాలి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు



**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):** నేడు మంథనిలో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని వికలాంగులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 6000, వితంతు, వృద్ధాప్య పెన్షన్లు 4000 అందించాలని, వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని ఆయన తెలిపారు. నేడు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వస్తున్నందున వికలాంగులు, వితంతువులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కొమురక్క, ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు మంథని రవితేజ, టౌన్ అధ్యక్షుడు చింతకుంట్ల సదానందం, సుశాంత్, శ్రీకాంత్ తో పాటు పలువురు వికలాంగులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా సప్లై పరిశీలించిన పిఎసిఎస్ చైర్మన్



**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కేంద్రంలోని పిఎసిఎస్ గోదాంలో నుండి రైతులకు సప్లై అవుతున్న యూరియా బస్తాలను వ్యవసాయ శాఖ ఏవో సుప్రజ్యోతి తో కలిసి పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి పరిశీలించారు. మంగళవారం పిఎసిఎస్ గోదాం వద్దకు యూరియా కోసం వచ్చిన రైతులకు వారి ఆధారాలను పరిశీలించి యూరియా బస్తాలను అందజేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందజేశాల కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ప్రమాదకర ప్రయాణాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

### -కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాముత్తారం, (నినాదం):** వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొరుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ఠ నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళ వారం మహాముత్తారం మండలం మహాముత్తారం - యామనపల్లి కేశవాపూర్ - పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లతో భారీ కేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగుల్లో చేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. రహదారిపై నీళ్లు పారుతు న్నందున ప్రజల రవాణా ఏ విధంగా చేస్తున్నారని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాంనగర్ మీదుగా వెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ డిఈ రవీందర్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ ఓ అనూష తదితరులు పాల్గొన్నారు.

## పరిహారంలోనూ అన్యాయం



**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):** నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మరణిం చిన వారికి పరిహారం అందించడంలోనూ మంత్రి శ్రీధర్ బాబు అన్యాయం చేశాడని మహాదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, పార్టీ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపులు మాట్లాడుతూ కృష్ణాష్టమి సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో కరెంట్ షాక్‌కు గురైన వారికి 5 లక్షల నష్టపరిహారం అందించిన మంత్రి శ్రీధర్ బాబు తన నియోజకవర్గంలోని మహాముత్తారం అంబటిపల్లి గ్రామాల్లో ప్రమాదవశాత్తు గోదావరిలో మృతి చెందిన పేద కుటుంబాలకు కేవలం 1లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. మంత్రి నియోజకవర్గంలో జరిగిన ప్రమాద బాధితులకు ఒకరకంగా పరిహారం, రంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాద బాధితులకు మరో విధంగా పరిహార అందించడం నియోజకవర్గ ప్రజలకు చిన్న చూపుచూసినట్లేనని వారు ఆరోపించారు. ఇప్పటికైనా గోదావరిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి నాలుగు లక్షల రూపాయల పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, పిఎసిఎస్ డైరెక్టర్ తోట సుధాకర్, మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీనివాసరావు, తడుకల రమేష్ పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేస్తున్నం

### - ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గత వారం రోజులుగా ఏకదాటిగా కురుస్తున్నభారీ వర్షాల నేపథ్యంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాల పరిధిలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడ విద్యుత్ అంతరాయాలు లేవని తెలిపారు. మంగళవారం ములుగు డివిజన్ ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని, విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు . ఇంటర్ లింకింగ్ లైన్ పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు . కన్నాయిగూడెం వరకు ఇంటర్ లింకింగ్ పనులు విస్తరించాలని అన్నారు . మెన్ , మెటీరియల్ తో సిబ్బంది సిద్ధంగా ఉన్నారని , ఎక్కడా సమస్య తలెత్తిన వెంటనే వెళ్లి పునరుద్ధరణ పనులు చేపట్టేటట్లు బ్రేక్ డౌన్ టీం లు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు . కొత్తగా నిర్మిస్తున్న 33/11 కేవి సబ్ స్టేషన్లు త్వరగా పూర్తి చేయాలనీ అన్నారు. వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పనిచేస్తున్నారని తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే టీజీ ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ న%శ%.1912 ద్వారా తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపెరింటెండింగ్ ఇంజనీర్ మల్చూరు నాయక్ , ములుగు డిఈ పి. నాగేశ్వరరావు, డి..ఈ ఎమ్మార్టీ అండ్ సీ సదానందం , ఏడీఈ కంస్ట్రక్షన్ సందీప్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు .

## పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

### -పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి



**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):** ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపిసి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన నీట్, జేఈఈ, ఎంసెట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను అందజేయడం పట్ల చైర్మన్ కు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు అబ్దుల్ ఘని, సదానందం, రమేష్, సంధ్యారాణి, తో పాటు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**దోర్నకల్/దంతలా పల్లి ఆగష్టు 19(నినాదం న్యూస్):** దంతాలపల్లి మండల కేంద్రంలో ఎస్ఆర్ ఫ్లెక్సీ సెంటర్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా దంతాలపల్లి మండల ఫోటో %ఘ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఫోటోగ్రాఫర్లు నివాళులర్పించారు.. అనంతరం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు మోడం సోమేశ్ మాట్లాడుతూ ఒక్క ఫోటోతో ఎన్నో మధుర జ్ఞాపకాలు కదలాడుతాయి కాలం గిర్రున తిరుగుతున్నప్పటికీ ఫోటో చూడగానే వెనక్కి వెళ్లి ఎన్నో సంవత్సరాల క్రింది ఎన్నో తీపి జ్ఞాపకాలు మనసులో మెదులుతాయి.సంతోషం,బాధలు, మధుర ఘట్టాలు సాధించిన విజయాలు అద్భుత సన్నివేశాలు కాలానుగుణంగా ప్రకృతిలో చోటు చేసుకునే మార్పులను బంధించి పదిలంగా దాచుకొని మళ్లీమళ్లీ చూసుకునే అవకాశం ఫోటో తోనే సాధ్యమవుతుందని అన్నారు.. 1937లో ఫ్రెంచి దేశస్థులైన లూయిస్ డాగురే మరియు జోసెఫ్ నైస్ ఫోర్ నిప్సే అభివృద్ధి చేసిన డాగ్యురోటైప్ అనే ఫోటో గ్రఫి ప్రక్రియ యొక్క ఆవిష్కరణను పురస్కరించుకొని 1938 ఆగస్టు 19 ఫ్రెంచ్ ప్రభుత్వం ప్రపంచానికి అధికారికంగా ప్రకటించినది అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవమును జరుపుకుంటున్నామని మండల ఫోటోగ్రఫీ అధ్యక్షుడు సోమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సోమేష్, రాము ,సాయి,మాణిక్య రావు, యాకన్న,భూపాల్,యుగెందర్, కామరాజు,మధు, ఉమేష్,సుమన్, వెంకట్,ప్రవీణ్,యకంబ్రం తదితరుకు పాల్గొన్నారు...

## కరిగిపోయే కాలానికి చెరిగిపోని సాక్ష్యం ఫొటో



**దోర్నకల్/మరిపెడ ఆగష్టు 19(నినాదం న్యూస్):** మన కళ్ళ ముందు ఎన్నో మధుర జ్ఞాపకాలను సజీవంగా ఉంచే, కాలగర్భంలో కలిసిన చరిత్రను మన ముందు ఉంచే,కరిగిపోయే కాలానికి చెరిగిపోని సాక్ష్యం ఫోటో మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వరంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే కార్యక్రమంలో డాగురే చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ కార్యనిర్వహణ అధ్యక్షులు ఎస్కే ఫక్రుద్దీన్, మరిపెడ మండల అధ్యక్షులు నరేష్, కార్యదర్శి లింగన్న, ఉపాధ్యక్షులు రవి, సహాయ కార్యదర్శి మధు,రాజు,సునీల్, బ్రహ్మం, హనుమంతు,వీరు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

## గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘాలకు

# వెంటనే ఎన్నికలు నిర్వహించాలి




**ఎల్కతుర్తి, ఆగస్టు 19(నినాదం న్యూస్):** గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ అన్నారు.గొల్లకురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని హామీని ఇచ్చారని,సొసైటీ సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీలు ఇచ్చి 20 నెలలు గడుస్తున్నప్పటికీ, ప్రభుత్వంలో ఏ ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని గ్రామాలలో గొర్రెలు, మేకల పెంపకం దార్ల సహకార సంఘాల (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.దానివలన గ్రామసొసైటీలు కుంటుపడుతున్నాయని, వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.గతంలో ఉన్న సభ్యత్వాలు కాకుండా నూతనంగా సభ్యత్వాల సేకరణ కూడా చేయాలని తద్వారా గొర్ల కాపరుల సహకార సంఘాలు అభివృద్ధి చేస్తేనే గ్రామాలలో పశు సంపద పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.జీవాలకు సరిపోను నట్టల మందులు, ఇతర వ్యాక్సిన్లకు సరిపోను నిధులు కేటాయించాలని వ అన్నారు. గొర్రెల పెంపకం దారులకు ఇచ్చిన జీవోలను గ్రామస్థాయిలో అమలయేటట్టుగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.గొర్ల కాపరులు అంటే చిన్న చూపులు చూడకుండా వారికి తగు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా గొర్రె కాపరులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని..కేవలం వాళ్ళ రాజకీయ అవసరాల కోసం ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి పక్కకు తప్పుకోకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చి గొర్ల కాపరులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మరమ్మత్తు పనులు

# త్వరగా పూర్తి చేయాలి

### -ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా
### -గిరిజన ఆశ్రమ పాఠశాల సందర్శన



**మహాముత్తారం, ఆగస్టు 19 (నినాదం):** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణ, వంటశాల, స్టోర్ రూం, బిల్డింగ్ రిపేర్ పనులు, టాయిలెట్స్ కాంపౌండ్ వాల్‌లను పరిశీలించారు. మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. బోజనం, ఇతర వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ క్షేత్రయ్య, పాఠశాల హెచ్ఎం అజ్మీరా శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం

### జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 19(నినాదం):** మానవాళికి మేలు చేసే మొక్కలను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. వనమ హోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలో సామాజిక కార్య కర్త సురేష్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు. ఇటీవలి కాలంలో మొక్కలను నాటకపోవడం, అడవులను నాశనం చేయడం తదితర కారణాల వల్ల వాతావరణ అసమతుల్యం ఏర్పడుతుందని, ఇది భవిష్యత్తులో వాతావరణ సమతుల్యానికి అడ్డంకిగా మారుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందనీ అన్నారు. ఆర్ డి ఓ కార్యాలయంలో మొక్కలు నాటడం, ప్రత్యేకించి కార్యాలయ ఆవరణ మొత్తం మొక్కలు నాటేందుకు పూనుకోవడం పట్ల ఆయన ఆర్ డి ఓ అశోక్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇలాగే అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని అన్నారు . ఆర్డీఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ తమ కార్యాలయంలో మొక్కల పెంపకం తో పాటు, వాన నీటి సంరక్షణకు నీటి నిలువ కట్టడాలను ప్రోత్సహిస్తున్నామని, ఇందులో భాగంగా సోక్ ఫిట్ ను తవ్వడం జరిగిందని, దీనివల్ల వాననీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగేందుకు ఆస్కారం ఉందని, కార్యాలయ ఆవరణ మొత్తం పూలు ,పండ్లను ఇచ్చే మొక్కలని నాటేందుకు నిశ్చయించడం జరిగిందని, దీని వలన చుట్టుపక్కల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు.

## మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలి

### -ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా
### -ఆశ్రమ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలాల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గొల్లబుద్ధారం, కాటారం, పెగడపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల ఆవరణ, వంటశాల, స్టోర్ రూం, బిల్డింగ్ రిపేర్ పనులు, టాయిలెట్స్ కాంపౌండ్ వాల్‌లను పరిశీలించారు. మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. బోజనం, ఇతర వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ క్షేత్రయ్య, పాఠశాల హెచ్ఎం అజ్మీరా శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర దేవస్థానం సూపరిండెంట్ బదిలీ



**మహాదేవపూర్ ఆగస్టు 19,(నినాదం):** పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పలు ఆరోపణలు ఎదుర్కొన్న సూపరిండెంట్ శ్రీనివాస్ పై బదిలీ వేటు పడింది. ఆయన పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి. సహాయ కమిషనర్ సునీత. ఇటీవల విచారణ చేపట్టే విషయం విధితమే కాగా మంగళవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కాళేశ్వర ఆలయంలో పనిచేస్తున్న సూపరిండెంట్ శ్రీనివాసును మంచిర్యాల జిల్లా గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంకు బదిలీ చేశారు. అలాగే అక్కడ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కే చంద్రశేఖర్ ను కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానానికి డిప్యూటేషన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు19(నినాదం):** ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది, ఇన్ ఫ్లో ఎంత ఉంది, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత, వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఎస్సారెస్పీ,కడెం ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని,ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు,గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు.డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ,రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ.తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్యాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీ.ఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ.సత్యనారాయణ,డీఈ బుచ్చి బాబు,శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్,ఈ.ఈ రామన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు ఆనకట్టలు కట్టలే... ఇప్పుడు నీళ్లు ఆపుతలేరు

**ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతున్న మంథని ఎమ్మెల్యే**

**సుందిళ్ల గేట్లు ఎందుకు ఎత్తిండ్లో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలే**

**లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలు**

**సుందిళ్ల బరాజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




**మంథని ఆగస్టు 19( నినాదం)** 40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నదిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన దుద్దిళ్ల కుటుంబం చేయలేదనీ, ఈనాడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారీ వర్షాలు పడి ఎగువనుంచి బారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళు వృధాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసుకుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్దంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరి నది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుంటే మంథని ఎమ్మెల్యే ఆయన అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడని అన్నారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ సుందిళ్ల బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలవీర హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి



**మంథని టౌన్ ఆగస్టు 19 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేటలోని శ్రీ బల వీర హనుమాన్ దేవాలయం శ్రావణ మాసం సందర్భంగా మంగళవారం భక్తుల సందడితో పండుగ వాతావరణం నెలకింది. ఈ ప్రాంతంలో ఎంతో మహిమా న్వితంగా కలిగిన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయానికి శ్రావణమాసంలోనే నాలుగు శనివారాలు 4 మంగళ వారాల్లో ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జాతరలా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. బలవీర హనుమాన్ ప్రాముఖ్యత ఎంతో ప్రాచుర్యం పొందింది. మంథనిపట్టణం బోయిన్ పేటలో స్వయంభుగా వెలసిన ఆంజనేయ స్వామి భక్తుల పాలిట కొంగు బంగా రంగా భక్తులు ఎంతో విశ్వాసంతో దర్శించుకుంటారు. అనంతరం శ్రీ కాళికామా తను దర్శించుకుని భక్తులు పునీతులు అవుతారు. మంథని ప్రాంతం నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ బలవీర హనుమాన్ ను దర్శించుకుని మొక్కులుచెల్లించుకుంటారు. ఆలయ పూజారి అవధానుల లక్ష్మీనారాయణ శర్మ ఆంజనేయస్వామికి పాలతో అభిషేకం చేసి తమల పాకుల తో అందంగా అలంకరించారు.

# సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**

**తెలంగాణ చౌరస్తా నుండి కాల్వ శ్రీరాంపూర్ రోడ్డు విస్తరణ పనుల వేగవంతం**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 19(నినాదం):** సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హామీఇచ్చారు.మం గళవారం సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీ రాంపూర్ రోడ్డు విస్తరణ లో భాగంగా ఆర్అండ్బి గదులను కూల్చివేసి, వాటి స్థానంలో కొత్తగా రూ. 65 లక్షల నిధులతో చేపట్టినగదుల నిర్మాణ పను లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు చెప్పారు. ఐబి చౌరస్తా నుంచివాణిజ్య సముదాయ గదుల ను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదు లను నిర్మిస్తున్నామని అన్నారు. కొత్త గదుల నిర్మా ణం పూర్తయిన తర్వా తనే ముందున్న దుకాణా లను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆ దేశించారు. పట్టణాన్ని అభివృద్ధి లో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడ ల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రా వు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, గా జుల రాజమల్లు, పట్టణఅధ్యక్షులు అబ్బయ్య గౌ డ్, మండల పార్టీ అధ్యక్షులు సతీష్,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కిషోర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

**-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ఆగస్టు 19 (నినాదం):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథనిలో 900 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పిఎసిఎస్ మంథని లో ఆయన మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టా దారు పాసు పుస్తకం, ఆదార్ జీరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకు రావాలని కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని, రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ ల సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతున్నారని, రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడుకోవాలని కోరారు.


## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల కిరణ్



**మంథని ఆగస్టు 19 (నినాదం):** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి గా మంథని మండలం సూరాయ్యపల్లి గ్రామానికి చెందిన ఆకుల కిరణ్ పటేల్ ను నియమిస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా విశేష సేవలు అందించి సంఘ సంక్షేమం కోసం కృషి చేసినందుకు గాను రాష్ట్ర నాయకత్వం గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేశారు. ఆకుల కిరణ్ నియామకం పట్ల పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి, రామగుండం నియోజకవర్గం బాధ్యుడు అమెరిశెట్టి రామస్వామి పటేల్, మంథని నియోజకవర్గం బాధ్యుడు మచ్చ కుర్తి చంద్ర మౌళి పటేల్, కార్యదర్శి బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్ కరీంనగర్ నగర్ నాయకులు జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు పటేల్, కార్యదర్శి ధమారా కొండా సంతోష్ ముప్పిడి సునీల్ పటేల్ మంచిర్యాల గాదె సత్యనారాయణ పటేల్ చెన్నూర్ అర్నె సమ్మయ్య పటేల్, పున్నం చెంద్ పటేల్, మంథని టౌన్ అధ్యక్షుడు కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌తో భవిష్యత్తు నాశనం

**-ఎస్సై వేణుగోపాల్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 19(నినాదం):** డ్రగ్స్ అలవాటు ఉంటే భవిష్యత్తు నాశనం అవు తుందని సుల్తానాబాద్ వేణుగోపాల్ విద్యార్థిని, వి ద్యార్థులకు సూచించారు.మంగళవారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళా శాల లో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత డ్రగ్స్ పట్ల ఆకర్షి తులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నా రని అన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండ టం మాత్రమే కాకుండాఎవరైనా డ్రగ్స్ కార్యకలా పాలకు పాల్పడుతున్నట్లు కనబడితే వెంటనే సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిం చాలని అన్నారు. అనంతరం వంగల శ్యామల సో షల్ వర్కర్ మాట్లా డుతూ, ఈ డ్రగ్స్ వల్ల యువత తమ శక్తిని కోల్పోతున్నారని చెప్పారు.శ్రీనివాస్, సోషల్ వర్కర్, మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే అనర్థాల గురించి తెలియజేశారు.ఈ కార్య క్రమంలో కల్పన,శ్యామల, కమ్యూనిటీ ఎడ్యుకే టర్ శ్రీవాణి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బాలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అవార్డుల పంట ఇరుకుల్ల ఇంట

**రైతు భరోసా యువ వికాసం ఫోటోలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు...**

**ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఇరుకుల్ల వీరేశం**





**సుల్తానాబాద్, ఆగస్ట్ 19(నినాదం):** ఒక యువకుడిలో సరదాగా ప్రారంభమైన ఫోటో గ్రఫీ హాబి సొంత నైపుణ్యంతో ప్రొఫెషనల్‌గా మారి జీవనాధారంగా నిలిచింది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీని హాబీగా ప్రారంభించి స్వంత నైపుణ్యం తో అనేక సుందర ఛాయా చిత్రాలను సృష్టించి వివిధ్ ఫోటోగ్రఫీ పోటీలకు పంపించి ఎన్నో అవార్డు లను గెలుచుకున్నాడు.అత్యంత ప్రతి ష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులను సైతం కైవసం చేసుకున్నారు.2022 లో ఎన్ ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (ప్రింట్ అండ్ డిజిటల్) వా రు అంతర్జాతీయంగా ఫోటోగ్రఫీ పోటీలు నిర్వ హించగా ఇందులో 27 దేశాలు పాల్గొన్నాయి. భారతదేశం తరపున ఈ పోటీలో ఆన్‌లైన్ లో పాల్గొన్న ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ ఫోటో గ్రఫీ పోటీలలో ప్రింట్ కలర్ విభాగంలో 8 అవార్డు లను సాధించారు. 2016 సంవత్సరం నుండి ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏదో ఒక అవార్డును సాధించారు.ఫోటోగ్రఫీని ప్రాణంగా భా వించే వీరేశం, గిరిజనుల అందాలను చిత్రీకరించడానికి అరకులో య, ఒడిస్సా, వినాయక నిమజ్జనం దృశ్యాల కోసం మహారాష్ట్ర, హిమాలయాల సౌందర్యం ఒడిసి పట్టడానికి జమ్మూ కాశ్మీర్ లాం టి వైవిధ్య భరితమైన ఎన్నో ప్రాంతాలను సొంత డబ్బులు వెచ్చించి అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి పర్యటించారు. అక్కడి అందాలను తన కెమెరాల్లో బంధించి ఎన్నో విలువైన ఛాయాచిత్రా లను ఆవిష్కరించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరుకుల్ల వీరేశం కు కేటగిరి రాజీవ్ యువ వికాసంలో తృ తీయ బహుమతి మరియు కేటగిరి రైతు భరోసా లో కన్సోలేషన్ బహుమతి లభించాయి.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు సంక్షేమ పథకాల పైన తీసిన ఛాయా చిత్రాలకు గాను పోటీ నిర్వహించ గా అందులో రాజీవ్ యువ వికాసం ఫోటోకు తృ తీయ బహుమతి రైతు భరోసా ఫోటోలు ఎంపిక చేశారు. ఈ బహుమతిని మంగళవారం హైదరా బాదులోని గ్రీన్లాండ్స్ గ్రీన్ పార్క్ హెూటల్‌లో సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వీరేశం అవార్డు అందుకున్నారు.గ్రామీణ నేపథ్యం కలిగిన వీరేశం సునిశిత దృష్టితో ప్రకృతి అందాలు, గిరిజన జీవి తాలు, సంస్కృతి సంప్రదాయాలు పరిశీలించి తన కెమెరాలతో బంధించి చూపర్లను సమ్మోహిత ప రుస్తున్నాడు.అతని ప్రతిభకులభిస్తున్న పురస్కా రాల పట్ల ఫోటోగ్రఫీ అభిమానులు స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ ఫొటోగ్రఫీ డే వేడుకలు



**ధర్మారం ఆగస్టు 19 (నినాదం):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ లు ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ అధ్యక్షులు జి. కంటేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆర్. ముకుందరావు, కోశాధికారి బి.భూపతి, ఉపాధ్యక్షులు బి. తిరుపతిరావు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**-బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 19 (నినాదం):** సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన మైలారం కొమురయ్య గుండె పోటుతో ఇటీవల మరణించాడు.మంగళవారం స్థానిక బి ఆర్ ఎస్ నాయకుడు దుబ్బపల్లె మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ ద్వారా మరణవార్త తెలుసుకొని వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం ఇచ్చి ఆ దుకున్నారు.ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లా డుతూ, గత పది ఏళ్లుగా నియోజకవర్గంలో వి ద్యా, వైద్య, ఉపాధి, యువతకి క్రీడా ఉపాధి రం గాల్లో, పేదలకు ఎలాంటి ఆపద వచ్చినా మనోజ్ గౌడ్ తప్పకుండా ఆదుకునే విషయంలో ముందు ఉంటాడని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కి గ్రామ మాజీ సర్పంచ్ దుబ్బపల్లి శ్రవణ్ కుమార్ స్థానిక టిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు కృ తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పప్పు రాజు, సుమన్, రామకృష్ణ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు

# పంపిణీ చేసిన మంత్రి



**ధర్మారం ఆగస్టు 19, (నినాదం):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళ వారం రోజున ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు లబ్ధిదారులకు రూ.41,63,500 లక్షల విలువగల 121 సీఎంఆర్ సహాయ నిధి చెక్కులను,23,02668 విలువ గల,23 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ ఇవ్వని రేషన్ కార్డులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంగా మంజూరు చేస్తోంది. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నాం. అలాగే మహిళల ప్రయాణాన్ని సురక్షితంగా, ఆర్థికంగా మద్దతివ్వడానికే ఉచిత బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాం,ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు.," అని అన్నారు.అలాగే రైతుల కోసం రైతు బంధు అమలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. సాగుపై పెట్టుబడులు పెరగడానికి ఇది ఎంతోఉపయోగపడుతోందన్నారు. కౌలు రైతులకు కూడా మద్దతుగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే రైతులపై ఉన్న పాత రుణాలను మాఫీ చేస్తూ రైతుల భాధ్యతను తగ్గించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకులు మడ్డి సాయి కిషోర్ గౌడ్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 19(నినాదం):** ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాని కి విశేష స్పందన లభించిందని తెలంగాణ జాగృతి విద్యార్థి సమైక్య పెద్దపల్లి జిల్లా నాయకుడు మడ్డి సాయి కిషోర్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో మడ్డి సాయి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదర్శ మల్టీ స్పెషాలిటీ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులకు వివిధ రోగాల కు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందు లు అందజేశారు. అలాగే నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మంచానికే పరిమితమైన రాజయ్య ఇంటి కి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి వైద్య ఖర్చులు తెలంగాణ జాగృతి ప్రక్షాళన మడ్డి సాయి కిషోర్ గౌడ్ బాధ్యతగా ఉంటారని తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదర్శ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన అందరికీ కృ తజ్ఞతలు తెలిపారు. అలాగే హాస్పటల్ యజమా న్యం ఓ పి ఉచితంగా అందజేస్తామని, వివిధ పరీక్షలకు 20 శాతం రాయితీ కల్పిస్తారని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి టిసి ధీకొండ భూమేష్, కడెం సురేష్, తోట హరీష్ గౌడ్, బొగ్గుల సాయి కృ ష్ణ, మున్నా సునీల్ కుమార్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**రామగుండం ఎం.ఎన్ గార్డెన్లో వేడుకలు**






**గోదావరిఖని ఆగస్టు 19 (నినాదం):** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను రామగుండం ఎన్టీపీసీ ఎఫ్సీఐ అంతర్గాం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. మంగళ వారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి అడ్వకేట్, రామగుండం ఎస్సై సంధ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాకురే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ సుధామల్ల రవి వారి సతీమణి శ్రీమతి మమతలను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువు సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం అతిధులు అడ్వకేట్ ఎస్సైలను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి నవీన్, ఉపాధ్యక్షులు సుందిళ్ల రాకేష్, ప్రధాన కార్యదర్శి కావలి నరేష్, కోశాధికారి బుర్ర వినయ్ సాగర్, జాయింట్ సెక్రెటరీ దొబ్బెట రవి, ఆర్గనైజర్ సెక్రటరీ మామిడి సాయి చరణ్, ఆర్గనైజర్స్ కందుగుల కుమార్, జూలపల్లి శ్రీకాంత్, అసోసియేషన్ సలహాదారులు బండారి ప్రవీణ్ కుమార్, సుధా మల్ల రవి, హర్షణ పల్లి రాజు, కంది నాగరాజు మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కెడం శంకర్, మొదుంపల్లి రామస్వామి, గొల్లపల్లి రామలింగం, మాడిశెట్టి సంతోష్ కుమార్, కొత్తూరీ రామస్వామి, ఆరుముల్ల కనకపాల్, ఆవుల విజయ్ పాల్, సామల శ్రీనివాస్, గ్రీన్ కుమార్, గుమ్ముల నవీన్ కుమార్, గోశిక శ్యామ్, ఎండి బాబా, బొమ్మ మహేష్, బాదావత్ వేణు నాయక్, మేహర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

**ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**వర్షాకాలంలో డెంగ్యూ, వైరల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి**

**నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం) : రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభు త్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి, ఐసీయూలో రోగులకు అందించే చికిత్సను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ ఆసుపత్రి అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులతో మాట్లా డారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురా వాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అలాగే ఆసుపత్రిలో సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలు తెలుసుకు న్నారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో రోగులతో ప్రత్యక్షంగా మాట్లా డారు. ఈ సందర్భంగా వారు పొందుతున్న వైద్యసేవల వివ రాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల అవసరాలు, చికిత్స విధానం, మందుల అందుబాటు వంటి అంశాలపై సమ గ్రంగా ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల కారణంగా ఆసుప త్రులకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదే శించారు. అవసరమైన ఔషధాలు, పరీక్షా సదుపా యాలు, శుభ్రమైన వసతులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. ప్రతిరోజు ఓపీకి ఎంత మంది వస్తున్నారు అని కలెక్టర్ఆరా తీశారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటు లో ఉండి సేవలందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని కలెక్టర్ సంద ర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచిం చారు, సీజనల్ జ్వరాలపై సమయానికి గుర్తింపు, సరైన చికిత్స చాలా ముఖ్యమని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగిని శ్రద్ధగా పరిశీలించి అవసరమైన మందులు, పరీక్షలు తక్షణమే అందించాలన్నారు. టైఫాయిడ్, కలరా, చికెన్‌గున్యా, మలేరియా,డెంగ్యూ, మొదడు వాపు, జ్వరం,పైలేరి యా, వీరోచనాలు, తదితర అంటువ్యాధులకు అవసరమైన మందులు చికిత్స అందించేందుకు ఆస్పత్రి వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే రోగుల వ్యక్తిగత, పరిశుభ్రత తో పాటు ఆసుపత్రి పరిసరాల అపరిశుభ్రత అంటువ్యాధుల వ్యాప్తికి జరగకుండా కట్టడి చేయాలన్నారు ,కలుషిత నీరు, ఆహారం, అపరిశుభ్రత, దోమలు, ఈగలు కీటకాలు, పందులు, తదితర జంతువుల ద్వారా సీజనల్ వ్యాధులపై రోగులకు అవగాహన కల్పించాలని, అలాగే రోగుల వ్యక్తిగత, పరిశుభ్రత తో పాటు ఆసుపత్రి పరిసరాల అపరిశు భ్రత అంటు వ్యాధుల వ్యాప్తి జరగకుండా కట్టడి చేయాలన్నారు . ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జిల్లా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి ఆర్.యం.వో డాక్టర్ అజీమ్, డాక్టర్ రోహిత్, డాక్టర్ ప్రమోద్, ఇతర వైద్యులు తదితరులు ఉన్నారు.

## ఇంద్రధనస్సు కాంతిలో త్రివర్ణ పతాకం



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం) :** చిరుజల్లులతో కూడిన వర్షముతో పాటు ఎండ వేడిమి లో సప్తవ ర్ణాల ఇంద్రధనస్సు ఒక్కసారిగా ఆకాశంలో మెరిసింది. జమ్మికుంట పట్టణంలోని ఇంద్రధనస్సు కాంతిలో జాతీయ పతాకం రేపరేపలాడడం అంద రినీ విశే షంగా ఆకట్టింది. ఈ దృశ్యాన్ని చూసిన వారందరూ వారి సెల్ఫోన్లలో క్లిక్ మనిపించారు.

**నినాదం కథనానికి స్పందన**

# కాప్రాలో అక్రమ కమర్షియల్ భవనం సీజ్

**నినాదం పత్రికలో కథనం**

**అధికారులపై పెరిగిన వత్తిడి**

**కదిలిన సిబ్బంది..**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు20,(నినాదం):** కాప్రా సర్కిల్ శ్రీరామ్ నగర్ కాలనీ కాల్ పబ్లిక్ స్కూల్ లైన్ ప్రధాన రహదారి వెంట


నినాదం
కోర్టు ఆదేశాలను లెక్కచేయని బిల్డర్

భూమి వివాదంలో ఉంది. తమకు పలు కుబడి ఉంది అని యథేచ్ఛగా ఇక్కడవ్యాపార భవనం నిర్మాణం చేపట్టారు. అయితే స్థానికులు చెప్పిన వివరాల ఆధారంగా గత కొద్ది రోజుల క్రితం "కోర్టు ఆదేశాలను లెక్క చేయని బిల్డర్" అంటూ నినాదం పత్రిక కథనం వచ్చింది. దీనిపై బిల్డర్ తమ ప్రతినిధికి బెదిరింపు కాల్స్ కూడ చేయడం కూడ జరిగింది. వస్తున్న వరుస కథనాలకు సంబంధించి టౌన్ ప్లాన్ అధికారులపై వత్తిడి పెరిగడంతో సీజింగ్ ఆర్డర్ ఇస్తూ నోటీసు పంపారు. అయినా బిల్డర్ నిర్మాణ పనులు చేస్తుండటం తో మంగళ



వారం టౌన్ ప్లాన్ అధికారులు పర్యవేక్షణ లో పనులు నిలుపుదల చేసి సీజ్ చేస్తూ బోర్డులు పెట్టారు. నోటీసులను ధిక్కరిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా జీహెచ్ఎంసి అధికారులు ప్రకటించారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై కమిషనర్ గౌష్ ఆలం సమీక్ష

**నెలవారీ నేర సమీక్ష సమావేశం**

**నిర్వహించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవే క్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కమీషనరేట్ వ్యాప్తంగా శాంతి మరియు సంక్షేమ కమిటీలతో సమావేశాలు నిర్వహిం చాల న్నారు.పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్ లు , లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పా రు.ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై మరియు ఇన్స్పెక్టర్ అధి కారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుచేయడం వలన నేరాలు చేదన, అదుపు చేయగలమన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ఏ ఆర్. భీంరావు, ఏసీపీలు, వెంకటస్వామి టౌన్, హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి ట్రాఫిక్, శ్రీనివాస్ ఎస్బి, వేణుగోపాల్ సీటీసీ, సతీష్ , విజయకుమార్ రూరల్, శ్రీనివాస్ జి సీసీఆర్బి , నర్సింహులు సీసీఎస్ లతో పాటు కమీషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్.హెచ్.ఓ. లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4314.88 కోట్ల రుణాలు మంజూరు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం) :** వివిధ ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్య సాధ నలో ఆర్థిక పరమైన అంశాల్లో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జిపివై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరిం చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసు కుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి జూన్ 2025 నెల వరకు రూ. 4314.88 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 1591.41 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1186.38 కోట్లు, విద్యా రుణాలకు రూ.3.38 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.57.24 కోట్లు, స్వయం సహాయక సంఘాల రుణాలు రూ.258 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 1218.47 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికా రులను ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండ వ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖా స్తులను పరిష్కరించాలని సూచించారు.జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదు పు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకు లో సమర్పించి రీ కేవైసీ చేసుకోవాలని సూచించారు.15 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులు వయోవృద్ధులకు ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరికి ఖాతాలు ప్రారంభించేందుకు బ్యాంకులు సహకరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, ఆర్.బి.ఐ అధికారి తాన్య, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, టీజీబి ఆర్ఎం బాలనాగు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు





భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది.ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.

# ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

**అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**



హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకె క్కుతోన్న 'ఫౌజీ' సిని మా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించ డంతో అది క్షణాల్లో వైర లైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పంది ంచిం ది. కఠిన చర్యలు తీసుకుం టామని పేర్కొంది. ఈ సిని మా కోసం ఎంతోమంది ఎదురుచూ స్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమ యంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విష యం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుం టాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియా డికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపిం చనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడా నికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనల కు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.



# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్



పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.




# సోషల్ మీడియా కామెట్స్ పట్టించుకోను

**పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది**

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంట ర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

**బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్**



నందమూరి అభిమానులతో పాటు సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికి లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787